RNI.No. APTEL/2014/57702

Estd.: 2000

www.voodayam.com /voodayam /Voodayam




# వుదయం

Simultaneously published from Guntur, Hyderabad, Adilabad, Khammam, Karimnagar & Warangal




సంపుటి : 11 || సంచిక : 53 || గుంటూరు || శనివారం, ఏప్రిల్ 20, 2024 || VOODAYAM Telugu Daily || వెల : రూ. 1.00 || పేజీలు : 12

## ఈడీ తీరు హాస్యాస్పదం..



- 'ఆయనేమైనా నేరస్థుడా? గ్యాంగ్‌స్టరా?'
- కోర్టులో కేజ్రీవాల్ తరుపు న్యాయవాది
- ఆ పిటిషన్‌పై విచారణ చేపట్టిన కోర్టు తీర్పును రిజ్వర్
- కేజ్రీవాల్ గత కొన్నేళ్లుగా తీవ్ర మధుమేహంతో బాధపడుతున్నారు
- మధుమేహం కారణంగా బ్లడ్ షుగర్ లెవెల్ పడిపోతున్నాయి

## ఇండియా కూటమి ఏర్పాటులో కీలక పాత్ర పోషించా

- కాంగ్రెస్‌కు మాత్రం ఓటు వేయకండి!: మమతా బెనర్జీ
- ఇండియా కూటమి ఉనికిలో లేదన్న మమతా బెనర్జీ
- లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ లేదా లెఫ్ట్ పార్టీలకు ఓటు వేయవద్దని విజ్ఞప్తి
- బీజేపీని ఓడించాలనుకుంటే వారికి ఓటు వేయవద్దన్న మమతా బెనర్జీ



## వైసీపీ అక్రమాలకు పాల్పడుతోంది




- ఎన్నికల సంఘానికి జనసేన ఫిర్యాదు
- తెలుగుదేశం - జనసేన- బీజేపీ కూటమి అభ్యర్థులను భయాభ్రాంత్రుకు గురిచేస్తోందని
- వైసీపీ ప్రభుత్వం, సీఎం జగనరెడ్డిపై జనసేన నేతలు ఎన్నికల సంఘానికి ఫిర్యాదు
- రాష్ట్రంలో మహిళలను తప్పుదోవ పట్టించే విధంగా సీఎం జగన్ వ్యాఖ్యలు చేశారు

**అమరావతిల**

ఏపీ సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ అక్రమాలకు పాల్పడుతోందని.. తెలుగుదేశం - జనసేన- బీజేపీ కూటమి అభ్యర్థులను భయాభ్రాంత్రుకు గురిచేస్తోందని జనసేన ఏపీ ప్రధాన కార్యదర్శి తమ్మారెడ్డి శివశంకర్‌రావు అన్నారు. వైసీపీ ప్రభుత్వం,



# బాబుకు ఓటేస్తే అంతా దోపిడీలే


## చంద్రబాబు తన సంకలోని పిల్లిని పిఠాపురంలో వదిలాడు

- పొరపాటున చంద్రబాబుకు ఓటేస్తే పథకాలన్నీ రద్దు
- వచ్చే ఎన్నికల్లో పేదల వ్యతిరేక వర్గాన్ని చిత్తుగా ఓడించాలని పిలుపు
- వైఎస్సార్‌సీపీకి ఓటేస్తే జగన్ మార్క్ సచివాలయాలు కొనసాగుతాయి
- లేకుంటే చంద్రబాబు మార్క్ జన్మభూమి కమిటీలు మళ్లీ వస్తాయి
- బాబుకు ఓటేస్తే జన్మభూమి కమిటీలతో దోచుకుంటారు.
- ఫ్యాన్‌కు ఓటేస్తేనే రైతు భరోసా, ఉచిత పంటల భీమా
- ఓటేయడంలో పొరపాటు చేస్తే చంద్రముఖి నిద్ర లేచి మీ పిల్లల భవిష్యత్తు నాశనం చేస్తుంది.
- ప్యాకేజి స్టార్‌కు పెళ్లిళ్లే కాదు...
- నియోజకవర్గాలు కూడా నాలుగు అయ్యాయి: సీఎం జగన్
- కాకినాడలో మేమంతా సిద్ధం సభలో సీఎం జగన్

**కాకినాడ**

రాష్ట్రాన్ని హోల్ సేల్ గా దోచుకునేందుకు, దోచుకున్నది పంచుకునేందుకు చంద్రబాబు రాజకీయాలు చేస్తుంటే, కులాన్ని హోల్ సేల్ గా బాబుకు అమ్మేగలనన్న భ్రమతో ప్యాకేజి స్టార్ రాజకీయం చేస్తున్నాడని సీఎం జగన్ విమర్శించారు. సీఎం జగన్ కాకినాడలో మేమంతా సిద్ధం సభలో పాల్గొన్నారు. వైఎస్సార్‌సీపీకీ ఓటేస్తే రాష్ట్రంలో అమలవుతున్న పథకాలన్నీ కొనసాగుతాయన్నారు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి. పొరపాటున చంద్రబాబుకు ఓటేస్తే పథకాలన్నీ రద్దవుతాయని అన్నారు. ఫ్యాన్‌కు ఓటేస్తే.. అవ్వతాతలకు రూ.3వేల పెన్షన్ వస్తుందని తెలిపారు. బాబుకు ఓటేస్తే జన్మభూమి కమిటీలతో దోచుకుంటారని విమర్శించారు. ఫ్యాన్‌కు ఓటేస్తే ఇంటింటికి పౌర సేవలు అందుతాయని పేర్కొన్నారు. బాబుకు ఓటేస్తే.. పసుపుపతి నిద్రలేచి వదలా బొమ్మాళి అంటాడని సీఎం జగన్ మండిపడ్డారు. ఈ ప్యాకేజి స్టార్ కు మన రాష్ట్రం అంటే ఎంతో చులకన అని... జ్వరం వస్తే పిఠాపురం వదిలి హైదరాబాద్ వెళ్లిపోయేంత చులకన అని వ్యాఖ్యానించారు. "ఇంతకుముందు ఈ ప్యాకేజి స్టార్ కు పాలకొల్లు, భీమవరం, గాజువాక మూడయ్యాయి... ఇప్పుడు పిఠాపురం నాలుగోది. ఈ ప్రాంతమైన ప్రేమ ఉండదు, ఈ మ్యారేజి స్టార్ కు ఏ భార్య అయినా ప్రేమ ఉండదు. పెళ్లిళ్లే కాదు, ఇప్పుడు

# ఎంపీటీసీని ఎంపీగా గెలిపించబోతున్నాం



- జగన్ పాలనలో ఏపీ అప్పులకుప్పగా మారింది
- ఆంధ్రప్రదేశ్ చరిత్ర మార్చే కీలక తరుణమిది
- ఏపీ ప్రజల భవిష్యత్‌ను మార్చే ఎన్నికలు ఇవి
- అధికారం ఇస్తే అన్ని రంగాలను, వ్యవస్థలను ధ్వంసం చేశారు
- అధికారం ఇస్తే బాధ్యతగా ఉండాలని, జగన్‌రెడ్డి మాత్రం అహంకారంతో విర్రవీగుతున్నారు
- వైసీపీని చిత్తు చిత్తుగా ఓడించడం కూటమికే సాధ్యం: ఆలూరులో చంద్రబాబు
- దుర్మార్గపు పాలన అంతమొందించడానికే మూడు పార్టీలు కలిశాయన్న చంద్రబాబు
- ఇక్కడ పులి అంటాడు... ఢిల్లీలో పిల్లిలా ఉంటాడు: చంద్రబాబు
- కర్నూలు జిల్లా ఆలూరులో ప్రజాగళం సభలో చంద్రబాబు

**ఆలూరు:**

టీడీపీ అధినేత చంద్రబాబు కర్నూలు జిల్లా ఆలూరులో ప్రజాగళం సభకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ... రాష్ట్రం లో దుర్మార్గపు పాలనను అంతమొందించడానికి మూడు పార్టీలు కలిశాయని అన్నారు. వైసీపీని చిత్తు చిత్తుగా ఓడించడం కూటమికే సాధ్యమని స్పష్టం చేశారు. ఏపీలో మరో చరిత్రకు శ్రీకారం చుట్టే తరుణం ఇదేనని, రాష్ట్ర భవిష్యత్తును మార్చే ఎన్నికలు ఇవి అని చంద్రబాబు అభివర్ణించారు. ఏపీ అసెంబ్లీ ఎన్నికలు-2024 లోక్‌సభ ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ అభ్యర్థులను బంపర్ మెజారిటీతో రాష్ట్ర ప్రజలు గెలిపించబోతున్నారని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఎంపీటీసీని ఎంపీగా గెలిపించబోతున్నామని అన్నారు. 'ప్రజాగళం' ఎన్నికల ప్రచారంలో భాగంగా



## భారతీయులు అనవసర ప్రయాణాలు వద్దు

- దుబాయి ఎంబసీ హెచ్చరిక
- అత్యవసరమైతే తప్పా దుబాయికి రావాలనే ఆలోచన మానుకోవాలి
- భారీ వర్షాలతో అతలాకుతలమైన జన జీవనాన్ని సాధారణ స్థితికి తేవడానికి యూఏఇ అధికారులు నిత్యం పని చేస్తున్నారు
- గత 75 ఏళ్లలో దుబాయిలో నమోదైన అత్యంత భారీ వర్షపాతం

# ప్రత్యేక హోదా అనేది రాష్ట్రానికి సంజీవని



- అధికారంలోకి వస్తే ఆదోనిలో టమాటో ప్రాసెసింగ్ యూనిట్
- బీజేపీ మెడలు వంచి హోదా తెస్తాం అని చెప్పాడు
- తర్వాత కేసుల భయంతో బీజేపీకి భయపడి ఒక్కసారి కూడా హోదా గురించి మాట్లాడలేదు
- ఒకవేళ రాష్ట్రానికి హోదా వచ్చి ఉంటే పరిస్థితి మరోలా ఉండేది

**కర్నూలు**

ఏపీ సీఎం వైఎస్ జగన్ పై ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల మరోసారి హాట్ కామెంట్స్ చేశారు. అధికారం రాక ముందు హోదా గురించి మాట్లాడిన జగన్.. ఆ తర్వాత విషయం మరచిపోయాడని విమర్శించారు. బీజేపీ మెడలు వంచి హోదా తెస్తాం అని చెప్పాడని గుర్తుచేశారు. తర్వాత కేసుల భయంతో బీజేపీకి భయపడి ఒక్కసారి కూడా హోదా గురించి మాట్లాడలేదని మండిపడ్డారు. ఒకవేళ రాష్ట్రానికి హోదా వచ్చి ఉంటే పరిస్థితి మరోలా ఉండేదని స్పష్టం చేశారు. నియోజకవర్గానికి 100 పరిశ్రమలు వచ్చేవని వివరించారు. ప్రత్యేక హోదా అనేది రాష్ట్రానికి సంజీవని అని వైఎస్ షర్మిల స్పష్టం చేశారు. కర్నూలు జిల్లా ఆదోని బహిరంగ సభలో షర్మిల మాట్లాడారు. ఆదోని ఎమ్మెల్యేపై షర్మిల తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. 'ఎమ్మెల్యే పేకటా రాయుడు అంట కదా..? రూ.కోటి రిజిస్ట్రేషన్ అయితే కానీ ఇంటికి వెళ్లరట కదా..? దోపిడీదారులకు ఓట్లు వేయాలా..? ఆదోనిలో

## ఏపీలో ట్రిబుల్ ఇంజన్ పాలన అవసరం

ఏపీ బీజేపీ అధ్యక్షురాలు, రాజమండ్రి బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి దగ్గుబాటి పురందేశ్వరి

ఏపీలో ఐదేళ్ల వైసీపీ పాలనలో విధ్వంసం సృష్టించారు

ఏపీలో కొత్త పరిశ్రమలు రావటం లేదు

మహిళలపై దాడులు పెరిగిపోయాయి

బీసీలకు, ఎస్సీలకు సీఎం జగన్ రెడ్డి అన్యాయం చేశారు

పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకాన్ని నిరుపయోగంగా మార్చారు



# సంపాదకీయం

## గతం ఘనకీర్తి వర్తమానం అపకీర్తి

ఆంధ్రప్రదేశ్ ఏర్పడి పుష్కర కాలం పూర్తి కాగానే, తెలంగాణలో అసంతృప్తి మొదలై అది ఆత్మాభిమాన ఉద్యమంగా ఊపందుకుంది. కోస్తాంధ్ర ప్రాంతంవారు తమ ఉద్యోగాలను ఆక్రమించారని, తమ భాషను, యాసను, ఆహారాన్ని, తమ జీవన విధానాన్ని కించపరిచారని, నీటివాటా లో తమకు అన్యాయం జరిగిందని తెలంగాణ వాసుల్లో అసంతృప్తి పెల్లుబికి జై తెలంగాణ ఉద్యమంగా రూపుదాల్చింది. చివరికది తీవ్రతరమై, హింసారూపం కూడా దాల్చింది. జై తెలంగాణ తమ ఆత్మాభిమానానికి సంకేతమని వారు భావించారు. 'జై తెలంగాణ' ఉద్యమం చల్లబడగానే, దానికి ప్రతిస్పందనగా కోస్తాంధ్రలో 'జై ఆంధ్ర' ఉద్యమం 1972లో మొదలైంది. ఈ జై ఆంధ్ర ఉద్యమంలోనే వెంకయ్యనాయుడు వంటి వారు నాయకులుగా నిలదొక్కుకున్నారు. నాయకులుగా వీరు జాతీయ స్థాయికి ఎదగడమే తప్ప, ఆంధ్ర ప్రాంత అభివృద్ధికి పెద్దగా కృషి చేసిన దాఖలాలు ఏమీ లేవు. ఇరవై రెండేళ్ళ క్రితం మళ్ళీ 'ప్రత్యేక తెలంగాణ ఉద్యమం' మొదలైంది. 'జై తెలంగాణ' ఉద్యమంలో లాగా ఎక్కడా హింసాత్మక సంఘటనలు జరగలేదు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమానికి ప్రతిగా ఆంధ్ర ప్రాంతంలో కూడా సమైక్య ఉద్యమం అంటూ ఒక ప్రాయోజిత ఉద్యమం మొదలైంది. అది 'సభ్యత' అనే హద్దులను దాటేసింది. 'ప్రత్యేక తెలంగాణ ఉద్యమం' పదేళ్ళ క్రితం ప్రత్యేక రాష్ట్ర సాధనతో ముగిసింది. తమిళుల ఆధిపత్యానికి వ్యతిరేకంగా, ఆత్మాభిమానం కోసం ఉద్యమించి, ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రాన్ని సాధించినట్టు గానే, తెలంగాణ కూడా 2014లో ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించుకుంది. తెలంగాణతో ఎడబాటు వల్ల ఆంధ్ర ప్రాంత వాసులకు కొంత బాధ కలిగిన మాట వాస్తవమే. కానీ, ఒక తెలుగు రాష్ట్రం రెండు తెలుగు రాష్ట్రాలుగా ఏర్పడినంత మాత్రాన కొంపలంటుకుపోయినట్టు గగ్గోలు పెట్టడం సరికాదు. దాన్ని ఘోరమైన నేరంగా పరిగణించకూడదు. ఒక ప్రాంతపు ఆత్మాభిమానాన్ని గౌరవించడం అనేది రాజనీతిజ్ఞత. హైదరాబాదులో పెట్టుబడులు పెట్టి, దాన్ని మేమే అభివృద్ధి చేశాం కనుక, దానిపైన రాజకీయాధికారం మాకే ఉండాలని, ఉమ్మడి రాజధానిగా ఉండాలని, ఆంధ్ర ప్రాంతంలో కొందరు నాయకులు వాదనలను తీసుకొచ్చారు. కనీసం కేంద్ర పాలిత ప్రాంతంగానైనా చేయండంటూ కేంద్ర ప్రభుత్వానికి మహాజర్లు సమర్పించారు. ఇలా చేయడం తెలంగాణ ప్రాంత ప్రజలు చేసిన ఆత్మాభిమాన పోరాటాన్ని అవమానించడమే అవుతుంది. అసలు దక్షిణ భారతదేశానికే తలమానికం లాంటి హైదరాబాదు నగరాన్ని కేంద్రం చేతికి అప్పగించడమంటే రెండు తెలుగు రాష్ట్రాల ప్రజల ఆత్మాభిమానాన్ని ఢిల్లీ పాలకులకు తాకట్టు పెట్టి, అక్కడి పెద్దలకు దాసోహమనడమే అవుతుంది. ప్రపంచ దేశాల్లో భారత దేశానికి ఒక ప్రత్యేకమైన గౌరవం, గుర్తింపు ఉంది. ఈ గౌరవం, గుర్తింపు తరతరాలుగా ఇక్కడి బహుళత్వం వల్లనే సిద్ధించింది. భారత దేశంలో భిన్నజాతులు, భిన్నమతాలు, భిన్న కులాల వారు తరతరాలుగా సహజీవనం సాగిస్తున్నారు. కేంద్రంలో గత పదేళ్ళుగా అధికారంలో ఉన్న బిజెపి పాలనలో ఈ బహుళత్వానికి ముప్పువాటిల్లిందని రొమిల్లా థాపర్ వంటి చరిత్ర కారులు, ఇతర మేధావులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. భిన్నత్వం ఉన్న భారత దేశంలో ఒకే జాతి, ఒకే మతం, ఒకే భాష, ఒకే ఆహారం వంటి నియంతృత్వ ధోరణులను ప్రవేశపెట్టడానికి బిజెపి ప్రయత్నిస్తోంది. అందుకోసం రాజ్యాంగాన్ని కూడా సవరించాలని భావిస్తోంది. ముఖ్యంగా రాజ్యాంగంలో ఉన్న లౌకికత్వం, సామ్యవాదం అన్న పదాలను తొలగించాలని ఆ పార్టీ నేతలు ఇప్పటికే సంకేతాలు పంపుతున్నారు. ఈ ఎన్నికల్లో బిజెపి 400 స్థానాలను గెలుచుకున్నట్టయితే రాజ్యాంగాన్నే మార్చే సే ఆలోచనలో ఆ పార్టీ ఉంది. బిజెపి పాలనలో మైనారిటీలు అభద్రతా భావానికి లోనవుతున్నారు. వారిని రెండవ శ్రేణి పౌరులుగా చేయాలని బిజెపి ప్రయత్నిస్తోంది. బిజెపి పాలిత రాష్ట్రాల్లో శ్రీరామనవమి సందర్భంగా కాషాయ జెండాలు, కత్తు లు పుచ్చుకుని మైనారిటీ మతస్థులు నివసించే ప్రాంతా ల్లో శోభాయాత్ర పేరుతో వారిని రెచ్చగొట్టే చర్యలకు పాల్పడ్డారు. వారిని అవమానిస్తూ, వారి ప్రార్థనాలయాలపైన దాడులు చేశారు. మైనారిటీలు ఆత్మరక్షణ చర్యలకు పాల్పడితే, వారిపైన కేసులుపెట్టి, వారి ఇళ్ళను బుల్డోజర్లతో ధ్వంసం చేశారు. తమని వ్యతిరేకించే వారందరినీ 'దేశద్రోహులు'గా ముద్రవేశారు. పోర్టులు, పరిశ్రమల వంటి దేశ సంపదను అదానీ, అంబానీలవంటి పారిశ్రామిక దిగ్గజాలకు కారుచౌకగా అప్పగించేస్తున్నారు. అనేక నిరంకుశ చట్టాలను తేవడమే కాకుండా, పాత నిరంకుశ చట్టాలకు దుమ్ము దులిపి అమలు చేస్తున్నారు. దేశం ఇలా పదేళ్ళుగా బిజెపి పాలనను చవిచూస్తోంది. ఇలాంటి చర్యల వల్ల విదేశాల్లో ఉండే హిందువులు అభద్రతకు లోనవుతున్నారు. మెజారిటీ మతస్థుల ఆధిపత్యాన్ని అంగీకరించకపోతే మైనారిటీలు దేశం విడిచి వెళ్ళిపొమ్మనే సంకేతాలు ఆ పార్టీ నాయకుల నుంచి బాహాటంగా వినవస్తున్నాయి. దక్షిణాసియా దేశాల్లో భారత్ మినహా మిగతా అన్ని దేశాలూ మత రాజ్యాలే. ఆయా దేశాల్లో అధికార మతానికి భిన్నంగా ఏ ఒక్కటీ జరగడానికి వీలు లేదు. మతం వ్యక్తిగతం చేసిన ఒక్క భారత దేశం మాత్రమే లౌకిక రాజ్యం గా మనగలుగుతోంది. భారత దేశాన్ని కూడా మిగతా దక్షిణాసియా దేశాలవలే మతరాజ్యంగా తయారు చేస్తే ప్రపంచదేశాల్లో భారత దేశానికున్న ప్రత్యేక గౌరవం, గొప్పదనం కోల్పోతాం. భారత దేశం మళ్ళీ మత కల్లోలాలు జరిగే మధ్యయుగాల నాటికి పయనిస్తుందనడంలో సందేహం లేదు. ఉత్తర భారత దేశంలోని అనేక రాష్ట్రాల్లో బిజెపి అధికారంలో ఉంది. గతంలో అధికారంలో ఉన్న ఏకైక కర్నాటక రాష్ట్రంలో బిజెపి గతఎన్నికల్లో అధికారాన్ని కోల్పోయింది. వింధ్యపర్వతాలకు దక్షిణాది రాష్ట్రాల్లో మళ్ళీ పాగా వేయాలని ఆ పార్టీ ఈ ఎన్నికల్లో విశ్వప్రయత్నాలు చేస్తోంది. ఈ ఎన్నికల్లో తాను దక్షిణాదిలో అధికారంలోకి రాకపోయినా, కనీసం తనను సమర్థించే పార్టీలకు కానీ, తనను వ్యతిరేకంచని పార్టీలకు కానీ అధికారం దక్కాలని వ్యూహాలు పన్నుతోంది. బిజెపికి అసలు బలమే లేని ఆంధ్రప్రదేశ్‌లో ప్రాంతీయ పార్టీలను సామదానభేద దండోపాయాలతో మచ్చిక చేసుకుంది. జగన్మోహన్ రెడ్డిపైన కేసులు పెట్టడం ద్వారా కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో తన ఉనికినే కోల్పోయింది. ఈ పరిస్థితిని బిజెపి తనకు అనుకూలంగా మలుచుకుని, జగన్మోహన్ రెడ్డిని తన పాలనను కాదనలేని స్థితికి తెచ్చుకుంది. జగన్మోహన్ రెడ్డి చేత చంద్రబాబు పైన కేసులు పెట్టించడం ద్వారా ఆయన్ని కూడా ఆత్మరక్షణలోకి నెట్టేసింది. గతంలో మోడీని దుమ్మెత్తి పోసిన చంద్రబాబును కూడా తననుకాదనలేని విధంగా మలుచుకుంది. తన వ్యూహాలను అమలు చేయడానికి జనసేనను బిజెపి పావులా ఉపయోగించుకుంది. ఈ ఎన్నికల సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న ప్రాంతీయ పార్టీలన్నీ ఢిల్లీ పాదుషా కనుసన్నల్లోకి పూర్తిగా జారిపోయిన దృశ్యం మన కళ్ళ ముందు స్పష్టంగా కనిపిస్తోంది. మతాధిపత్యానికి, కులాధిపత్యానికి, సామాజిక రుగ్మతలకు వ్యతిరేకంగా అనేక సంఘ సంస్కరణలు, సారా వ్యతరేక ఉద్యమం వంటి సామాజిక ఉద్యమాలకు, రాజకీయ ఉద్యమాలకు ఊపిరి పోసిన ఆంధ్రప్రదేశ్ సమాజాన్ని ఈ మూడు ప్రాంతీయ పార్టీలు ఒక మతాధిపత్య పార్టీ గొడుకు కిందకు ఈడ్చుకుపోతున్నాయి. రాష్ట్రంలో అధికారం కోసం ఈ మూడు ప్రాంతీయ పార్టీల మధ్య ఎంత పెనుగులాట ఉన్నా, కేంద్రంలో తమ పాలనపై ఏమాత్రం నోరు విప్పకుండా వారిని బిజెపి సంసిద్ధం చేసుకోగలిగింది. పార్లమెంటులో వారు చేసిన రైతు వ్యతిరేక, ప్రజా వ్యతిరేక, మైనారిటీ వ్యతిరేక నిరంకుశ చట్టాలను ఏ మాత్రం వ్యతిరేకించనీయకుండా మలుచుకోగలిగింది. ప్రజాభిప్రాయా న్ని కూడా కాదని ఈ నిరంకుశ చట్టాల ఆమోదానికి రెండు ప్రధాన ప్రాంతీయ పార్టీలు మౌనంగా ఆమోద ముద్ర తెలిపాయి. జనసేన పార్టీ పెట్టి పదేళ్ళవుతున్నా, చట్టసభల్లో ఒక్క స్థానం కూడా సంపాదించుకోలేకపోయింది. ఆంధ్రప్రదేశ్‌లో బిజెపికి ఇక్కడ ప్రాణ ప్రతిష్ట చేయడానికి ఆ పార్టీ మంత్రాంగం నడిపి, బిజెపి, జనసేన, తెలుగుదేశం పార్టీలతో ఒక కూటమిని ఏర్పాటు చేసింది. ఈ ఎన్నికల్లో ఈ ముగ్గురినీ ఎదుర్కొంటున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కూడా తెలుగుదేశం, జనసేనను విమర్శిస్తుందే తప్ప బిజెపిపైన కానీ, దాని విధానాలపైన కానీ పల్లెత్తు మాట అనడం లేదు. అంటే రాష్ట్రంలోని మూడు ప్రాంతీయ పార్టీలూ బిజెపి ఆధిపత్యానికి తలొగ్గుతున్నాయి. తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్, ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీలాగా బిజెపిని వ్యతిరేకించలేకపోతోంది.

మూడు ప్రాంతీయ పార్టీలు కలిసి ఆంధ్రప్రదేశ్‌కున్న పూర్వపు ఆత్మాభిమాన చరిత్రను ఒదిలేసి, ఆత్మన్యూనతలోకి జారిపోయేలా చేస్తున్నాయి. ఆ దిశగా రాష్ట్రాన్ని ఈడ్చుకుపోతున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లోని ప్రాంతీయ పార్టీల నాయకత్వానికి దూర దృష్టి, రాష్ట్ర భవిష్యత్తు, ప్రజల సర్వతోముఖాభివృద్ధి గురించి ఆలోచించే రాజనీతిజ్ఞత కొరవడింది.

# దేశ సుస్థిరాభివృద్ధికి వెన్నెముకగా నిలుస్తున్న సివిల్ సర్వెంట్స్



భారత ప్రభుత్వంలో ప్రధాన విధులు నిర్వహిస్తున్న పౌర సేవకులు లేదా సివిల్ సర్వెంట్స్ "స్టీల్ ఫ్రేమ్ ఆఫ్ ఇండియా" అంటూ 21 ఏప్రిల్ 1947న స్వతంత్ర భారతంలో తొలిసారి పౌర సేవకులను ఉద్దేశించి భారత ప్రథమ హోమ్ మినిస్టర్ సర్దార్ వల్లబ్ భాయ్ పటేల్ అభివర్ణించారు. నైతికతను పెంచి పోషించడం, నిస్వార్థ ప్రజా సేవకులుగా పని చేయడం, జాతీయ సమైక్యతకు ఊతం ఇవ్వడం, ప్రభుత్వ పథకాల అమలులో తర తమ భేదాలను విస్మరించి సరైన అర్హులకు ప్రభుత్వ పథకాలు/సేవలు/సహాయాలను అందజేయడం లాంటి విధులను నిర్వహించడంలో సివిల్ సర్వెంట్స్ సఫలం కావడం అనాదిగా జరుగుతోంది. నాటి సర్దార్ పటేల్ ప్రసంగానికి గుర్తుగా ప్రతి ఏట 21 ఏప్రిల్ రోజున దేశవ్యాప్తంగా "జాతీయ పౌర సేవకుల దినోత్సవం లేదా నేషనల్ సివిల్ సర్వీసెస్ డే"ను నిర్వహించుకోవాలని 2006లో తీర్మానించడం జరిగింది.

నేటి సివిల్ సర్వెంట్స్ ఎదుర్కొంటున్న సవాళ్ళు:

దేశ పాలన వ్యవస్థలో పౌర సేవకులు వెన్నెముకగా నిలుస్తున్నారు. భారతీయ సివిల్ సర్వీసెస్‌లో ఐఏఎస్, ఐపిఎస్, ఐఎఫ్ఎస్, సెంట్రల్ సర్వీసెస్ ఏ అండ్ బి విభాగాలు ఉన్నాయి. దేశ సివిల్ సర్వెంట్లను ప్రతి ఏట జాతీయ స్థాయి పోటీ పరీక్షను నిర్వహిస్తున్న యూపిఎస్‌సి నిబద్ధత అమూల్యమైనది. నేటి సివిల్ సర్వెంట్స్ ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల్లో రెడ్-టేపిజమ్, నియమ నిబంధనల్లో లొసుగులు, ప్రజల హక్కులు/భాద్యతల్లో అవగాహన లేమి, అపరిమిత రాజకీయ జోక్యం, పారదర్శక పాలన లోపాలు, జవాబుదారీతనం లేకపోవడం, విలువల పతనం, రాజకీయ కక్షపూరిత బదిలీలు, అవినీతిమయ ఆలోచనల వరదలు, నిజాయితీ పాలనకు అడ్డుగా నిలుస్తున్న బలమైన అక్రమ వ్యవస్థలు, అశ్రిత పక్షపాత పాలకులు లాంటి అంశాలు ప్రస్తుత సివిల్ సర్వెంట్లను వెంటాడుతున్నాయి. వీటికి లొంగిన కొందరు అధికారులు సివిల్ సర్వెంట్స్ వర్గానికే చెడ్డ పేరు తెస్తున్నారని గమనిస్తున్నాం.

నాయకులకు, ఉన్నతాధికారులకు మధ్య సమన్వయం:

ఆధునిక శాస్త్రసాంకేతిక విప్లవం, సామాజిక మార్పులు, ప్రజా అవసరాలను ఆకళింపు చేసుకుంటూ కాలానుగుణంగా సివిల్ సర్వెంట్స్ సేవలు మారుతూ పలు సందర్భాల్లో సవాళుగా కూడా నిలుస్తున్నాయి. నైతిక విలువలకు పట్టం కట్టడంతో పాటు పారదర్శక పాలనకు మారు పేరుగా పౌర సేవకులు తమ విధులను నిర్వహించాలి. ప్రజా సమస్యలకు పరిష్కారాలు, ప్రజలతో మమేకమై సేవలను విస్తరించడం, సివిల్ సర్వెంట్స్ ప్రజా శ్రేయస్సుకు ప్రాధాన్యం ఇవ్వడం గమనిస్తున్నాం. సమ్మిళిత సుస్థిరాభివృద్ధి సాధనలో సివిల్ సర్వెంట్స్ భూమిక వెలకట్టలేనిది. ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజకీయ విలువలు వేగంగా పతనమవుతున్న సంధి కాలంలో నేటి సివిల్ సర్వెంట్స్ "అడకత్తెరలో పోక చెక్క" వలె అమాయక ప్రజలు, అవినీతి రాజకీయ నాయకుల నడుమ నలిగి పోవడం చూస్తున్నాం. భరత జాతి నిర్మాణంలో పాలకులు, అధికార యంత్రాంగం, న్యాయ వ్యవస్థ, నిష్పాక్షిక వార్త పత్రికలు తమ తమ విధులను సక్రమంగా నిర్వహించిన నాడు దేశ సమగ్రాభివృద్ధి వేగంగా జరుగుతుందని నమ్ముతున్నాం. రాజకీయ అవినీతిచెదలు సివిల్ సర్వెంట్స్‌ను కూడా విడిచి పెట్టడం లేదు. సివిల్ సర్వెంట్స్‌లో కూడా అవినీతి తిమింగలాలు తిష్ట వేయడంతో ప్రజలకు తీరని నష్టం జరుగుతున్నది. పాలకుల పదవి తాత్కాలికమని, అధికారుల పదవి దీర్ఘకాలికమని గమనించి సివిల్ సర్వెంట్స్ ప్రజా సేవలో మునిగి ఆత్మ సంతృప్తిని పొందుతూ మంచి ఉన్నతాధికారులుగా ప్రజల గుండెల్లో నిలవాలి.

పౌర ప్రయోజనాలకు అంకితం కావాలి:

సివిల్ సర్వెంట్స్ ధ్యేయం ప్రజా శ్రేయస్సు కావాలి. పౌరుల ప్రయోజనాల కోసమే వారు అంకితం కావాలి. పనిలో శ్రేష్టత, నిబద్ధతలను పునరుద్ధరించడానికి 'నేషనల్ సివిల్ సర్వెంట్స్ డే' మరో సందర్భం కావాలి. 'భారత పౌర సేవల పితామహుడు'గా 'చార్లెస్ కార్న్‌వాలిస్' పేర్కొందారు. 1864లో భారతీయ సివిల్ సర్వీస్‌లో చేరిన తొలి భారతీయుడు 'సత్యేంద్ర నాథ్ ఠాగూర్', 1951లో తొలి మహిళా సివిల్ సర్వెంట్ ఐఏఎస్ అధికారిణి 'అన్నా రాజ్యం మల్హోత్రా'లు చూపిన బహుముఖీన ప్రతిభ నేటి పౌర సేవకులకు ప్రేరణ కావాలి.

1922 నుండి ఇండియన్ సివిల్ సర్వీస్ పరీక్షలను భారత్‌లో నిర్వహించడం ప్రారంభమైంది. ప్రజల అవసరాలకు, ప్రభుత్వ నియమ నిబంధనలకు మధ్య నిరంతర ఘర్షణ వాతావరణం నెలకొని ఉంటుంది. నిబద్ధత కలిగిన సివిల్ సర్వెంట్స్ దురాలోచన కలిగిన రాజకీయ నాయకులను విస్మరిస్తూ తమ విధులను నిక్కచ్చిగా నిర్వహిస్తూ ప్రజల మనస్సుల్లో దేవుడిగా నిలవాలని కోరుకుందాం, పౌర సేవకుల శ్రమకు కృతజ్ఞతలు తెలియజేద్దాం.

# బహుముఖ ప్రజ్ఞాశాలి తాతా రమేశ్ బాబు

ఆయన ప్రజ్ఞ అసామాన్యం. కృషి అనితర సాధ్యం. తెలుగు రచయితగా, తెలుగు సినిమా ఆర్ట్ డైరక్టరుగా, సంపాదకుడుగా, చిత్రలేఖనోపాధ్యాయుడుగా ఏ పని చేసినా అంకిత భావంతో, చిత్తశుద్ధితో, లక్ష్యంతో చేసేవారు. పగటి వేషాలు వేసినా, చిత్రాలను గీసినా, గేయాలు రాసినా, సంపాద కత్వం వహించినా, ప్రసంగాలు చేసినా, విద్యార్థులకు శిక్షణలు ఇచ్చినా, వారిలో సృజనాత్మకత పెంపొందించే కృషి సల్పినా పనిలో లీనమై చేసేవారు.

తాతా రమేశ్ బాబు(1960 జనవరి 15 – 2017 ఏప్రిల్ 20) గుంటూరు జిల్లా భట్టిప్రోలు గ్రామంలో 1960 జనవరి 15 వ తేదీన బసవలింగం, బోలెం లక్ష్మీనరసమ్మ దంపతులకు జన్మించారు. ఆయన బాల్యం అంతా కృష్ణా జిల్లా లోనే గడచింది. ఉయ్యూరు, కైకలూరు, మొవ్వ, అవనిగడ్డ లలో తొమ్మిదవ తరగతి వరకూ చదువు కున్నారు. పదవ తరగతి మచిలీపట్టణం జైహింద్ హైస్కూల్ లోనూ, ఇంటర్మీడియట్, డిగ్రీలను ఆంధ్ర జాతీయ కళాశాల లోనూ చదువుకున్నారు. డిగ్రీ ఆఖరి సంవత్సరంలో వుండగా మద్రాసు సినీ పరిశ్రమకు అసిస్టెంట్ ఆర్ట్ డైరెక్టర్‌గా వెళ్ళవలసి వచ్చింది. అందువల్ల డిగ్రీ పూర్తి చేయలేక పోయారు. ఆయనకు చిన్ననాటి నుండి లలిత కళలు అన్నా, ఆటలు అన్నా చాలా ఇష్టం. అయిదారు తరగతుల్లో ఉన్నప్పు డు ఆయన ఈ బాలగేయం రాశారు. ఆ సమయంలోనే "బాల జ్యోతి"లో ఆయన గేయాలు కొన్ని అచ్చయ్యాయి. ఆ వయసులోనే బొమ్మలంటే చాలా ఇష్టం కలిగింది. వేద్దామంటే ఇంట్లో కుంచెల్లాంటివి ఏమీ ఉండేవి కావు. ఓ కర్రతో బొమ్మలు గీసేవారు. అలా చిత్రకళపై పట్టు పెంచుకున్నా ఇప్పటి వరకూ ఆధునిక పద చిత్రాలు, సూక్ష్మచిత్రాలు, 'అభినందన సందేశాల చిత్రాలు... అన్నీ కలిపి లక్షల్లో గీశారు. ఆయన పదవ తరగతి నుంచే గేయాలు రాయటం, నాటకాలు వేయటం మొదలు పెట్టారు. ఆయన రచనలు చాలా దిన, వార పత్రికలలో ప్రచురించ బడేవి. ప్రచురింపబడిన ఆయన పుస్తకాలు, అణువు పగిలింది (కవిత్వం), పిడికిలి (దీర్ఘ కవిత), తాతా రమేశ్ బాబు కథలు, విప్లవ రుతువు (కవిత్వం), తొలిగీతలు, దిద్దు బాటు (బొమ్మలాట), తయారు చేద్దాం (క్రాఫ్ట్ వర్క్), అసలు నిజాం (బొమ్మలాట), నాన్నో పులి (బొమ్మలాట), బొమ్మలాట (బొమ్మలు తయారు చేసి ఆడించటం), శుభాకాంక్షలు (అభినందన పత్రాలు), లయ (ఆకాశవాణి సమీక్షలు), నా దేశం (దీర్ఘ కవిత), తాతా రమేశ్ బాబు చిత్రకళ, బాలబంధు బివి జీవిత చరిత్ర. 2005వ సంవత్సరంలో మచిలీ పట్టణం నుండి వెలువడిన 'జనప్రభ' సాహిత్యమాస పత్రికకు ఆయన సంపాదకుడిగా వ్యవహ రించారు. 2006వ సంవత్సరంలో జాతీయ తెలుగు రచయితల మహాసభలకు ముఖ్య కార్యకర్తగా సేవలను అందించటమే కాక, ఆంధ్ర ప్రదేశ్ అవతరణ స్వర్ణోత్సవాల నేపథ్యంలో యాభై ఏళ్ళ తెలుగు భాష, సంస్కృతి, సాహిత్య వికాసాల సమీక్షగా వెలువడిన నూట పన్నెండు వ్యాసాల సంకల నం 'తెలుగు పసిడి' గ్రంథానికి ఉప సంపాదకునిగా ఉన్నారు. అలాగే 2007 సంవత్సరంలో ప్రపంచ తెలుగు రచయితల మహాసభలలో ముఖ్య కార్యకర్తగా సేవలను అందించారు. భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాల



నేపథ్యంలో వివిధ రంగాలలో తెలుగువారి అరవై ఏళ్ళ ప్రగతి సమీక్షగా వెలువడిన 213 వ్యాసాల సంకలనం 'వజ్ర భారతి ' ఉద్గ్రంధానికి సంపాదక వర్గంలో ఉన్నారు. చిన్నప్పటి నుంచే ఆయనకు నాటకాలంటేే ఇష్టం. నటన మీద ఇష్టంతో టీవీ ధారావాహికలు, చలనచిత్రాల్లో నటిస్తున్నా ఆయనకు నాటకాలతో అనుబంధం వల్లే జానపద కళల మీద ఆసక్తి పెరిగింది. ముఖ్యంగా 'పగటి వేషాలు' అంటే చాలా ఇష్టం. పగటి వేషమంటే పగలు ధరించే మారురూపం. అర్జునుడు బృహన్నలగా, వేంకటేశ్వరుడు ఎరుకల సానిగా మారురూపాలు ధరించి ప్రశంసా పాత్రులు అయినారు. చదువురాని 'గొల్లబోయ'. 'వితంతువు' తదితర వేషాలు సామాజిక చైతన్యాన్ని రగిల్చాయి. ఆయన రంగస్థలం మీద "ఫలించని వంచన" నాటికలో కథానాయికగా, "ఏక్ దిన్ కా సుల్తాన్"లో మీసాల వెంకటరత్నంగా "మనుష లొస్తున్నారు జాగ్రత్త"లో రెడ్డి గా, "క్రాంతి"లో రామారావుగా, "ది ఇన్సిడెంట్"లో బ్రాహ్మణుడుగా, "తాకట్టు"లో జ్ఞానేశ్‌గా, "కీర్తిశేషులు" నాటకంలో మురారిగా, ఆకాశవాణి, విజయవాడ కేంద్రంలో "రాంబాబు కాపరం"లో రాంబాబుగా, జాతీయ నాటకం నాదయోగిలో రామ రాయుడిగా , "అపూర్వ నరకం"లో తమిళ అయ్యరుగా, హైదరాబాద్ దూరదర్శన్‌లో "మొదటికే మోసం" బొమ్మలాటలో పప్పెట్‌గా, "సంసారం సాగరం" మెగా సీరియల్‌లో మంత్రగాడుగా, మినీ మూవీలో గంగిరెడ్డిగా, లయ సీరియల్‌లో వెంకటరావుగా, అబ్బాయి ప్రేమలో పడ్డాడు చలన చిత్రంలో గుండు అనుచరుడుగా నటించారు. ఆకాశవాణి విజయవాడ కేంద్రం నుండి తొలి రంగుల సినిమా బొమ్మలాటనూ వివిధ భారతిలో ఇవ్వటం, పగటి వేషాలు, సామాజిక ప్రయోజనం అనే అంశం మీద మూడు వారాల ధారావాహిక ప్రసంగాలు, గుడివాడ నాటక రంగం మీద మూడు వారాల ప్రసంగాలు ఇచ్చారు. గుడివాడ పురపాలక సంఘ అడుసుమిల్లి ఉన్నత పాఠశాలలో చిత్రకళ ఉపాధ్యాయునిగా 1985 నుండి పనిచేసి, సాంకేతిక విద్యలు నేర్పిస్తూ విద్యార్థులను ఉత్సాహ పరుస్తూ నూతన దృక్పథాన్ని ప్రేరేపించారు. ఇందుకు ఆయన తన సొంత డబ్బును సమకూర్చి, స్క్రీన్ ప్రింటింగ్, ఫోటో లామినేషన్, పెయింటింగ్స్, పప్పెటరీ విద్యను బోధిస్తూ, ఒక కొత్త పద్ధతిలో బొమ్మలు వేయడం ద్వారా పిల్లలకు డబ్బు సంపాదించే మార్గాన్ని నేర్పించారు. పిల్లలతో బొమ్మలను తయారు చేసి, పప్పెట్ షోలను ఇప్పించడం స్వీయధనంతో తాతా రమేష్ బాబు ఈ కార్యక్రమాలు నిర్వహించారు. అంతర్జాతీయ సంస్థ ఆర్థిక సమతా మండలి, శ్రీకాకుళంలో . కొన్ని వందల మంది బాలబాలికలకు, అంగన్వాడి కార్యకర్తలకు, నమూనాలు తయారు చేయటం, స్క్రీన్ ప్రింటింగ్, మొదలయిన అనేక కళలలో సృజనాత్మక శిక్షణ ఇచ్చారు.

అయిదు లక్షలకు పైగా అభినందన పత్రాలు, సూక్ష్మ చిత్రాలు, నీటి తైల వర్ణ చిత్రాలు చిత్రించారు. తాతా రమేశ్ బాబు వివిధ సీరియళ్లలో నటించారు. ఆడది, సంసారం-సాగరం, లయ,

ఎదురీత, గంగతో రాంబాలు, అడవిపూలు, శ్రావణ సమీరాలు, మూగ మనసులు, అమ్మనా కోడలా, ప్రియమైన శత్రువు, అగ్నిపూలు, ఆకాశమంత, జాబిలమ్మ, రాములమ్మ, పాపం పద్మనాభం, ఇద్దరు అమ్మాయిలు, రాణివాసం, మనసు-మమత, అలక నంద, ఇది ఒక ప్రేమకథ, రియల్ డిటెక్టివ్స్, తాళికట్టు శుభవేళ, ఆడువారి మాటలకు అర్థాలు వేరులే తదితరాలతో నటించారు. ఆయన రాంబాబు కాపురం, నాదయోగి (జాతీయ నాటకం), అపూర్వ నరకం, కూటి విద్య, యశోధర, వసతిగృహం తదితర ఆలిండియా రేడియో - విజయ వాడ స్టేషను నుండి నాటకాల్లో పాల్గొన్నారు. ఆకాశవాణి, దూరదర్శన్, ఇతర టీవీ కార్యక్రమాల్లో నటుడిగా, ప్రయోక్తగా, వక్తగా పాల్గొన్న బహుముఖీన ప్రతిభా విశేషాల్ని కలిగిన రమేశ్ బాబు అనేక సత్కారాలు, సన్మానాలూ పొందారు. చిత్రకళా సంసద్ రాష్ట్ర ఉత్తమ చిత్ర పురస్కారం, యునెస్కో క్లబ్ వారి అంతర్జాతీయ సాంస్కృతిక పురస్కారం, తిలక్ విశిష్ట సాహితీ పురస్కారం, శేషేంద్రశర్మ పురస్కారం, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం, ఆం.ప్ర సాంస్కృతిక మండలి కృజి పురస్కారం, ఆం.ప్ర అధికార భాషా సంఘం భాషా సేవా పురస్కారం, జానపద కళామిత్ర పురస్కారం, తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ పురస్కారం, విశ్వకళా మహోత్సవ పురస్కారం, తదితరాలు కాక, ఆయనకు 2015 ఉగాది పురస్కారం చిత్రలేఖనం విభాగంలో లభించింది. తాతా రమేశ్ బాబు గుడివాడలోని తన స్వగృహంలో 2017, ఏప్రిల్ 20 న మరణించారు.



రామ కిష్టయ్య సంగన భట్లు...

# వారసత్వ ప్రదేశాలకు పర్యావరణ ముప్పు

2021 లో గుజరాత్‌లోని దోలవీరా దేవాలయం, తెలంగాణలోని రామప్ప దేవాలయానికి ప్రపంచ వారసత్వ హోదా రావడం జరిగింది. గతేడాది రవీంద్ర నాథుని శాంతి నికేతన్, కర్నాటకలోని హొయసాల దేవాలయం కూడా ఆ జాబితాలో చేరింది. భారత దేశంలోని ప్రపంచ వారసత్వ ప్రదేశాలైన తాజ్‌మహల్ అజంతా, ఎల్లోరా గుహలు, హంపి, సూర్య దేవాలయాలు కోణార్క్, పశ్చిమ కనుములు, ఎర్రకోట, కజిరంగా అభయారణ్యం, కాంచన జంగ జాతీయ పార్కు లాంటివి పర్యాటకులను ఎంతో ఆకర్షిస్తున్నాయి. ఈ క్రమంలో తెలంగాణలోని రామప్ప ఆలయం ప్రపంచ వారసత్వం సంపదగా గుర్తింపు పొందడం మనకు గర్వకారణం. ఇది ఆనాటి కాకతీయుల వాస్తు, శిల్ప రీతికి తలమానికం. శ చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాలు, పరిపాలనను ప్రతిబింబించే 'పురాతన కట్టడాలు' ప్రపంచ వ్యాప్తంగా అనేకం ఉన్నాయి. ఐక్యరాజ్య సమితికి చెందిన యునెస్కో ఆధ్వర్యంలో 'ప్రపంచ వారసత్వ ప్రదేశాల' గుర్తింపు, నిర్వహణ జరుగుతుంది. ప్రపంచ దేశాల వారసత్వ సంపద పరిరక్షణకై ఐక్యరాజ్యసమితి, అంతర్జాతీయ పురాతన కట్టడాలు స్థలాల పరిరక్షణ సంఘం సంయుక్తంగా ఆఫ్రికాలోని ట్యునీషియాలో 1982 ఏప్రిల్ 18న సమావేశం నిర్వహించింది. ఆ రోజును ప్రతి ఏటా ప్రపంచ వారసత్వ దినోత్సవం గా జరుపుకొంటారు. ఈ సంవత్సరం వైవిధ్యతను కనుగొని అనుభవించు (%ఎఱంఅశీఙవతీ ఖఅ వఞజూవతీఅవఅఎవ ఎఱజవతీంఱ్‌ఎ%) అనే ఇతివృత్తంతో ఈ కార్యక్రమం జరగనుంది. యునెస్కో మానవాళికి అత్యుత్తమ విలువగా పరిగణించబడే విలక్షణమైన సాంస్కృతిక లేదా భౌతిక ప్రాముఖ్యత కలిగిన ప్రదేశాలను గుర్తించి ప్రపంచ వారసత్వ ప్రదేశాల జాబితాలో చేర్చుతుంది.

ముఖ్యంగా వివిధ దేశాల వైవిధ్యమైన అడవులు, పర్వతాలు, సరస్సులు, ఎడారిలు, కట్టడాలు, నగరాలను యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశాల జాబితాలో చేర్చబడతాయి. ఒక దేశ సాంస్కృతిక సంపదను పరిరక్షిస్తూ ఆ దేశ వారసత్వాన్ని భావితరాలకు అందించడంవే దీని ముఖ్య ఉద్దేశం. ఇప్పటివరకు ప్రపంచవ్యాప్తంగా యునెస్కో వారసత్వం ప్రదేశాలలో 993 సాంస్కృతిక, 227 సహజ సిద్ధ, 39 మిశ్రమ స్థలాలుగా గుర్తించింది. వీటిలో 42 భారత్ కలిగి ప్రపంచ వారసత్వ ప్రదేశాలు కలిగిన దేశాల జాబితాలో ఆరవ స్థానాన్ని ఆక్రమించింది. భారతదేశంలో పురాతన సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించే వారసత్వ ప్రదేశాలు అనేకం ఉన్నాయి. సింధు నాగరికత, బౌద్ధ, అశోకుని కాలం నుంచి మొదటగా చారిత్రక నిర్మాణాలు, శిల్పకళ సంపద ఆరంభమైనది. ఇవన్నీ లౌకిక కట్టడాలు. అనంతర రాజుల శిల శాసనాలు, గుహలు , దేవాలయాలు, కోటలు వంటి కట్టడాలు మన చారిత్రక వారసత్వ సంపద గొప్ప నిదర్శనాలు. నేడు భారతీయ చరిత్ర, సంస్కృతి సంప్రదాయాలకు, కళా వైభవానికి పట్టుకొమ్మలుగా నిలుస్తున్న పురాతన కట్టడాలు వివిధ కారణాలతో కళను కోల్పోతున్నాయి. పెరుగుతున్న జనాభా, పట్టణీకరణ, పారిశ్రామికీకరణ, కాలుష్యం, అక్రమ నిర్మాణాలు, భద్రతలేమి, సహజ విపత్తులు, వాతావరణ మార్పులు, ఉగ్రవాదం వంటివి దీనికి ప్రధాన కారణం. ఆగ్రాలోని పాలరాతితో నిర్మించిన తాజ్‌మహల్‌కు 'నిర్లక్ష్యం, కాలుష్యం' కలగలిసి ఈ అద్భుత నిర్మాణం మనుగడకే ముప్పుగా మారాయి. భారత దేశపు విశ్వవిఖ్యాత కట్టడం భవిష్యత్తు పట్ల కేంద్ర, రాష్ట్రాల అధికారుల నిర్లక్ష్యాన్ని సైతం సుప్రీం కోర్టు విమర్శించింది. తెలంగాణలోని వరంగల్ రామప్ప దేవాలయం కూడా సింగరేణి కాలరీస్ ఓపెన్ కాస్టింగ్ పనులతో ప్రమాదం పొంచి ఉంది. మన దేశంలో పురాతన ప్రదేశాల నమోదు, పరిరక్షిణపై నిర్లక్ష్యం కనిపిస్తోంది. పురావస్తు శాఖపై చిన్నచూపు ఉంది. భారతీయులకు తమ ఇతిహాసాల మీద ఉన్న శ్రద్ధ, చరిత్ర మీద లేదనే విమర్శ ఉంది. మన రాజ్యాంగంలో సైతం ప్రాథమిక హక్కులు, విధులు, ఆదేశిక సూత్రాలలో 'వారసత్వ సంపద పరిరక్షణ' అంతర్భాగంగా ఉంది. ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వం వారసత్వ ప్రదేశాలను పర్యాటక కేంద్రాలుగా ప్రకటించి ఆర్థిక వనరుగా మార్చే ప్రయత్నం చేస్తున్నది. వారసత్వ కట్టడాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం 2015లో 'హృదయ్' కార్యక్రమాన్ని ప్రారంభించింది. గతేడాది దత్తత విధానంలో వాటి అభివృద్ధికి 'అడాప్ట్ ఎ హెరిటేజ్ 2.0' కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఈ కార్యక్రమం కింద ప్రభుత్వ ప్రవేట్ -భాగస్వామ్యంతో స్మారక కట్టడాల అభివృద్ధికి కృషి చేయనున్నారు. అంతేకాకుండా 'దేఖో అప్నాదేశ్ పీపుల్స్ చాయిస్ 2024' పేరిట పర్యాటక శాఖ ఒక ఆన్‌లైన్ పోలింగ్‌ను ప్రారంభించింది. దీంతో ఈ కట్టడాలు పర్యటకుల అవసరాల మేరకు అభివృద్ధి జరిగి, వాటిని వీక్షించేవారి సంఖ్య పెరగవచ్చు. మన పురాతన చారిత్రక కట్టడాలను దేశీయంగా పేద, మధ్యతరగతి కుటుంబాలకు వీక్షించే అవకాశం లేకుండాపోతుంది. ప్రయాణం, వసతి ఖర్చే దీనికి ప్రధాన కారణం. వాస్తవంగా వాటి నిర్మాణంలో దేశీయంగా కోట్లాది పేద ప్రజల శ్రమదాగి వుంది. మన దేశంలో ఘనమైన చరిత్ర కలిగి ఇంకా వెలుగులోకి రాని చారిత్రక కట్టడాలు అనేకం ఉన్నాయి. ప్రపంచ దేశాల సమన్వయంతో వెలికితీసి వాటి రక్షణకు కృషి చేయాలి. ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా కూడా ఆ దిశగా చర్యలు చేపట్టాలి. అప్పుడే ఇవి దేశ, విదేశాల పర్యాటకులను ఆకర్షించి ఆర్థికాభివృద్ధికి తోడ్పాడుతాయి. అంతేకాకుండా భవిష్యత్ తరాలకు మన చరిత్ర, సంస్కృతి చేరుతుంది.

## శ్రీ రాజరాజేశ్వర స్వామిని దర్శించుకున్న ఎలక్షన్ అబ్జర్వర్ IAS దిలీబన్



శాయంపేట్ ,ఏప్రిల్ 19(వుదయం ప్రతినిధి): ఈరోజు శాయంపేట మండలం పెద్ద కోడెపాక గ్రామం లో ఉన్నటువంటిశివాలయం శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయమునకు విచ్చేసి నటువంటి ఎలక్షన్ అబ్జర్వర్ IAS దిలీబన్ సార్ గారు దేవాలయాన్ని సందర్శించి అభిషేకం చేయించుకున్న తదనంతరం ఆలయ ప్రధాన అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి తీర్థ ప్రసాదాలు అందించి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శాయంపేట తాసిల్దార్ సుభాషిని మేడం గారు పరకాల తాసిల్దార్ వెంకట భాస్కర్ సార్ గారు మరియు ఎమ్మార్వై శరత్ కుమార్ రాకేష్ జాగృతి యువ నేత అమ్మ అశోక్ తదితరులు పాల్గొన్నారు

## దొంతి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిక.

### మండల యూత్ అధ్యక్షుడు ఎలగందుల రాజు.



ఖానాపురం,ఏప్రిల్ 19(వుదయం ప్రతినిధి): మండలంలోని రాగంపేట గ్రామంలోని బిఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు ఎలగందుల రాజు తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన వారు రాసూరి పరమేశ్, బెల్లం ఎల్లస్వామి, వరంగాంటి పెద్ద కుమారస్వామి, కప్పల యాకయ్య, చిగుళ్ల రాజు, వద్దే మల్లయ్య, నాంపల్లి కుమారస్వామి, గొడ్డేటి బీరయ్య, కీట్టయ్య, రాజుకుమార్, వెంకటేష్ తదితరులు బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి తక్కల్లపల్లి రవీందర్ రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శాఖమూరి హరిబాబు, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎద్ల జగన్ మోహన్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు కావటి రమేష్, నాయకులు భైరబోయిన సంతోష్, వెంకన్న, రమేష్ తదితరులు పాల్గొన్నారు.


## ఆయిల్ ఫామ్ పంటలను పరిశీలించిన జిల్లా అధికారులు.





ఖానాపురం ,ఏప్రిల్ 19(వుదయం ప్రతినిధి): మండలంలోని పలువురి రైతుల ఆయిల్ ఫామ్ పంటలను జిల్లా ఉద్యానవన పట్టు పరిశ్రమల శాఖ అధికారి ఆర్ శ్రీనివాసరావు, జైన్ డ్రిప్ ఇరిగేషన్ జోనల్ మేనేజర్ భవానిప్రసాద్ రైతులతో కలిసి ఆయిల్ ఫామ్ పంటలను పరిశీలించారు. మండల కేంద్రానికి చెందిన రైతులు కుంచారపు వెంకట్ రెడ్డి, గొల్లపూడి సుబ్బారావు తదితర రైతుల ఆయిల్ ఫామ్ పంటలను పరిశీలించారు. జిల్లా అధికారులు రైతుల ఆయిల్ ఫామ్ పంటలను పరిశీలిస్తున్న క్రమంలో తెల్ల దోమ పంటలకు వ్యాపిస్తున్నట్లు జిల్లా అధికారులు గుర్తించి నివారణ చర్యలపై రైతులకు పలు సూచనలు చేశారు, అలాగే నీటిలో కరిగే ఎరువులను డ్రిప్ పద్ధతి ద్వారా ఆయిల్ ఫామ్ పంటలకు అందించే విధానంపై రైతులకు అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన అధికారి జ్యోతి, ఫీల్డ్ ఆఫీసర్ కార్తీక్, రైతులు బొప్పిడి పూర్ణచందర్ రావు, రెడ్డి బాబాయ్, పల్లెపాటి సీతారామరావు తదితర రైతులు పాల్గొన్నారు.

## తాగునీటి ట్యాంకుల లీకేజీలను మరమ్మతు చేయండి



నారాయణపేట టౌన్ ఏప్రిల్ 19( వుదయం ప్రతినిధి) త్రాగునీటి ట్యాంక్ ల వద్ద లీకేజీలు పైప్ లైన్ లీకేజీలు ఉంటే వెంటనే మరమ్మత్తులు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిథల్ అన్నారు. శుక్రవారం మక్తల్ మండల్ లింగంపల్లి ఉప్పరపల్లి గ్రామాలను అదనపు కలెక్టర్ సందర్శించి త్రాగునీటి ట్యాంకులు నీటి సరఫరాపై తనిఖీ చేశారు. త్రాగునీటి ట్యాంకులు పైపులైన్లు లీకేజీలు ఉంటే వెంటనే మరమ్మతులు చేయాలని ఎంపీడీవో ఆదేశించారు.
మండలంలో త్రాగునీటి ఎద్దడి లేకుండా తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

# బిఆర్ఎస్ పార్టీ చెల్లని పైసే:తక్కల్లపల్లి రవీందర్రావు.

**రెండు లక్షల మెజార్టీతో బలరాం నాయక్ గెలుపు.**

**మేము రాముని భక్తులమే వేముల సాంబయ్య గౌడ్.**



నర్సంపేట ,ఏప్రిల్ 19(వుదయం ప్రతినిధి): పార్లమెంటు ఎన్నికల్లో మహబుబాద్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోరిక బలరాం నాయక్ రెండు లక్షల ఫైచిలుకు మెజార్టీతో గెలవడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి తక్కల్లపల్లి రవీందర్ రావు దీమా వ్యక్తం చేశారు. మహబాద్ పార్లమెంటు పరిధిలో మానుకోట గడ్డపై నిర్వహించే జనజాగరణ సభకు నర్సంపేట నియోజకవర్గం నుండి తరలి వెళుతున్న కాంగ్రెస్ శ్రేణుల బస్సులను జిల్లా అధికార ప్రతినిధి తక్కల్లపల్లి రవీందర్రావు, మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్ బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు ఓర్స్ తిరుపతి లు నర్సంపేట పట్టణంలో జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహబూబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ రెండు లక్షల పైచిలుకు మెజార్టీతో గెలువడం లక్ష్యంగా కాంగ్రెస్ శ్రేణులు కదం తొక్కుతున్నారని, తెలంగాణ గడ్డ పోరాటాల గడ్డ అనీ, రాష్ట్ర ప్రజలు ఎంతో చైతన్యవంతులని ఈ ప్రాంతంలో మతోన్మాదులకు తావు లేదని,రాముని భక్తులమే కానీ రాముని ముసుగులో రాజకీయం చేయాలని చూస్తే తరిమికొడతామని హెచ్చరించారు. తెలంగాణలో అవినీతితో రాజ్యమేలిన బిఆర్ఎస్ పార్టీ నేడు చెల్లని పైసాగా మిగిలిందని డిపాజిట్లు నిలుపుకునే ప్రయత్నంలో కెసిఆర్ తాపత్రయం పడుతున్నాడని ప్రజలు రాజ్యాంగ పరిరక్షణ భారతదేశ సుపరిపాలనకు కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుపై పార్లమెంటు ఎన్నికల్లో ఓటు వేయాలని ఈ సందర్భంగా ప్రజలను కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దండెం రతన్ కుమార్, జిల్లా అధ్యక్షుడు అఖిల్, కటారి ఉత్తమ్ కుమార్, ఓర్సు సాంబయ్య, వెంకన్న, సారంగం గౌడ్, తదితర పాల్గొన్నారు.

# యువగీత కార్మికులకు లైసెన్సులు జారీ చేయాలి

**– యువ గీత కార్మికులను గుర్తించి ఎక్సైజ్ శాఖ వారు వారికి లైసెన్సులు ఇవ్వాలి**

**– వైన్స్ షాప్ లను రద్దుచేసి గీతా వృత్తిని మెరుగుపరచాలి**




యాదాద్రి భువనగిరి/ గుండాల ,ఏప్రిల్ 19(వుదయం ప్రతినిధి): గుండాల మండల పరిధిలోని 20 గ్రామ పంచాయతీలలో దాదాపుగా 300 మంది యువగీతా కార్మికులు తాటి చెట్లు ఎక్కి కళ్ళు గీసి జీవనం కొనసాగిస్తున్నారు గత పది పది హేను సంవత్సరాలుగా గీత వృత్తి కనుమరుగు అయ్యే దిశలో తాళ్లెక్కడానికి గీత కార్మికులు ఎవరు ముందుకు రావడం లేదు దీనికి తోడు ఇటీవల చాలామంది గీత కార్మికులు తాటి చెట్లు ఎక్కుతూ ప్రమాదవశాత్తు రోజుకు ఒకటో రెండో ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. ప్రతినిత్యం ఇంటి నుండి బయలుదేరి వృత్తిని కొనసాగించుకొని ఇంటికి చేరేంతవరకు కూడా కార్మికుల జీవితాలు గాల్లో పెట్టిన దీపం లాగానే ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారు దీనికి రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఎక్స్గ్రేషియా కొంతమందికే గీత కార్మికులకు అందింది ఇందులో భాగంగా గుండాల మండలంలోని యువ గీత కార్మికులకు ఎక్సైజ్ శాఖ వారు ప్రతి గ్రామం తిరిగి గ్రామాలలో తాటి ఈత చెట్లు ఎక్కుతున్న గీత కార్మికులను గుర్తించి వారికి లైసెన్సు జారువేల్చిన బాధ్యత వారిపై ఉన్నదని గీతా కార్మికులు ఇప్పటికే చాలామంది గ్రామాలను వదిలిపెట్టి పట్టణాలలో వాచ్మెన్లుగా రోజువారి కూలిగా ఆటో నడుపుతూ రిక్షా తొక్కుతూ రకరకాల పనులు చేస్తూ జీవిస్తున్నారు దీనికి తోడు కరోనా ప్రభావం పూర్తిగా గీతా కార్మికులపై పడి చాలామంది వృత్తికి దూరమైపోయారు గ్రామీణ ప్రాంతాల్లో పిల్లలను చదివించలేక దుర్భర జీవితాలను కొనసాగిస్తున్నారు రాష్ట్ర ప్రభుత్వం గీతా కార్మికులను గుర్తించి తాటి చెట్లు ఈత చెట్లకు పన్ను రద్దు చేశారు అయినా గీతావృత్తికి గౌడ కులస్తులు దూరమయ్యారు గీత నేత కార్మికులు 50 సంవత్సరాలకే వారి జీవితాలు క్షీణించి మరణించే దాఖలాలు చాలానే ఉన్నాయి ఇందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం వారిని గుర్తించి 50 సంవత్సరాలకే పెన్షన్లు జారీ చేసి ఎంతోమంది కార్మికులను ఆదుకున్నారు ఈ కులవృత్తిదారులకు కులవృత్తి తాళ్లు ఈత చెట్టు ఎక్కే వారు వృత్తిని కొనసాగిస్తూ జీవనం కొనసాగిస్తున్నారు కొంతమంది మాత్రమే గీత వృత్తిని నమ్ముకుని జీవనం కొనసాగిస్తున్నారు నూటికి 90% మంది గీత కార్మికులు వృత్తిని నమ్ముకొని వారి కుటుంబాలు నడవలేని పరిస్థితిలో ఎంతోమంది గీతా కార్మికులు ఉన్నారు చాలామంది కులవృత్తిని వదిలిపెట్టి జీవనోపాధికి బొంబాయి హైదరాబాద్ కు బతుకు దెరువు కోసం బయలుదేరారు ప్రతి ఊర్లో దాదాపుగా 70 నుండి 100 ముస్తాదులు ఉన్న గ్రామాలు ఈరోజు 10 లేదా 15 మంది కులవృత్తిని నమ్ముకుని తాటిచెట్లు ఎక్కి జీవనం కొనసాగిస్తున్నారు
మోత్కూర్ ఎక్సైజ్ శాఖ వారు ప్రతి గ్రామం తిరిగి నూతనంగా తాటిచెట్లు ఎక్కుతున్న గీతా కార్మికులకు లైసెన్సులు జారీ చేయవలసిన బాధ్యత ఎంతైనా వారిపై ఉన్నది. ప్రభుత్వము గీతా కార్మికులకు సేఫ్టీ మోకులు అందజేయాలని కోరుచున్నారు.

# స్థోమత మరియు సౌకర్యాన్ని కోరుకునే ఎన్ఆర్ఐలకు భారతదేశం నుండి ప్రాధాన్యత ఎంపికగా ఉద్భవించిన టర్మ్ ఇన్సూరెన్స్

హైదరాబాద్,ఏప్రిల్ 19(వుదయం ప్రతినిధి): , స్థోమత మరియు సౌకర్యాన్ని కోరుకునే ఎన్ఆర్ఐలకు భారతదేశం నుండి ప్రాధాన్యత ఎంపికగా ఉద్భవించిన టర్మ్ ఇన్సూరెన్స్ భారతదేశంలోని ప్రముఖ ఆన్‌లైన్ బీమా మార్కెట్‌ప్లేస్ అయిన పాలసీబజార్, దాని ప్లాట్‌ఫారమ్ ద్వారా భారతదేశం నుండి టర్మ్ ఇన్సూరెన్స్‌ను ఎంచుకునే నాన్-రెసిడెంట్ ఇండియన్స్ ( NRI లు) పరంగా గణనీయమైన పెరుగుదలను చూస్తోంది. భారతీయ బీమా మార్కెట్ అందించే అసమానమైన సౌలభ్యం, స్థోమత మరియు లభ్యత కారణంగా ఈ పెరుగుదల కనిపిస్తుంది. భారతదేశంలో టర్మ్ ఇన్సూరెన్స్‌పై పెరుగుతున్న ఆసక్తికి అనేక అంశాలు దోహదం చేస్తున్నప్పటికీ, స్థోమత మరియు సౌలభ్యం ప్రాథమిక కారణాలుగా నిలుస్తాయి. యుఎస్ , యుకె , కెనడా, యూఏఈ మరియు సింగపూర్ వంటి దేశాలలో నివసిస్తున్న ఎన్ఆర్ఐ లకు భారతదేశం ప్రాధాన్యత ఎంపికగా ఉద్భవించడంతో, 18-60 ఏళ్ల మధ్య వయస్కుల మధ్య డిమాండ్ ఆకట్టుకునే రీతిలో ఇయర్ ఆన్ ఇయర్ 130% వృద్ధిని సాధించింది. యూఏఈ మరియు సింగపూర్‌లో నివసిస్తున్న ఎన్ఆర్ఐలకు భారతదేశం నుండి టర్మ్ పాలసీల ధర 30-50% వరకు తక్కువ. అదనంగా, రూ. 5 కోట్ల వరకు కవరేజీ ఉన్న పాలసీలను భారతదేశం నుండి టెలి-మెడికల్ చెక్-అప్‌లతో సులభంగా పొందవచ్చు. నియంత్రిత పాలసీ నిబంధనలు మరియు కవరేజీని కలిగి ఉన్న కొన్ని దేశాల మాదిరిగా కాకుండా, భారతీయ టర్మ్ ప్లాన్‌లు 99 సంవత్సరాల వరకు కాల వ్యవధికి కవరేజీని అందిస్తాయి. పాలసీబజార్ జాయింట్ గ్రూప్ సీఈఓ సర్బ్‌వీర్ సింగ్ మాట్లాడుతూ, "మేము ఎన్ఆర్ఐ ల నుండి, ముఖ్యంగా గల్ఫ్ దేశాలు మరియు ఎంపిక చేసిన యూరోపియన్ దేశాల నుండి టర్మ్ ఇన్సూరెన్స్ కొనుగోళ్లలో విపరీతమైన వృద్ధిని చూస్తున్నాము. పోటీ ధర, కవరేజీలు మరియు వీడియో/టెలి మెడికల్‌ల ద్వారా క్రమబద్ధీకరించబడిన ప్రాసెసింగ్‌తో సహా భారతీయ బీమా సంస్థలు అందించే అసమానమైన ప్రయోజనాలు ఈ డిమాండ్‌కు గణనీయమైన సహకారాన్ని అందిస్తున్నాయి. ఎన్ఆర్ఐలు తమపై ఆధారపడిన వారి భవిష్యత్తును భద్రపరచడం మరియు భారతీయ టర్మ్ ఇన్సూరెన్స్ పాలసీలను ఎంచుకోవడం యొక్క ప్రాముఖ్యతను గుర్తించడం చాలా సంతోషాన్నిస్తుంది..." అని అన్నారు . పాలసీబజార్‌లో టర్మ్ ఇన్సూరెన్స్ హెడ్ రిషబ్ గార్గ్ మాట్లాడుతూ "భారతదేశం నుండి టర్మ్ ప్లాన్‌లలోని వినియోగదారు-కేంద్రీకృత ఫీచర్లు ఎన్ఆర్ఐలను ఎక్కువగా ఆకర్షిస్తున్నాయి, వీటిలో అదనపు ఖర్చు లేకుండా ప్రీమియం వాపసు, ప్రాణాంతక అనారోగ్యానికి ముందస్తు చెల్లింపులు, శాశ్వత అంగవైకల్యానికి ప్రీమియం మినహాయింపులు వంటివి ఉన్నాయి.." అని అన్నారు. ఎన్ఆర్ఐలు వారి అవసరాలు మరియు ప్రాధాన్యతల ప్రకారం తగిన ప్లాన్‌లను బ్రౌజ్ చేయడానికి పాలసీబజార్ యొక్క శోధన మరియు పోలిక ఇంజిన్‌ను కూడా ఉపయోగించుకోవచ్చు.

# డాక్టర్ సలదిన్ ఆధ్వర్యంలో ఈ నెల 25న ఉచిత సున్తీ శిబిరం



సంగారెడ్డి జిల్లా ,ఏప్రిల్ 19(వుదయం ప్రతినిధి): జహీరాబాద్ పట్టణములోని ఫిర్దౌస్ మసీదు దగ్గర, శాంతి నగర్ లో గల అస్మా హెల్త్ సెంటర్ లో హాఫీజ్ ముహమ్మద్ అక్బర్ సాహిబ్ (ఫిర్దౌస్ మసీదు అధ్యక్షుడు), సయ్యద్ అహ్మద్ (అడ్వకేట్), హాఫీజ్ సయ్యద్ ముబ్బషీర్ అహ్మద్, డాక్టర్ ఎస్. యమ్. మొయిజ్, రిజ్వీ, డాక్టర్ ముహమ్మద్ అబ్దుల్ సలామ్, డాక్టర్ బాఖర్, డాక్టర్ ఇనాయత్, డాక్టర్ హుస్సేన్, డాక్టర్ మజీద్ ల పర్యవేక్షణలో ఈ నెల 25వ తేదీ ( గురువారం ) ఉచ్చిత ఖత్నా ( సున్తీ ) క్యాంపు నిర్వహించబడునని వారు తెలిపారు. ఈ సందర్భంగా క్యాంపు నిర్వాహకులు మాట్లాడుతూ జహీరాబాద్ చుట్టు ప్రక్కల ప్రాంతంలోగల ముస్లిం పిల్లల సౌకర్యార్థం గత 21 సంవత్సరాలుగా ఉచిత సున్తీ శిబిరాలు నిర్వహిస్తున్నామని, అదేవిదంగా ఈ ఏడాది కూడా ఈ నెల 25వ తేదీ ( గురువారం ) హైదరాబాద్ కు చెందిన అనుభవజ్ఞులైన డాక్టర్: సయ్యద్ ఫరూఖ్ అలీ, డాక్టర్: అహ్మద్, డాక్టర్ :సలావుద్దీన్ లచే ఉచ్చిత సున్తీ శిబిరం ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ ఉచ్చిత సున్తీ శిభిరం ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం 03:00 వరకు ఉంటుందని అదేవిదంగా ఈ క్యాంపులో పాల్గొనేవారు ముందస్తు రిజిస్ట్రేషనలకై ఈ క్రింది నంబర్లపై సంప్రదించగలరని తెలిపారు. (9676342805, 9247157748, 7416579638, 9014990986). ఈ అవకాశాన్ని పట్టణ ముస్లిం సోదరులందరు సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.

## బిజెపి జిల్లా కిషన్ మోర్చా ఉపాధ్యక్షులుగా ఎర్రోళ్ల రాజు. ..



ఎల్కతుర్తి ఎప్రిల్ 18(వుదయం ప్రతినిధి). హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం కోతులనడుమ గ్రామానికి చెందిన ఎర్రోళ్ల రాజు భారతీయ జనతా పార్టీ లో కొన్ని సంవత్సరాలుగా పార్టీకి సేవలు చేయడం వలన గుర్తింపుగా హనుమకొండ జిల్లా కిషన్ మోర్చా అధ్యక్షులు గండు సారయ్య అధికారికంగా కిషన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులుగా ఎర్రోళ్ల రాజును నియమించినట్లుగా ప్రకటించారు. ఈ సందర్భంగా ఎర్రోళ్ల రాజు మాట్లాడుతూ.. నన్ను జిల్లా బిజెపి కిషన్ మోర్చా ఉపాధ్యక్షులుగా నియమించిన జిల్లా అధ్యక్షులు గండుసారయ్యకు మరియు బిజెపి జిల్లా అధ్యక్షులు రావు పద్మ జె ఎస్ ఆర్ బిజెపి రాష్ట్ర కమిటీ సభ్యులు బిజెపి మండల పార్టీ అధ్యక్షులు చిరంజీవి నా నియామకానికి సహకరించిన శ్రేయోభిలాషులకూ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతూ... నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఎల్లవేళలా పార్టీకి సేవలు అందిస్తానని ఈ సందర్భంగా తెలిపారు

## జిల్లా ప్రధాన కార్యదర్శిగా పారునంది జలపతి నియామకం



మానకొండూరు 19(వుదయం ప్రతినిధి): ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లాస్థాయి విస్తృత స్థాయి సమావేశం కరీంనగర్ కృషి భవన్ లో నిర్వహించారు. ఈ సమావేశంలో నూతన జిల్లా కార్యవర్గాన్ని నియమించారు. ఇందులో భాగంగా తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లి గ్రామానికి చెందిన పారునంది జలపతిని జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించిన జాతీయ ఉపాధ్యక్షులు మామిడిపల్లి బాపయ్య గారు. ఈ సందర్భంగా జలపతి ఆయన మాట్లాడుతూ జిల్లాలో అంబేద్కర్ సంఘాన్ని బలోపేతం చేయుటకు నా వంతుగా శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలియజేశారు. తన నియామకానికి సహకరించిన జాతీయ కోఆర్డినేటర్ వరుణ్ కుమార్,రాష్ట్ర అధ్యక్షుడు వినయ్ కుమార్,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి మహేష్,రాష్ట్ర ఉపాధ్యక్షులు కలువల రామచంద్రం, కాంపల్లి సతీష్,రాష్ట్ర కార్యదర్శి సాంబారి కొమురయ్య, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ వంతడుపుల సంపత్, జిల్లా అధ్యక్షులు జేరిపోతుల మహేందర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

## టెక్నికల్ అసిస్టెంట్ల జిల్లా అధ్యక్షులుగా రవికుమార్



నారాయణపేట జిల్లా ఏప్రిల్ 19( వుదయం ప్రతినిధి) నారాయణపేట ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న టెక్నికల్ అసిస్టెంట్ల (సాంకేతిక సహాయకుల) ఐక్య కార్యాచరణ జిల్లా కమిటీ శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. టెక్నికల్ అసిస్టెంట్ల నారాయణపేట జిల్లా అధ్యక్షులుగా సూర్మి రవికుమార్, జిల్లా గౌరవాధ్యక్షులుగా డి చంద్రశేఖర్ లను ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా యాదవరాజు, మైపాల్ రెడ్డి ,భానుప్రియ,ప్రధాన కార్యదర్శి కె శంకరయ్య , కార్యదర్శి, బి హర్షవర్ధన్ రెడ్డి,కోశాధికారిఊశన్న,కార్యనిర్వాహణ కార్యదర్శి కే గౌరీ శంకర్ గౌడ్ ప్రచారకార్యదర్శులు లక్ష్మీనారాయణ, గోపాల్ శ్రీకాంత్ మహాలక్ష్మి
సంయుక్త కార్యదర్శులు గోపాల్ యాదవ్ యాదవ రెడ్డి ,ప్రవీణ్ కుమార్ ఆర్ శ్రావణి, సలహాదారులు శ్రీనివాసరావు,మోహన్ లక్ష్మారెడ్డి రాజేంద్రయ్య,మాణిక్యరావు వీరేశం నయీమ్ స్వామి, కార్యవర్గ సభ్యులు రవీందర్, మురళీమోహన్, గౌస్ శివరాజ్ అభిలాష్అనిత ఉమా భార్గవి ,శ్రీనివాస్, సురేష్ సాయినాథ్ రెడ్డి తదితరులను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షులు సూర్మి రవికుమార్ మాట్లాడుతూ టెక్నికల్ అసిస్టెంట్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. తనపై నమ్మకంతో జిల్లా అధ్యక్షులుగా ఎన్నుకున్న కమిటీ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## రామిషెట్టి మనోహర్ ను పరామర్శించిన ఆర్ జే సి కృష్ణ



ఖమ్మం ఏప్రిల్ 19( వుదయం ప్రతినిధి):హైదరాబాద్ లోని ఓ ప్రవేట్ ఆసుపత్రి లో అనారోగ్యంతో చికిత్స పొందుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు రామిశెట్టి మనోహర్ ను బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుండాల కృష్ణ డీసీసీబీ మాజీ చైర్మన్ కురాకుల నాగభూషణం తో కలిసి గురువారం పరామర్శించా రు. ఈసందర్భంగా కృష్ణ మనోహర్ ఆరోగ్య పరిస్థితి నీ కుటుంబ సభ్యులను,వైద్యులను అడిగి తెలుసు కున్నారు. మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్ల ను కోరారు. త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో కుటుంబ సభ్యులు రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 19(వుదయం ప్రతినిధి): నేడు కాళేశ్వరం సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం జరుగుతుందని విద్యుత్ శాఖ మహాదేవపూర్ మండల ఏఈ శ్రీకాంత్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు నేడు కాళేశ్వరం సబ్‌స్టేషన్ పరిధిలోని పుస్కుపల్లి, మద్దులపల్లి, పలుగుల, కుంట్లం, చంద్రుపల్లి, నాగేపల్లి గ్రామ విద్యుత్ 11కేవీ లైను మరమ్మత్తుల దృష్ట్యా ఉదయం 8 గంటలనుండి 11:30నిముషాల వరకు విద్యుత్ అంతరాయం జరుగుతుంది. కావున విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించగలరు. అని కోరారు

# ఖమ్మం లో బిజెపి రాజకీయ ప్రభంజనం.

- ■ఖమ్మంలో గత చరిత్ర ను తిరగరాస్తాం... సమగ్ర అభివృద్ధికి పాటుపడతాం..
- ■అఖండ మెజారిటీతో కమలం వికాసం తథ్యం
- ■బిజెపి గెలుపు తో యువతకు భవిత...
- ■మహిళా సమగ్రాభివృద్ధికి కృషి చేస్తాం.
- ■దేశంలో సంక్షేమానికి, అభివృద్ధి కి పెద్ద పీట వేస్తం..
- ■నిరుద్యోగాన్ని పారదోలుతాం.... భవితకు భరోసానిస్తం...
- ■విద్య వైద్య ఆరోగ్య రంగానికి బడ్జెట్లో అధిక నిధులు కేటాయిస్తాం...
- ■ఖమ్మంలో యూనివర్సిటీని నెలకొల్పుతాం..
- ■పామాయిల్ రైతుల కొరకు ప్రత్యేక పామ్ ఆయిల్ బోర్డును ఏర్పాటు చేస్తాం..
- ■ దళిత గిరిజనుల అభివృద్ధికి నిరంతరం పాటుపడతాం...







ఖమ్మం ఏప్రిల్ 19 (వుదయం ప్రతినిధి):ఖమ్మం జిల్లాలో రాజకీయం రోజు రోజుకు రసవత్తరంగా మారుతుంది. ప్రచారంలో పార్టీలు స్పీడ్ పెంచాయి. అందరికంటే జెట్ వేగంతో బిజెపి దూసుకెళ్తుంది. గత చరిత్రలో ఏనాడూ కనీ వినీ ఎరుగని రీతిలో, భారతీయ జనతా పార్టీ ప్రభంజనం ఏమిటో ప్రస్తుత ఖమ్మం పార్లమెంటు ఎన్నికల్లో నిరూపిస్తామని బీజేపీ ఖమ్మం ఎంపీ అభ్యర్థి కాంద్ర వినోద్రావు అన్నారు. ప్రస్తుత పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ ఖమ్మం గడ్డపై తిరుగులేని శక్తిగా ఎదుగుతోందన్నారు. రేపు తన నామినేషన్ దాఖలు చేసే సందర్భంగా తనను ఆశీర్వదించడానికి వేలాది మంది బీజేపీ కార్యకర్తలు, శ్రీరాముని ఆశీస్సులతో తనతో కలిసి వస్తారని అన్నారు. ఖమ్మం గడ్డపై కాంగ్రెస్, కమ్యూనిస్టులు, బీఆర్ఎస్ పార్టీలు ఇప్పటి వరకూ ఎంపీ అభ్యర్థులుగా ప్రాతినిధ్యం వహించారనీ, ఇక ఒకసారి బీజేపీకి అవకాశం ఇవ్వాలన్న ఆశయంతో ఓటర్లు ఉన్నారని అన్నారు. తాను ఎక్కడికి వెళ్లినా ప్రచారంలో ప్రజలనుండి వస్తున్న స్పందన రోజురోజుకూ మరింతగా పెరుగుతోందన్నారు. రేపు తన నామినేషన్కు భారత రక్షణ శాఖ మంత్రి రాజ్నాథ్ సింగ్ హాజరవుతారని అన్నారు. బీజేపీ శ్రేణులు అందరూ ఒకే తాటిపైకి వచ్చి తన గెలుపు కోసం అహర్నిశలు కృషిచేస్తున్నారని అన్నారు. ఖమ్మం ఉమ్మడి జిల్లా సమగ్రాభివృద్ధి జరగాలంటే ఖమ్మం పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ గెలవాల్సిన అవసరం ఉందని ప్రజలు భావిస్తున్నారని బీజేపీ ఎంపీ అభ్యర్థి తాంద్ర అన్నారు. సాక్షాత్తూ శ్రీరామ చంద్రుడు సీతా సమేతంగా నడయాడిన నేల ఇది అన్నారు. ఖమ్మం జిల్లా పావనమైందన్నారు. ఈ నేలను ఆధ్యాత్మిక కారిడార్ గానూ రూపొందించాల్సిన అవసరం ఉందన్నారు. చారిత్రక ప్రదేశాలను కలుపుతూ ఆధ్యాత్మిక కేంద్రాలుగా విరాజిల్లేలా పలు ప్రాంతాలను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. భద్రాచలం పుణ్యక్షేత్రానికి అనుబంధంగా పంచవటి పర్ణశాల, తదితర ప్రాంతాలను అభివృద్ధి చేయాలని అన్నారు. దినసరి కూలీలు, మహిళలు, యువత, సంఘటితరంగా, అసంఘటిత రంగ కార్మికులు అందరూ బీజేపీ వైపు చూస్తున్నారని అన్నారు. ఖమ్మం పార్లమెంటు పరిధిలోని సత్తుపల్లి, వైరా, పాలేరు, మధిర, ఖమ్మం, కొత్తగూడెం, అశ్వారావుపేట నియోజకవర్గాల్లో తాను, తనతో పాటు బీజేపీ శ్రేణులు నిత్యం ప్రజలతో సమావేశాలు నిర్వహించే సమయంలో వస్తున్న ప్రజా స్పందనకు తిరుగులేదన్నారు. ప్రస్తుత పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ సత్తా ఏంటో చూపిస్తామనీ, ప్రజల మద్దతు, శ్రీరాముని దీవెనలతో బీజేపీ విజయం సాధించి రికార్డు సృష్టించబోతుందని ఎంపీ అభ్యర్థి తాంద్ర జోస్యం చెప్పారు. ఎంపీ ఎన్నికల్లో అన్ని నియోజకవర్గాల నుండి బీజేపీకి ప్రజల మద్దతు పెరుగుతోందన్నారు. ముఖ్యంగా సింగరేణి కార్మికులు,ఉమ్మడి ఖమ్మం జిల్లా రాజకీయంగా, సామాజికంగా ఎంతో చైతన్యవంతమైందని తాంద్ర వినోద్ రావు స్పష్టం చేశారు. ప్రధానంగా గోదావరి, కృష్ణా జలాలు అందుబాటులో ఉన్నప్పటికీ ఈ ప్రాంతం వ్యవసాయం, పరిశ్రమల స్థాపనలో వెనకడుగు వేసిందన్నారు. బీజేపీ గెలిచిన తరువాత తాను కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి వ్యవసాయ, పారిశ్రామిక కారిడార్లుగా రూపొందించేందుకు కృషిచేస్తానన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో యువత పెద్దఎత్తున నిరుద్యోగంతో ఇబ్బందుల్లో ఉన్నారనివారి కొరకు ప్రత్యేక ఉద్యోగ జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని అందు కరకు ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు.నిరుద్యోగ యువత కొరకు పారిశ్రామిక, వ్యవసాయ కారిడార్లులను ఏర్పాటు చేస ఉమ్మడి ఖమ్మం జిల్లాను అభివృద్ధి వైపు పయనించే విధంగా వారికి ఉపాధి కల్పించాల్సిన బాధ్యత భాజపా పార్టీపై ఉందన్నారు. దేశానికి భవిష్యత్తు యువతేనని వారికి కాపాడుకోక పోతే దేశానికి అనర్థం జరుగుతుందన్నారు. దేశంలో మోడీ ముచ్చటగా మూడోసారి అధికారంలోకి రావడం ఖాయమనీ, రాబోవు రోజుల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లా యువతకు మంచి జరుగుతుందని తాంద్ర వినోద్ రావు హితవు పలికారు. ప్రపంచంలోనే తిరుగులేని శక్తిగా భారత్ ముందడుగు వేస్తోందనీ, అన్ని రంగాల్లో భారత్ పురోగమిస్తోందని , దేశంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాను అభివృద్ధి వైపు నడిపిస్తూ ఆదర్శప్రాయంగా నిలబెట్టేందుకు తనవంతుగా కృచేస్తానని అన్నారు. అందుకే బీజేపీ అభ్యర్థిగా తనను గెలిపించి పార్లమెంటుకు పంపాలని తాంద్ర వినోద్ రావు ప్రజలకు విన్నవించారు. మీ మద్దతు ఇప్పుడు తనకు అవసరం ఉందనీ, తరువాత జిల్లా అభివృద్ధి బాధ్యత తాను తీసుకుంటానని అభయం ఇచ్చారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు ఆశీస్సులతో ఆఖండ మెజారిటీ తో గెలుస్తున్నామని తాంద్ర ధీమాగా ఉన్నారు. ఎమ్మార్పీఎస్ మద్దతు ఉండటం వల్ల ప్రతి గ్రామంలో మంచి ఆదరణ నిబద్ధత కలిగి పనిచేసే సైనికు లాంటి దండోరా నాయకత్వం శక్తివంచన లేకుండా పనిచేస్తుందని ఎమ్మార్పీఎస్ తో పొత్తు భాజపాకు బలాన్ని చేకూర్చుతోందని ఆయన పేర్కొన్నారు.. ఈ నేపథ్యంలోనే ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు మేలు జరగాలన్నారు. తనకు మద్దతిచ్చి తన గెలుపుకోసం కృషిచేస్తున్న ప్రతీ ఒక్కరికీ తాంద్ర వినోద్ రావు కృతజ్ఞతలు తెలిపారు. రాబోవు రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతానని పార్లమెంటు ఎన్నికల్లో గెలుపు తదనంతరం అవిశ్రాంతంగా పనిచేసే ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధికి తోడ్పాతానని ఆయన తెలిపారు. జరగబోయే ఎన్నికల్లోకార్యకర్తల బలంతో ప్రజల ఆశీస్సులతో రాజకీయ సునామి సృష్టిస్తామని ,కమలం జెండా ఖమ్మంలో ఎగరేయడం ఖాయమని ఆయన ధీమాగా అన్నారు.ఖమ్మంలో తనను గెలిపిస్తే కేంద్రంలో క్రియాశీలకంగా కీలక పదవిలో ఉండి ఉమ్మడి ఖమ్మం జిల్లాకు నిధులు వరదలు పారిస్తానని, వ్యవసాయ రంగాన్ని. రైతుల కొరకే భాజపా పనిచేస్తుందని నరేంద్ర మోడీ విధానాలు దేశానికి సోపానాలు, ఈ దేశ అభివృద్ధికి మోడీ ప్రపంచంలోనే మొదటి స్థానంలో భారతదేశాన్ని ఆవిష్కరించటానికి కృషి చేస్తున్నారని ఆయన అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు ఆశీస్సులతో అఖండ మెజార్టీతో ఖమ్మం ఖిల్లా పై కమలం జెండా ఎగరవేయటం ఖాయమని భాజపా గెలుపు భారత్ భవిష్యత్తుకు, భాజాపాతోనే భారత్ అభివృద్ధి చెందుతుందని ఆయన తెలిపారు.

## భద్రాద్రి రాముడి తలంబ్రాలు అమ్ముకోవటం సిగ్గుచేటు.

శ్రీరాముని తలంబ్రాలు అమ్ముకోవడం కాంగ్రెస్ కాంగ్రెస్ పతనానికి పరాకాష్ట.

ఖమ్మం పార్లమెంట్ భాజపా అభ్యర్థి తాంద్ర వినోద్ రావ్



ఖమ్మం ఏప్రిల్ 19 (వుదయం ప్రతినిధి):ఖమ్మం జిల్లా ప్రజల్లో బిజెపికి మంచి ఆదరణ లభిస్తుందని ఆపార్టీ ఎంపి అభ్యర్థి తాంద్ర వినోద్ రావ్ అన్నారు. ఇప్పటికే ప్రచారంలో మొదటి దఫా ముగిసిందని, మరోసారి అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ప్రచారం చేయనున్నట్లు ఆయన తెలిపారు. అయోద్య రాముడి తలంబ్రాలను భక్తులకు ఉచితంగా అందిస్తుంటే.. భద్రాద్రి రాముడి తలంబ్రాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమ్ముకోవడం సిగ్గుచేటన్నారు.

## ప్రజా సమస్యల పైన సుదీర్ఘ పోరాటాలు చేస్తాం రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి



కల్వకుర్తి ,ఏప్రిల్ 19(వుదయం ప్రతినిధి): ప్రజా సమస్యలపై దీర్ఘకాల పోరాటాలు చేస్తాం సాగునీరు, త్రాగునీరు,24 గంటల కరెంట్ ఇచ్చిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదేత్వరలో వచ్చేది మళ్ళీ మన ప్రభుత్వమే. రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి . – వెల్దండ మండలంలో ప్రజా సమస్యలు పరిశీలన.వెల్దండ మండలం:– చెర్కుర్,నారాయపూర్ గ్రామాల్లో పర్యటించి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకుని, తక్షణమే మంచినీటి సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు..రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీ కి ఓటు వేసి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బుద్ధిచెప్పాలని ప్రజలను కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం 4 నెలల్లో పూర్తిగా విఫలమైందన్నారు. ప్రజా సమస్యలు గాలికి వదిలేశారని మండిపడ్డారు. ప్రజలు కాంగ్రెస్ ను ఛీ కొడుతున్నారని హెద్దేవ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలను మోసగించి అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు.

## ఓటరు అవగాహన ర్యాలీని ప్రారంభించిన జిల్లా కలెక్టర్




నారాయణపేట జిల్లా ఏప్రిల్ 19( వుదయం ప్రతినిధి) నారాయణపేట జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఆవరణలో స్వీప్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఏర్పాటు చేసిన ఓటరు అవగాహన ర్యాలీని నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష జెండా ఊపి ప్రారంభించారు. కలెక్టరేట్ నుంచి కళా బృందం ఆలపించిన ఓటరు చైతన్య గీతాల మధ్య కొనసాగిన ఈ అవగాహన ర్యాలీ శాసన్ పల్లి రోడ్డు, మున్సిపల్ పార్క్ మీదుగా టీచర్స్ కాలనీ నాగుల కట్ట వరకు చేరుకుంది. ఈ సందర్భంగా అవగాహన ర్యాలీని ఉద్దేశించి ఆర్డీవో మధుసూదన్ మాట్లాడుతూ.. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి ఒక్క ఓటరు స్వేచ్ఛాయుత వాతావరణంలో వినియోగించుకోవాలన్నారు. ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా సమర్థులైన నాయకులను ఎన్నుకుందుకు ఓటు వేయాలని కోరారు. స్వీప్ కార్యక్రమ నోడల్ అధికారి, జెడ్పీ ఇన్ చార్జి సీఈవో జ్యోతి మాట్లాడుతూ... ఓటు హక్కు వినియోగంలో యువత, ముఖ్యంగా మహిళలు ముందుండాలని సూచించారు. మహిళలు ఓటు వేయడవే కాకుండా రాజకీయాల్లోనూ రాణిస్తున్నారని తెలిపారు. ప్రస్తుత పార్లమెంట్ ఎన్నికలలో ఓటర్లు డబ్బు, మద్యం, ఇతర ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. అనంతరం ప్రతి ఒక్కరు తప్పనిసరిగా తమ ఓటు హక్కును వినియోగించుకుంటామని ప్రతిజ్ఞ చేశారు.

ఈ కార్యక్రమంలో స్థానిక మున్సిపల్ కమిషనర్ సునీత, తహసిల్దార్ రాణా ప్రతాప్, డీ.టీ. నారాయణ, తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది, మున్సిపల్ కార్యాలయ అధికారులు, ఉద్యోగులు, మహిళా సంఘాల ఆర్పీలు, చిట్టెం నర్సిరెడ్డి మెమోరియల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపక బృందం, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రెండవ రోజు ముగిసిన నామినేషన్ల ప్రక్రియ.







మహబూబాబాద్,ఏప్రిల్ 19(వుదయం ప్రతినిధి): మహబూబాబాద్ పార్లమెంట్ స్థానానికి నామినేషన్ రెండవరోజు అయిన శుక్రవారం రోజున కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గా ములుగు నియోజకవర్గం, మదనపల్లి గ్రామానికి చెందిన పోరిక బలరాం నాయక్ S/O లచ్చు నాయక్ 60 సం.లు మహబూబాబాద్ ఎమ్మెల్యే, డాక్టర్ బానోత్ మురళి నాయక్, ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, పాయం వెంకటేశ్వర్లు, వెన్నం శ్రీకాంత్ రెడ్డి లతో కలసి 2 సెట్ల నామినేషన్ ను , పినపాక నియోజకవర్గం మణుగూరుకు చెందిన స్వతంత్ర అభ్యర్థిగా పాల్వంచ దుర్గ %ఐ/శీ% సత్యనారాయణ 35 సం. లు, 1 సెట్ నామినేషన్ ను, ఆధార్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా నర్సంపేట నియోజకవర్గం నెక్కొండ మండలం ,ముదిగొండ గ్రామానికి జాటోత్ రఘు నాయక్ తండ్రి లాల్ సింగ్ 32 సం. లు 1 సెట్ నామినేషన్ ను, నర్సంపేట నియోజకవర్గం, ఇటుకాలపల్లి గ్రామం, ఏనుగుల తండా కు చెందిన స్వతంత్ర అభ్యర్థి బోడ అనిల్ నాయక్ తండ్రి మంగ్య 1 సెట్ నామినేషన్ ను రిటర్నింగ్ అధికారి అద్వైత్ కుమార్ సింగ్ కు నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. ఈ రోజు మొత్తంగా 4 నామినేషన్లు దాఖలు కాగా మహబూబాబాద్ పార్లమెంట్ స్థానానికి రెండురోజులకు గాను 5 నామినేషన్లకు గాను 6 సెట్ల పత్రాలు దాఖలు అయినాయి.

ఈ నామినేషన్ ప్రక్రియలో అదనపు సహాయ రిటర్నింగ్ అధికారులు లెనిన్ వత్సల్ టొప్పో, శ్రీజ, ఎం.డేవిడ్, ఆర్డీఓ లు అలివేలు, నరసింహారావు, ఎం.ఆర్.ఓ లు భగవాన్ రెడ్డి,దామోదర్, శ్వేత, సునీల్ రెడ్డి, ఎన్నికల విభాగం పర్యవేక్షణ అధికారి పవన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే దొంతి.



ఖానాపురం ,ఏప్రిల్ 19(వుదయం ప్రతినిధి): మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త పోనుగోటి శ్రీనివాసరావుప్రేమలత దంపతుల కుమార్తె వివాహానికి నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హాజరై నూతన వధూవరులు పిన్నింటి ప్రవీణ్ రావుదివ్యలపై అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శాఖమూరి హరిబాబు, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యడ్ల జగన్మోహన్ రెడ్డి, నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్ రెడ్డి, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎస్కే ముస్తఫా, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు వేములపల్లి వెంకటప్రసాద్ రావు, జిల్లా నాయకురాలు దేవినేని జ్యోతి వేణుగోపాల్ రావు, మాజీ యూత్ అధ్యక్షుడు వీరమనేని సాగర్ రావు, సురేష్, ఏకాంబరం, పొనుగోటి వెంకన్న, పొనుగోటి రాజు, పొనుగోటి యుగేందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ దాఖలు చేసిన బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు



ఖమ్మం ఏప్రిల్ 19 (వుదయం ప్రతినిధి):ఖమ్మం లోక్ సభ బీజేపీ అభ్యర్థిగా తాంద్ర వినోద్ రావు నామినేషన్ దాఖలు చేశారు. శుక్రవారం ఖమ్మం కలెక్టరేట్ లో రిటర్నింగ్ అధికారి వీపీ గౌతమ్ కు నామినేషన్ పత్రాన్ని అందజేశారు.

మోడీ నాయకత్వాన్ని ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో తమిళనాడు, కర్ణాటక సహ బీజేపీ కో కన్వీనర్ పొంగులేటి సుధాకర్ రెడ్డి, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీజేపీ అధ్యక్షులు గల్లా సత్యనారాయణ, రంగా కిరణ్. ద్వంతి జ్వాల నరసింహారావు, కిరణ్, నున్న రవికుమార్, బానియా నాయక్ తదితరులు ఉన్నారు.

## నిస్సహాయ స్థితిలో ఉన్న ఆవుకు వెటర్నరీ డాక్టర్ చే వైద్యం

వైద్యం అందించిన వెంటనే లేచిన ఆవు

ఉదారతను చాటుకున్న బి ఆర్ కె న్యూస్ రిపోర్టర్ రామాంజనేయులు





గద్వాల ఏప్రిల్ 17 (వుదయం ప్రతినిధి)గద్వాల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో నిస్సహాయ స్థితిలో లేవలేని ఆవు గత రెండు రోజులుగా అక్కడే ఉండడంతో బి ఆర్ కె న్యూస్ రిపోర్టర్ రామాంజనేయులు కు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. ఫోన్ రావడంతో వెంటనే స్పందించి బి ఆర్ కె న్యూస్ రిపోర్టర్ రామాంజనేయులు వెటర్నరీ డాక్టర్ యు ఆర్ రమేష్ సూచన మేరకు వెటర్నరీ డాక్టర్ మహబూబ్ పాషా చే వైద్యం అందించడం జరిగింది. వైద్యం అందించిన వెంటనే ఆవు లేచి నడవడం మొదలు పెట్టింది. ఆవు పరిస్థితి బాగోలేదని ఫోన్ ద్వారా సమాచారం అందించిన వారికి, వెంటనే స్పందించిన వెటర్నరీ డాక్టర్లకు రిపోర్టర్ రామాంజనేయులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## ఈనెల 24న బీఆర్ఎస్ అభ్యర్థి నామా నామినేషన్ దాఖలు.




ఖమ్మం ఏప్రిల్ 19 (వుదయం ప్రతినిధి):ఈనెల 24వ తేదీన ఖమ్మం పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నామా నాగేశ్వరరావు నామినేషన్ దాఖలు చేసేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఇప్పటికే బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నుంచి ఆయన హైదరాబాదులో బీఫామ్ అందుకున్నారు. కాగా, ఈ నామినేషన్ కార్యక్రమానికి మాజీ మంత్రులు హరీష్ రావు, పువ్వాడ అజయ్ కుమార్, రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర రానున్నట్లు తెలిసింది.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



గద్వాల ఏప్రిల్ 17 (వుదయం ప్రతినిధి) గద్వాల జిల్లా అనంతపురం దగ్గర జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందిన ఘటన గద్వాల మండలం లో శుక్రవారం చోటు చేసుకుంది. అయిజ మండలం ఎక్లాస్ పురం గ్రామానికి చెందిన ఇజ్రాయిల్ తన కుటుంబ సభ్యులతో కలిసి పని నిమిత్తం ఎర్రవల్లి చౌరస్తాకు బైక్ పై వెళ్తుండగా, గద్వాల మండలం అనంతపురం స్టేజ్ సమీపంలో గద్వాల్– కర్నూల్ జాతీయ రహదారి పై పాల వ్యాన్ ఢీకొట్టింది. ఈ ఘటనలో ఇజ్రాయిల్(45) అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటనలో పద్మమ్మతో పాటు కూతురికి గాయాలు కాగా చికిత్స కోసం గద్వాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న గద్వాల రూరల్ పోలీసులు అక్కడికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గద్వాల ఆసుపత్రికి తరలించారు.

## నిరుపేద కుటుంబానికి 50 kg ల బియ్యం అందజేత



హైదరాబాద్,ఏప్రిల్ 19(వుదయం ప్రతినిధి): మైలారం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో చనిపోయిన బొంతల సదయ్య యొక్క కుటుంబానికి యాదవ సంఘం తరపున బత్తిని చిన్న తిరుపతి 50 కేజీ ల బియ్యం అందజేశారు. ఇందులో యాదవ సంఘం సభ్యులు బతిని ఐలయ్య ,నాగరాజు బొంతల శంకర్బొంతాల రాజ్ కుమార్ ఓదెలు, రాజకో 0 రు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 21న కందికొండ రామస్వామి స్మారక జాతీయ పురస్కార అవార్డు ప్రదానం

నాగర్ కర్నూల్ ఏప్రిల్ 19(వుదయం ప్రతినిధి) నెలపొడుపు సాహిత్య సాంస్కృతిక వేదిక నిర్వహిస్తున్న తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు సీపీఎం సీనియర్ నాయకులు కందికొండ రామస్వామి స్మారక జాతీయ పురస్కార అవార్డు ప్రదాన కార్యక్రమం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని సింగిల్ విండో సమావేశం హాల్ లో నిర్వహిస్తున్నట్లు సాహిత్య సంస్థ అధ్యక్ష కార్యదర్శులు వనపట్ల సుబ్బయ్య పి.వహీద్ ఖాన్ లు శు క్రవారం నాడు ఒక ప్రకటనలో
తెలిపారు. ఈ అవార్డు సాహిత్యంలో కథల విభాగంలో 2023 సంవత్సరం అవార్డుకు గాను హైదరాబాద్ కు చెందిన ప్రముఖ రచయిత్రి స్ఫూర్తి కందివనం రచించిన డిమ్కి కథలసంపుటికి ఈ అవార్డును ఎంపికచేసినట్లు తెలిపారు.

ఈ అవార్డు 21.ఉదయం ఆదివారం 10గంటలకు నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శాసనమండలి సభ్యులు కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత గోరటి వెంకన్న ,తెలంగాణ సాహితీ రాష్ట్ర అధ్యక్షులు కే ఆనందచారి, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ రాష్ట్ర నాయకులు ఎండి జబ్బార్ ,సిపిఐ రాష్ట్ర నాయకులు హెచ్ ఆనంద్ జి నాయకులు పాల్గొంటారని తెలిపారు. ఈ అవార్డు కార్యక్రమానికి కవులు సాహిత్య అభిమానులు విద్యార్థులు కథా రచయితలు బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొని విజయవంతం చేయాలని

## బూర నర్సయ్య గౌడ్ అత్యధిక మెజార్టీతో గెలిపించాడి



యాదాద్రి భువనగిరి/,ఏప్రిల్ 19(వుదయం ప్రతినిధి): మోత్కూర్ లో ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ ప్రతి బూతుకు ఎన్నికల అయ్యేలోపు ఓటర్లను మూడుసార్లు కలిసి ప్రతి బూతుకు 350 ఓట్లు తక్కువ కాకుండా బూత్ అధ్యక్షులను కోరారు భువనగిరి పార్లమెంటు బిజెపి అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ గెలుపు బాటలో ఉన్నారని పలు సర్వేలు చెబుతున్నాయని. అందరు కష్టపడి పని చేసి భారీ మెజార్టీతో గెలిపియాలని అన్నారు పట్టణ అధ్యక్షుడు పోచం సోమయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు నాగార్జున రెడ్డి. దొంతి నరసింహారెడ్డి గౌరు శ్రీనివాస్ నియోజకవర్గ కో కన్వీనర్ కూరాకుల వెంకన్న మోత్కూర్ మండల అధ్యక్షులు డిటి సందీప్ అడ్డగూడూరు అధ్యక్షులు సైదులు నాయకులుసజ్జనం మనోహర్. గుదే మధుసూదన్ నర్సింగ్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## నీటి ట్యాంకును పరిశీలించిన ఎంపీడీవో శశికళ



జన్నారం, ఏప్రిల్ 19(వుదయం ప్రతినిధి) మండలంలోని పొనకల్ గ్రామంలో గల మిషన్ భగీరథ నీటి ట్యాంకును స్థానిక ఎంపీడీవో శశికళ పరిశీలించారు. శుక్రవారం రోజున మధ్యాహ్నం ఆమె పొన్కల్ గ్రామంలోని నర్సరీని,నీటి ట్యాంకును,పల్లె ప్రకృతి వనాన్ని సందర్శించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ సింగిడి రమేష్,ఏపీవో, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రణాళిక బద్దంగా త్రాగునీటి సమస్యలను నివారించాలి

## జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా





జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 19(వుదయం ప్రతినిధి):పక్కా ప్రణాళికతో త్రాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు.శుక్రవారం కలెక్టరు కార్యాలయం లోని సమావేశ మందిరంలో జిల్లాలో త్రాగునీటి సమస్యల నివారణ, అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు పురోగతిపై మండలాల ప్రత్యేక అధికారులు ఎం.పి.డి.ఓ, ఎపిఓ, ఆర్ డబ్ల్యూఎస్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాబోయే 3 నెలల పాటు ఎండల తీవ్రత అధికంగా ఉండే అవకాశం ఉన్నందున పక్కా ప్రణాళికలతో త్రాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని ఆదేశించారు. ఎండల తీవ్రత వల్ల నీటి నిల్వలు అడుగంటి పోయే అవకాశం ఉందని వెంటనే గుర్తించి ప్రత్యామ్నాయంగా వ్యవసాయ బోర్ల నుండి త్రాగు నీరు అందించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. మిషన్ భగీరథ పైపు లైన్ ద్వారా నీరు సరఫరా చేసే క్రమంలో ఎక్కడైనా సాంకేతిక లోపం తలెత్తినా, పైపులు పగిలిపోవడం, గేట్ వాల్వ్ లీకేజీలు జరగడం లాంటివి జరిగినా గుర్తించి తక్షణమే మరమ్మతులు చేపట్టే విధంగా ఎంపిడిఓలు గ్రిడ్, మిషన్ భగీరథ ఇంజనీరింగ్ అధికారులు కృషిచేయాలని తెలిపారు. ఈ 3 నెలలపాటు అప్రమత్తంగా ఉంటూ పరిస్థితి జఠిలం కాకముందే జాగ్రత్తలు చేపట్టాలనీ అధికారులు అనునిత్యం గ్రామ పంచాయతీలలో క్రమం తప్పక పరిశీలిస్తూ ఉండాలని, ముఖ్యంగా గ్రామ పంచాయతీ కార్యదర్శులను గ్రామ సమస్యలపై ఎప్పటికప్పుడు వాకబు చేస్తూ ఎక్కడైనా సమస్య తలెత్తితే వెంటనే పరిష్కరించాలని అన్నారు. సమస్య ఉంటే తన దృష్టికి తీసుకురావాలనని
అన్ని మండలాల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, ఎంపీఓలు మిషన్ భగీరథ, గ్రిడ్ ఇంజనీర్ లు పంచాయతీ కార్యదర్శులు సమన్వయ పరుచుకుంటూ త్రాగు నీటి సమస్య రాకుండా చూడాలన్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.అమ్మ ఆదర్శ పాఠశాలల గురించి మాట్లాడుతూ ద్వారా పాఠశాలల్లో జరుగుతున్న మౌలిక సదుపాయాల పనులను జాప్యం చేయకుండా పాఠశాలలు పున ప్రారంభం వరకు పూర్తి చేయాలన్నారు. 271 పాఠశాలల్లో మౌలిక సదుపాయాల పనులు చేపట్టాల్సి ఉండగా 209 పాఠశాలలకు ఇంజనీరింగ్ అధికారులు అందచేసిన ప్రతి పాదనలు మేరకు పరిపాలనా అనుమతులు జారీ చేశామని, మిగిలిన 62 పాఠశాలల ప్రతి పాదనలు శనివారం వరకు అందచేయాలని విద్యాశాఖ అధికారిని ఆదేశించారు. పనుల పురోగతి పై ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యా యులు నిరంతర పర్యవేక్షణ చేయాలని తెలిపారు. పనులు సకాలంలో పూర్తి చేయుటకు మైక్రో లెవెల్ ప్రణాళిక రూపొందించి పనుల్లో వేగం పెంచాలని, నాణ్యత లోపించకుండా చూడాలని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల పనుల్లో ప్రతి విషయం విద్యాశాఖ అధికారులకు తెలిసి ఉండాలని తెలిపారు.వివోఏ లకు అప్పగించిన పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అన్నారు. విద్యార్థుల భవిష్యత్ తరగతి గదుల్లో రూపుదిద్దుకునే ప్రాముఖ్యత కలిగిన పనులని పకడ్బందీగా చేయాలని అన్నారు. నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం పనుల్లో జాప్యం జరిగినా, నాణ్యత లోపించినా కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. అమ్మ ఆదర్శ పాఠశాల పనుల పురోగతిని ప్రతి సోమవారం తనిఖీ చేయడం జరుగుతుందని పనుల్లో జాప్యం జరిగినా, నాణ్యత లోపించినా సంబంధిత ఎంపీడీవోలకు మెమోలు జారీ చేస్తామని అన్నారు. తక్షణమే ఎంపీడీవోల ఖాతా నుండి వివోఏ సంఘాల వారి అకౌంట్ లలో డబ్బులు జమ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కె.వెంకటేశ్వర్లు, జడ్పి సీఈఓ విజయలక్ష్మి, ఆర్డబ్ల్యూఎస్ ఈ.ఈ నిర్మల, డి.ఆర్.డి.ఓ నరేష్, డి.పి.ఓనారాయణ రావు, గ్రిడ్ ఈ.ఈ మాణిక్యారావు, విద్యాశాఖ అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపిడివోలు, ఎంపీవోలు పిఆర్ ఇంజనీరింగ్, ఆర్ డబ్ల్యూ యస్, గ్రిడ్ ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నన్ను ఆదరించండి మరొకసారి పార్లమెంటుకు పంపండి.

ప్రొఫెసర్ సీతారాం నాయక్.



హైదరాబాద్,ఏప్రిల్ 19(వుదయం ప్రతినిధి): భారతీయ జనతా పార్టీ నర్సంపేట పట్టణ అధ్యక్షులు శీలం రాంబాబు ఆధ్వర్యంలో సర్వాపురం ఇంటిదగ్గర ఏర్పాటుచేసిన సమావేశంలో ముఖ్యఅతిథిగా మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి ప్రొఫెసర్ అజ్మీర్ సీతారాం నాయక్ విచ్చేసి మాట్లాడుతూ పార్లమెంట్ లో నర్సంపేట ప్రజలు నన్ను ఆదరించి ఒకసారి పార్లమెంటు పంపారు. మరొకసారి ఆదరించి మళ్లీ పార్లమెంటుకు పంపుతారని ఆశిస్తున్నాను నర్సంపేట ను అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తాను అని దేశం మొత్తం మోడీ హవా నడుస్తుందని బూత్ అధ్యక్షులతో మాట్లాడుతూ రాబోవు పార్లమెంట్ ఎలక్షన్ లో ప్రతి బూత్ అధ్యక్షుడు పార్లమెంటు గెలుపులో ముందుండాలని ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేసి మరోసారి మోడీ సర్కార్ అని నేను నినాదంతో ముందుకు సాగి మహబూబాబాద్ ఎంపీ స్థానాన్ని నరేంద్ర మోడీ కి గిఫ్టుగా ఇవ్వాలని ప్రతి బూత్ అధ్యక్షుడు కంకణం కట్టుకోవాలని అన్నారు. అనంతరం పార్టీలోకి నరేంద్ర మోడీ సంక్షేమ ఫలాలు నరేంద్ర మోడీ అభివృద్ధి చూసి బీఆర్ఎస్ కాంగ్రెస్ నుండి జాయినింగ్ అయిన వారిని ఆహ్వానించి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం కేంద్రా పథకాల ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారులను కలిసి ఓటును అభ్యసించారు. లబ్ధిదారులకు అనేక కేంద్ర పథకాలు ఉన్నాయి వాటిని సద్వినియోగం చేసుకోగలరని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు ,బూత్ అధ్యక్షులు, పట్టణ కమిటీ సభ్యులు, బిజెపి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## హత్యా కేసులో నేరస్తునికి యావ జీవకారాగార శిక్ష

### నారాయణపేట జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్



నారాయణపేట జిల్లా ఏప్రిల్ 19( వుదయం ప్రతినిధి)హత్య కేసులో నేరస్తునికి యావజ్జీవ కారాగార శిక్షతో పాటు 20,000రూ. జరిమానా విధించినట్లు నారాయణపేట జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ తెలిపారు.జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ నేరస్తుడైన మొండి బాలరాజు పైన నేరము నిరూపణ అయినందున యావజ్జీవ కారాగార శిక్షతో పాటు 20,000 రూ. జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చినట్లు శుక్రవారం ఎస్పీ తెలిపారు. ఇందుకు సంబంధించిన వివరాలను ఎస్పీ వివరించారు .15 జూన్ 2022న మృతుని భార్య అయిన మొండి కాశమ్మ, పెదకడుమూరు గ్రామం నర్వ మండలం. ప్రస్తుతము హైదరాబాద్ మహాత్మా గాంధీ నగర్ షేక్పేటలో తన భర్త అయిన మొండి శ్రీను హైదరాబాదులో ఆటో నడుపుకుంటూ కూలి పని చేస్తూ జీవన్ అనుకున్న సాగిస్తున్నట్లు ఆయన తెలిపారు .తన భర్తకు నేరస్తుడైన మొండి బాలరాజ్ పెద్దకొడమూరు గ్రామంలో వ్యవసాయ పొలం ఉన్నట్లు తెలిపారు .ఇద్దరి మధ్యలో భూమి కోలవగా తన భర్తకు భూమి ఎక్కువగా వచ్చిందని 11 జూన్ 2022న నేరస్థుడు ఫోన్ చేసి భూమి విషయం మాట్లాడుదాము రమ్మన్నాడని నాతో చెప్పి పెదకడుమూరు గ్రామానికి వెళ్లారు.పెద్దల సమక్షంలో మాట్లాడదాం అని చెప్పగా పెద్ద మనుషులు పండుగ తర్వాత మాట్లాడదామని చెప్పారు.14 జూన్ 2022న రాత్రి 8 గంటల 45 నిమిషాలకు మృతుడు తన చెల్లెలు అయిన అనిత ఇంటి ముందు మంచంపై కూర్చుని అన్నం తింటుండగా నేరస్థుడు రోకలి బండ తీసుకొని వెనుక నుంచి వచ్చి తల పైన రెండుసార్లు కొట్టగా మృతుడు చనిపోయాడని అనిత తనకు ఫోన్ చేసి తెలిపినట్లు వివరించారు.నర్వ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇవ్వగా అప్పటి ఎస్సై విక్రమ్ కేసు నమోదు చేసినట్టు తెలిపారు. ఇట్టి కేసుని అప్పటి మరికల్ సిఐ రామ్ లాల్ కేసును పరిశోధించి నేరస్తునికి వ్యతిరేకంగా 18 మంది సాక్షులను విచారించి నేరస్తుని పై చార్జిషీటు కోర్టులో వేశారు. ఆకుల బాలప్ప పబ్లిక్ ప్రాసిక్యూటర్ 14 మంది సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టి వాదనలు వినిపించగా ప్రస్తుత మరికల్ సిఐ రాజేందర్ రెడ్డి ఆదేశానుసారం నర్వ ఎస్ఐ కుర్మయ్య కోర్టు డూటీ ఆఫీసర్ వేణుగోపాల్ సాక్షులకు సమన్సు అందజేశారు. బాలకృష్ణ కోర్టులైజన్ ఆఫీసర్, కోర్టుపిసి విజయ్ కుమార్ సహకరంతో సాక్షులను క్రమ పద్ధతిలో కోర్టులో హాజరు పరచగా నేరస్తునిపై నేరం రుజువు అయి శిక్ష ఖరారు అయినట్టు తెలిపారు. నేరస్తునికి శిక్ష పడటంలో కృషిచేసిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆకుల బాలప్ప, అప్పటి సిఐ రామ్ లాల్, ప్రస్తుత సిఐ రాజేందర్ రెడ్డి, అప్పటి ఎస్సై విక్రం, ప్రస్తుత ఎస్సై కురుమయ్య, కోర్టు డ్యూటీ ఆఫీసర్లు వేణుగోపాల్, విజయ్ కుమార్, కోర్టు లైజనింగ్ ఆఫీసర్ బాలకృష్ణ లను ఎస్పీ అభినందించి త్వరలో రివార్డు ఇవ్వనున్నట్లు తెలిపారు.

## కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ ప్రయాణించిన హెలికాప్టర్ తనిఖీ

### ఎన్నికల ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు కస్తాల సత్యనారాయణ బృందం



ఖమ్మం, ఏప్రిల్ 19 (వుదయం ప్రతినిధి):లోకసభ ఎన్నికల ప్రచార నిమిత్తం ఖమ్మం జిల్లాకు వచ్చిన కేంద్ర రక్షణ శాఖామంత్రి రాజ్ నాథ్ సింగ్ ప్రయాణించిన హెలికాప్టర్ ను ఎన్నికల ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి కె. సత్యనారాయణ నేతృత్వంలో తనిఖీలు చేసింది. ఈ సందర్భంగా శిక్షణ సహాయ కలెక్టర్ మిర్నల్ శ్రేష్ఠ తదితరులు వున్నారు.

## భూగర్భ జలాలు పాతాళానికి జారుతున్నాయా తీవ్రమైన నీటి సమస్యలు తప్పవా





జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 19(వుదయం ప్రతినిధి) ప్రకృతి ప్రసాదించిన సహజ వనరులతోనే ప్రాణి కోటి మనుగడ సుసాధ్యమైంది ఏమి అడగకుండానే అందుబాటులోకి ఉంచింది భూమాత గాలి నేల నీరు అనే మూడు అత్యుత్తమ వనరులను దేవతలుగా పూజించే సంస్కృతి మనది నేల తల్లి వాయుదేవుడు గంగా మాతాలను ఆరాధించే సాంస్కృతి సాంప్రదాయాలు ఉన్నాయి దీనిలో ఉపరితల జల నిధులు భూగర్భ జలం తోనే సకల జీవరాశులు మనుగడను కొనసాగిస్తున్నాయి రోజురోజుకు భూగర్భ జలాలు పాతాళానికి జారుతుండడంతో రాబోయే కాలంలో తీవ్రమైన నీటి సమస్య ఎదురుచూసుకోవాల్సిన పరిస్థితి వస్తుందని భూగర్భ జల పరిశోధకులు మేధావులు ప్రకటిస్తున్నారు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో గత సంవత్సరానికి భూగర్భ జల శాతానికి పోలిస్తే ఈ సంవత్సరం నాలుగు శాతం నీరు తగ్గినట్లు అధికారులు ప్రకటించారు ఎండల తీవ్రత ఎక్కువ ఉండడంతో ఉష్ణోగ్రత అధిక శాతం ఉండడం వల్ల జిల్లాలో కొన్ని చెరువులు కుంటలలో నీరు నిల్వ లేకుండా పోయిందని తెలుస్తుంది దానికి తోడు ఇటీవల కాలంలో మహాదేవపూర్ మండలంలోని మేడిగడ్డ ప్రాజెక్టు పిల్లర్ కుంగిపోవడంతో ప్రాజెక్టులో నిల్వ ఉన్న నీరును దిగువ ప్రాంతానికి విడుదల చేశారు దానితో గోదావరి పరిసరాల ప్రాంతంలోని మహాదేవపూర్ పలిమెల మండలాల్లోని పలు గ్రామాలలో భూగర్భ జలాల శాతం తగ్గడంతో స్థానికంగా ఉన్న ప్రజల బోర్లు చెడిపోవడంతో పాటు బోర్లలో నుండి నీరు వచ్చే పరిస్థితి లేకుండా పోయిందని బాధిత ప్రజలు వాపోతున్నారు ఇదిలా ఉంటే జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా ముందుచూపుతో అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేస్తూ నిత్యం జిల్లాలోని గ్రామాలలో ప్రజలకు నీటి సమస్య తలెత్తకుండా అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహిస్తూ నీరు వృధా చేయకుండా ప్రతి ఇంటికి నీరు అందే విధంగా ముందుకు సాగుతూ విధుల పట్ల నిర్లక్ష్యం వహించే అధికారులపై చర్యలు తీసుకునే విధంగా కార్యచరణ చేపడుతున్నారు ఏది ఏమైనప్పటికీ నీరు వృధా చేయకుండా పొదుపుగా వాడాలనే ఆలోచన ప్రజలలో వస్తే తప్ప రాబోయే కాలంలో నీటి సమస్యలు ఉండవని నీరు పొదుపు చేయడంలో బాధ్యత రహితంగా వ్యవహరిస్తే రాబోయే కాలంలో తీవ్రమైన నీటి సమస్య తప్పదని మేధావులు అనుకుంటున్నారు.

## కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ సిక్త పట్నాయక్



ధర్మసాగర్ ,ఏప్రిల్ 19(వుదయం ప్రతినిధి): ఈరోజు ధర్మసాగర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘము వరి ధాన్యము కొనుగోలు కేంద్రన్ని తనిఖీ చేసిన హన్మకొండ కలెక్టర్ సిక్త పట్నాయక్, వారు మాట్లాడుతూ సెంటర్ లో రైతులకు ఎలాంటి ఇబ్బంది అనేది ఉండకూడదు, వర్షాలు ఉన్నాయి కాబట్టి, తొందరగా మిల్లు కి పంపించాలి కోరారు, అలాగే ముందుగానే లారీ ట్రాన్స్ పోర్ట్స్ వాళ్ళకి ముందుగానే ఫోన్ చేసి తెప్పించాలని అన్నారు, మరియు నూతన టార్పాలిన్ లు ఏనుమాముల మార్కెట్ నుండి తీసుకొచ్చుకోవాలి అని మాట్లాడారు, ఈ కార్యక్రమం లో, జాయింట్ కలెక్టర్ లు, డీసీవో నాగేశ్వర్ రావు, నోడల్ ఆఫీసర్, రవీంద్ర , డిఎమ్ మహేందర్ అగ్రికల్చర్ ఏడిఏ మరియు ధర్మసాగర్ ఎమ్మార్వో సధనందాం , ఏ.వో పద్మ , డిటీ రమేష్, ఏఈవో దివ్య, మరియు ధర్మసాగర్ పిఎసిఎస్ సీఈవో రాజిరెడ్డి,

ఆఫీస్ సిబ్బంది ఆవుల కుమారస్వామి, సెంటర్ ఇంచార్జ్ ప్రభుదేవ్, వంశీ రైతులు, అమలీలు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నేత శంభీపూర్ కృష్ణ కు ఆహ్వానం...



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 19,(వుదయం ప్రతినిధి ),కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మునిసిపాలిటీ పరిధి బహదూర్ పల్లిలో ఈనెల 20వ తేదీ నుండి 22వ తేదీ వరకు జరగబోయే శ్రీశ్రీశ్రీ విజయ గణపతి విగ్రహ ప్రతిష్ఠ మహొత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొనాలని 13వ వార్డు కౌన్సిలర్ ఎల్లుగారి సత్యనారాయణ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత కౌన్సిలర్ శంభీపూర్ కృష్ణను శంబిపూర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేసారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జనరల్ సెక్రెటరీ కొల్తూరు మల్లేష్ ముదిరాజ్, నాయకులు సద్దాం, మల్లేష్, రాములు నాయక్, రవి, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# మేయర్ కోలన్ నీలాగోపాల్ రెడ్డికి ఆహ్వానం...



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 19,(వుదయం ప్రతినిధి ),నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కోలన్ నీలాగోపాల్ రెడ్డిని, సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డిని 10వ డివిజన్ కార్పొరేటర్ మేకల వెంకటేష్ మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా వారి నూతన గృహ ప్రవేశ వేడుకకు ముఖ్య అతిధులుగా హాజరు కాగలరని మేయర్ ను ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు రాజమోహన్ రెడ్డి, ఆవుల జగదీష్ యాదవ్, భైండ్ల నగేశ్, గిరి, ఉదయ్, తదితరులు పాల్గొన్నారు.

# అఖిల భారతీయ క్షత్రియ మహాసభ ఆత్మీయ సమావేశం...



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 19,(వుదయం ప్రతినిధి ),అఖిల భారత స్థాయిలో క్షత్రియులంతా సంఘటితమై దేశం కోసం, స్వజాతి సంక్షేమం కోసం పాటుపడాలని అఖిల భారత క్షత్రియ మహాసభ (ఎబికెఎమ్) జాతీయ అధ్యక్షులు మహేంద్ర సింగ్ తన్వర్ జీ క్షత్రియులకు పిలుపునిచ్చారు. నిజాంపేటలో జరిగిన క్షత్రియుల ఆత్మీయ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. 126 సంవత్సరాల చరిత్ర కలిగిన 'అఖిల భారత క్షత్రియ మహాసభ' వందల ఏళ్లుగా దేశానికి, క్షత్రియులకు చేస్తున్న సేవలను గురించి వివరించారు. మహాసభ తెలంగాణ అధ్యక్షులు రామరాజు అధ్యక్షతన జరిగిన ఈ సభలో ఛగన్ సింగ్ రాథోడ్, రాజ్ సింగ్ రాజ్ పుట్, హరిశంకర్ సింగ్, డాక్టర్ ఎమ్ ఆర్ ఎస్ రాజు, మంతెన నాగ వర్మ, జీ వీ సుబ్బ రాజు, వీర రాజు, సత్యనారాయణ రాజు, మూర్తి రాజు, విజయ్ గోపాల్ రాజు, ఆంజనేయ రాజు తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ దాఖలు చేసిన కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం.వంశీ కృష్ణ



ధర్మపురి ఏప్రిల్ 19(వుదయం విలేకరి): పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ శుక్రవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో తన నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, చెన్నూరు మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు, నేతకాని సంఘం రాష్ట్ర కార్యదర్శి దుర్గం నరేష్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి



వెల్దండ ఏప్రిల్ 19 (వుద యం ప్రతినిధి) మండలం లోని:– చెర్కూరు గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ పురుగుల నరసింహ తండ్రి పురుగుల లింగయ్య అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మృతి చెందాడు . ఈ విషయంతెలుసుకున్న రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి చెరుకూరు గ్రామానికి విచ్చేసి లింగయ్యపార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు నరసింహులు ఓదార్చారుమాజీ ఎంపీటీసీ లు బీమయ్య, మైసయ్య, శ్రీను,కొండల్, లాలయ్య, యాదయ్య, జంగయ్య, సైదులు, సతీష్ చలిచీమల,సుమన్ నాయక్, తదితరులు ఉన్నారు.

# కొప్పుల ఈశ్వర్ నామినేషన్ కి కదిలిన గులాబీ దండు





రామకృష్ణాపూర్, ఏప్రిల్ 19(వుదయం ప్రతినిధి) మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ఆదేశానుసారం డాక్టర్ రాజారమేష్ రామకృష్ణాపూర్ పట్టణ అధ్యక్షుడు సుదర్శన్ గౌడ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు బిఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థిగా కొప్పుల ఈశ్వర్ నామినేషన్ సందర్భంగా పెద్దపల్లి బయలుదేరారు. అనంతరం డాక్టర్ రాజారమేష్ బాబు మాట్లాడుతూ మాజీ సింగరేణి కార్మికుడు, మాజీ మంత్రి, ప్రజల మనిషి, సింగరేణి ప్రాంతం పట్ల అవగాహన ఉన్న వ్యక్తి, అపార రాజకీయ అనుభవం ఉన్న వ్యక్తి కొప్పుల ఈశ్వర్ ను పెద్దపల్లి ఎంపీ గా గెలిపించాలని ప్రజలందరినీ కోరారు. నాన్న పేరు చెప్పుకొని వచ్చిన వివేక్ వెంకటస్వామి ఇక్కడున్న ప్రజలకు చేసింది ఏమీ లేదనీ,ఇప్పుడు తాత పేరు చెప్పుకొని వస్తున్ననటువంటి అవగాహన లేని వ్యక్తి గడ్డం వంశీ ఏమి చేస్తాడనీ ప్రజలు ఒక్కసారి ఆలోచించాలనీ అన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ చెప్పిన హామీలను అమలు చేశారా.. లేదా? ప్రజలందరికీ తెలుసనీ ప్రజలు అన్ని గమనిస్తూనే ఉన్నారన్నారు. దళితుల పట్ల శాపంగా మారిన ఈ గడ్డం కుటుంబాన్ని కచ్చితంగా ఓడించాలని పిలుపునిచ్చారు.

ఎన్నో ఏండ్ల నుండి కాంగ్రెస్ పార్టీ కండువా పట్టుకొని వున్న వారి దగ్గర నుండి ఈరోజు డబ్బులతో సీట్లు తెచ్చుకొని అనేక మంది దళితుల రాజకీయ భవిష్యత్తును నాశనం చేస్తున్నారని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమానికి అత్యధిక సంఖ్యలో తరలి వచ్చినటువంటి నాయకులకు,కార్యకర్తలకు,అభిమానులకు,ప్రతి ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు

# నర్వ గ్రామంలో కుస్తీ పోటీలు





నిజాంసాగర్, ఏప్రిల్ 19 (వుదయం ప్రతినిధి): నిజాంసాగర్ మండలంలోని నర్వ గ్రామంలో శుక్రవారం నాడు గ్రామ శివారులోని అమ్మవారి ఆలయం వద్ద గ్రామ పెద్దలు కుస్తీ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కుస్తీ పోటీలను తిలగించేందుకు ఆయా గ్రామాల నుండి ప్రజలు పెద్ద ఎత్తున హాజరుకాగా ఈ పోటీలలో తలపడేందుకు చుట్టుపక్కల మండలాల నుండి సైతం మల్లయోధులు తరలివచ్చారు. చిన్న స్థాయి నుండి మొదలైన ఈ పోటీలలో చివరి కుస్తీ పోటీలో తరబడి ఎందుకు మల్లయదులు ఆసక్తి చూపించారు. చివరి కుస్తీ పోటీలో విజేతగా నిలిచిన మల్ల యోధున్ని గ్రామ పెద్దలు అభినందించడమే కాకుండా నగదు బహుమతితో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ప్రజాప్రతినిధులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కుస్తీ పోటీలను విజయవంతం చేశారు.

# వైసీపీకి దెబ్బ మీద దెబ్బ.

## – టీడీపీలోకి ఉధృతంగా చేరికలు.



తిరుపతి జిల్లా, చంద్రగిరి ఏప్రిల్ 19(వుదయం ప్రతినిధి): నియోజకవర్గంలో అధికార వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కి దెబ్బ మీద దెబ్బ పడుతుంది. వరుసగా ఆ పార్టీనీ నేతలు వీడుతున్నారు. టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సమక్షంలో చిన్నగొట్టిగల్లు మండలం, లంకిపల్లివారి పల్లి చెందిన ఓ.గుర్రప్ప నాయుడు, ఓ.సురేష్ నాయుడు, టి.గురప్ప, కె.గురప్ప, లక్ష్మయ్య, చిన్నూరా, చిగరాల చెరువు హరిజనవాడ చెందిన రామచంద్ర, జగన్నాథ, వెంకటస్వామి, బి.ముత్యాలయ్య, పవన్ కుమార్, గుర్రప్ప, రమణ, ఆర్.ముత్యాలయ్య, రమణ, ఆర్.నాగరాజ, రెడ్డప్ప, హేమాద్రి, బి.నాగరాజా, ప్రమీల, మమత, రాణమ్మ, మాధురి, అరుణ, పాపులమ్మ తదితరులు తెలుగుదేశం పార్టీలో చేరారు. నాపై నమ్మకంతో పార్టీలో చేరుతున్న వారి అందరికీ సముచిత స్థానం కల్పిస్తానని భరోసా ఇచ్చిన పులివర్తి నాని.

తిరుపతి రూరల్ లో.

వేదాంత పురం పంచాయతీ వై సి పి కి చెందిన రవి రెడ్డి, తిరుపాల్ రెడ్డి, క్రిష్ణ మూర్తి రెడ్డి, కుమార్ రెడ్డి, చిన్ని, ప్రదీప్ రెడ్డి, రంగ నాథ%శీ%, మధు, రెడ్డప్ప, రఘు రామ రెడ్డి, అలాగే పెరూరు కు చెందిన 30 మంది యువత కు తెలుగుదేశం పార్టీలో చేరారు. పులి వర్తి నాని గెలుపు కోసం కృషి చేస్తామని పార్టీ లో చేరిన వారు తెలిపారు.

# సంగారెడ్డిలో ఓటర్ అవగాహన ర్యాలీ

సంగారెడ్డి, ,ఏప్రిల్ 19(వుదయం ప్రతినిధి): పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో సంగారెడ్డి పట్టణంలో ఓటర్ అవగాహన ర్యాలీ శుక్రవారం నిర్వహించారు. ప్రభుత్వ అతిధి గృహం వద్ద కలెక్టర్ వల్లూరు క్రాంతి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ జరిగింది. కలెక్టర్ మాట్లాడుతూ ఓటు పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహించినట్లు చెప్పారు. అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి అధికారులు పాల్గొన్నారు.

# ఆశ అప్సనా బేగం కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి : సీఐటీయు

## ఆశా వర్కర్ల బతుకుకె ఆశ లేదు.

కాగజ్ నగర్,ఏప్రిల్19,(వుదయం ప్రతినిధి): ఆశ అప్సనా బేగం కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సిఐ టియు జిల్లా కార్యదర్శి ముంజం శ్రీనివాస్ తెలంగాణ ఆశ వర్కర్స్ యునియన్ జిల్లా కార్యదర్శి పద్మ లు డిమాండ్ చేశారు.అప్సనా బేగం భర్త మృతి పై శుక్రవారం రోజున ఒక ప్రకటన విడుదల చేశారు. ఈసందర్భంగా ఆశలు పట్టణ ములోని ప్రతి కుటుంబం ఆరోగ్యాంగా ఉండాలని ఆశలు నిత్యం ప్రతి రోజు ప్రతి ఇల్లు తిరుగు అనేక రకాల సర్వేలు చేసి ప్రభుత్వానికి నివేదికలు తయారు చేసి ఇస్తూ, ఇటు ప్రభుత్వానికి ప్రజలకు వారధి నిలిచి కుటుంబం వదిలి పిల్లల ను వదిలి ప్రజల ఆరోగ్యలను కాపాడానికి హర్నిశలు పాటుపడే ఆశలు వారు అనారోగ్యం అయితే ప్రభుత్వం వారి ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వహిస్తూ ఆశల మరణానికి కారణం అవుతుందని విమర్శించారు. గత మూడు రోజుల క్రితమే కాగజ్‌నగర్ పట్టణంలోని చారీగాం రోడ్డు లో సరైన వైద్యం అందక ఆశా వర్కర్ అఫ్సానా భాను మృతి చెందారు. ఆశలతో వెట్టి చాకిరీ చేపించు కుంటున్న ప్రభుత్వం కనీసం మట్టి ఖర్చులు కూడా ఇవ్వలేదని అన్నారు. ఆమె ఆరోగ్యం బాగుకోసం ఆటో డ్రైవర్ గా పని చేస్తున్న భర్త షేక్ అశ్రఫ్ ఆమె చికిత్స కోసం ఎండలో తిరిగి తీవ్ర అస్వస్థతకు గురి అయ్యారని అన్నారు. స్తానిక ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స చేయించగా పరిస్తితి విషమించడంతో కరీంనగర్ కు తరలించారు. అక్కడ చేతులెత్తేయడంతో హైదరాబాద్ ఒస్మానియా కు తరలించారు. ఆసుపత్రి నిన్న బెడ్ నుంచి ఖాళీ చేయించి బెడ్ లేదని కింద వేయడం జరిగిందని అన్నారు. సరైన చికిత్స అందక ఈరోజు ఉదయం మరణించాడని అన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లనే సరైన వైద్యం అందక పోవడం మూలంగానే భర్త, భార్య ఇద్దరు ప్రాణాలు కోల్పోయారని. ఆకుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని,ఆశలందరికీ ఇన్సూరెన్స్,ఆరోగ్య భీమా సౌకర్యం కల్పించాలని,ఈఎస్ ఐ సౌకర్యం కల్పించాలనీ,ఆశ అప్సనాబేగం కుటుంబాన్ని ఆదు కోవాలని సిఐ టియు జిల్లా కార్యదర్శి ముంజం శ్రీనివాస్ తెలంగాణ ఆశ వర్కర్స్ యునియన్ జిల్లా కార్యదర్శి పద్మ లు డిమాండ్ చేశారు.

# మతతత్వ బిజెపిని ఓడించండి

## విప్లవ కారులను ఆదరించండి సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ



మహబూబాబాద్ జిల్లా డోర్నకల్. ,ఏప్రిల్ 19(వుదయం ప్రతినిధి): మతతత్వ బిజెపిని ఓడించాలని విప్లవకారులను ఆదరించాలని సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ అభ్యర్థి మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి కామ్రేడ్ మోకాళ్ళ మురళి కృష్ణను గెలిపించాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మహబూబాబాద్ డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ హలవత్ లింగన్న పిలుపునిచ్చారుడోర్నకల్ మండల విస్తృత స్థాయి సమావేశం డోర్నకల్ మండల కేంద్రంలో కామ్రేడ్ నున్నా ఉపేందర్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కామ్రేడ్ లింగన్న మాట్లాడుతూ ఫాసిస్టు మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పది సంవత్సరాల కాలంలో కార్పొరేట్ శక్తులకు పెద్దపీట వేసి రైతులను హరి గోస పెట్టిందని ఆవేదన వ్యక్తం చేశారు. కరోనా కాలంలో కార్మికులు రైతులు హరి గోస పడిన ఆదుకున్న పాపాన పోలేదు. కార్పొరేట్ శక్తుల బ్యాంకు రుణాలు లక్షల కోట్లు మాఫీ చేశారు. రైతుల రుణాలను మాఫీ చేయకపోగా రైతుల పండించిన పంటలకు గిట్టుబాటు ధర సైతం కల్పించలేక పోతుంది కార్మికకర్షకుల పట్ల ప్రశ్నించే గొంతులను నొక్కి వేస్తూ జైలు పాలు చేస్తున్నారు మతం పేరుతో దళిత గిరిజనులపై మైనారిటీలపై దాడులు హత్యలు గతం కంటే నేడు భారీగా పెరిగాయి ప్రశ్నించిన వారిపై దాడులు హత్యలు అత్యాచారాలు కొనసాగిస్తున్నారు కొనసాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు అందుకే అందులో భాగంగా విప్లవకారులను ఆదరించాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలో లక్షల ఎకరాల పోడు భూములను కొట్టి పంచిన చరిత్ర ఉన్నది. దోపిడీ పాలకవర్గ పార్టీలను, మత్తత్వ బిజెపిని ఓడించాలని ఆయన పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో పార్టీ సబ్ డివిజన్ సహాయ కార్యదర్శి కామ్రేడ్ సామా పాపయ్య సబ్ డివిజన్ నాయకులు నాగు బండి భాస్కర్ చింతల సత్యం చిన్నం వెంకన్న గుండు నాగన్న గోసుల హనుమయ్య చింతల వాసయ్య శాతరాజు పల్లి మల్లయ్య వెంకన్న సత్యం శ్రీను మహేష్ తదితరులు పాల్గొన్నారు

# డీసీసీ ఉపాధ్యక్షునిగా మేకల జగన్ రెడ్డి



మర్రిగూడ, ఏప్రిల్ 19, (వుదయం ప్రతినిధి): నల్గొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) ఉపాధ్యక్షుడిగా మర్రిగూడ మండలం తమడపల్లి గ్రామానికి చెందిన మేకల జగన్మోహన్ రెడ్డిని నియమిస్తున్నట్లుగా జిల్లా అధ్యక్షులు శంకర్ నాయక్ ప్రకటన విడుదల చేశారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తన క్యాంప్ ఆఫీసులో నియామక పత్రాన్ని అందజేసి అభినందించారు. జగన్ రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకత్వానికి ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. రానున్న లోక్ సభ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి గెలుపుకు మరియు జిల్లాలో పార్టీ అభివృద్ధికి శక్తి మేర కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్వాయి అనిల్ రెడ్డి, కుంభం శ్రీనివాస్ రెడ్డి, గోపాల్ రెడ్డి, జగాల్ రెడ్డి, విడవని కృష్ణ, ఏరెడ్ల శ్రీనివాస్, రెడ్డి, మార్నేని అనిల్, ఇతర కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మల్కేపల్లి ఆశ్రమ పాఠశాల ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి

కాసిపేట ఏప్రిల్ 19 (వుదయం విలేకరి) కాసిపేట మండలం లోని మల్కేపల్లి ఆశ్రమ గిరిజన పాఠశాలను మంచిర్యాల గిరిజన అభివృద్ధి అధికారి మాడావి గంగారాం ఏసీఎంఓ ఎం.రాజమౌళి తో కలిసి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు అజ్మీరా .నరసింహ నీ విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలపై పలు ప్రశ్నలు అడిగి వివరాలు తెలుసుకున్నారు. తదుపరి ఎస్ ఏ–2 పరీక్షల నిర్వహణ ను పరిశీలించారు. పాఠశాల పనితీరు ను పరిశీలించి సంతృప్తి వ్యక్త పరిచారు. వచ్చే విద్యా సంవత్సరం లో ప్రవేశాలకు ముందునుండే సిద్ధం కావాలని, గిరిజన సంక్షేమశాఖ ద్వారా విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలను తల్లిదండ్రులకు తెలియజేసి పాఠశాల లో విద్యార్థుల సంఖ్య ను పెంచాలని సూచించారు.



# ప్రజలతో మమేకం కావాలి.

**కాంగ్రెస్ మోసాన్ని ఎండగట్టండి**
**నేనున్నా భయం వద్దు**
**కార్యకర్తలకు అండగా ఉంటా**
**తెలంగాణా ప్రయోజనాల కోసం గొంత్తెత్తి పోరాడుతా**
**నామ గెలుపు చరిత్రలో నిలిచిపోతుంది : పువ్వాడ**
**నామ అద్భుతమైన మెజార్టీతో గెలుస్తారు : పువ్వాడ**
**మార్పును అందిపుచ్చుకోవాలి : తాతా మధు**
**నామ అజాత శత్రువు**



ఖమ్మం ఏప్రిల్ 19 (వుదయం ప్రతినిధి): ఖమ్మంలోని పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగిన కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఎమ్మెల్సీ తాతా మధు ???? ఖమ్మం, ఏప్రిల్ 19 : అధికారంలో లేమని అధైర్యపడొద్దు...నేను ఎవరికీ భయపడను.. నన్ను మంచి మెజార్టీతో గెలిపించండి...మీకు అన్ని విధాలా అండగా ఉంటా..ఎంతటి కష్టాన్నైనా ఎదుర్కొంటానని బీఆర్ఎస్ ఖమ్మం పార్లమెంటరీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు పార్టీ కార్యకర్తలకు భరోసా కల్పించారు. ఖమ్మంలోని పార్టీ జిల్లా కార్యాలయంలో శుక్రవారం పార్టీ పట్టణ అధ్యక్షుడు పగడాల నాగరాజు అధ్యక్షతన జరిగిన పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో నామ మాట్లాడారు. మంచి మెజార్టీతో గెలిపించి, పార్లమెంట్ పంపిస్తే తెలంగాణా ప్రయోజనాలు కోసం జిల్లా వాణిని గొంతెత్తి మరింత బలంగా వినిపిస్తానని అన్నారు .గతం లో మంచి మెజార్టీతో గెలిపించారని, ఏమిచ్చినా వారి రుణం తీర్చుకోలేనని అన్నారు. కార్యకర్తల కష్టం వల్లనే మాకీ పదవులు అన్నారు. ప్రతి ఓటరును ఇంటింటికి వెళ్లి కలిసి కేసీఆర్ పాలనలో జరిగిన అద్భుత ప్రగతిని వివరించి, ప్రజలతో మమేకం కావాలని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రతి వాగ్దానం వెనుక మోసం దాగి వుందని ప్రజలు గ్రహించారని, కసితో ఎన్నికల కోసం ఎదురు చూస్తున్నారని అన్నారు. ప్రజలకు వాస్తవాలు చెప్పి, అబద్ధపు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎండగట్టాలని పిలుపునిచ్చారు. ఎంపీ గా పార్లమెంట్ సాక్షిగా తెలంగాణ ప్రయోజనాలు కోసం, ప్రాజెక్టులు, నిధులు, హక్కులు,రైతులు, బడుగు, బలహీన వర్గాల వారి కోసం మాట్లాడడం జరిగిందని చెప్పారు. అడ్డగోలుగా కృష్ణా నదీ నీటి ఒప్పందాలు చేసుకోవడం వల్ల రాష్ట్ర ప్రయోజనాలు దెబ్బతిన్నాయని, నీటి సమస్యకు రాష్ట్ర ప్రభుత్వమే కారణమన్నారు. తెలంగాణా ప్రయోజనాలు కాపాడాలంటే బీఆర్ఎస్ ఎంపీ లు గెలవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా నామ , పువ్వాడకు కేక్ తినిపించి, జన్మ దిన శుభాకాంక్షలు తెలిపి, శాలువా తో సన్మానించారు. మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడుతూ నామ గెలుపు చరిత్రాత్మక %శీ% అవుతుందని అన్నారు.నామ గెలుపు బీఆర్ఎస్ శిఖలో మరో కల్కితరాయిగా మిగిలిపోతుందని అన్నారు. ప్రతి సారి నామకు ఖమ్మం నియోజకవర్గం నుంచి మంచి మెజార్టీనే వస్తుందని, ఈసారి కూడా గతాన్ని మించిన అద్భుతమైన మెజార్టీ వస్తుందని స్పష్టం చేశారు. కేసీఆర్ వాదాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసికెళ్లాలని తెలిపారు. పోరాట పటిమతో పని చేసి, నామను గెలిపించాలని పిలుపునిచ్చారు. ఇప్పుడు కష్టపడి పని చేసే వారికి భవిష్యత్ లో తప్పనిసరిగా అవకాశాలుంటాయని చెప్పారు.

పార్టీ జిల్లా అధ్యక్షులు , ఎమ్మెల్సీ తాతా మధు మాట్లాడుతూ కాంగ్రెస్ మోసం నేపథ్యంలో ప్రజల్లో వచ్చిన మార్పు ను అందిపుచ్చుకుని విజయం వైపు పయనించాలని అన్నారు .ప్రజలతో మమేకమై నామ గెలుపునకు కష్ట పడి పని చేయాలన్నారు. నామ అజాత శత్రువు అని అన్నారు. జిల్లాలో ని జాతీయ రహదారుల వెనుక నామ ఉన్నారని చెప్పారు. రైతుకు బాసటగా నిలిచి, కేంద్రం పై పోరాడి రైతు వ్యతిరేక నల్ల చట్టాలు వెనక్కి తీసుకొనేలా పోరాడారని తెలిపారు. మనం గెలవాలంటే నిత్యం ప్రజల్లోనే ఉండాలని , అప్పుడే ఆశించిన ఫలితాలు వస్తాయని అన్నారు. రాష్ట్రంలో ఖమ్మం తో సహా 8 పార్లమెంట్ స్థానాలు గెలవబోతున్నట్లు సర్వేలు వెల్లడించాయని మధు చెప్పారు. ఈ సందర్భంగా నామను, పువ్వాడ అజయ్ కుమార్ ను సన్మానించారు.

ఇంకా ఈ సమావేశంలో మేయర్ నీరజ, కూరాకుల నాగభూషణం,తాళ్లూరి జీవన్, బచ్చు విజయ కుమార్, వీరూ నాయక్, మెంతుల శ్రీశైలం, బొమ్మెర రామ్మూర్తి, దోకుపర్తి సుబ్బారావు, మైనార్టీ నాయకులు తాజుద్దీన్, మక్బూల్, కర్నాటి కృష్ణ,వివిధ డివిజన్ల కార్పొరేటర్లు , నాయకులు, రఘునాథపాలెం మండల నాయకులు, పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు,తదితరులు పాల్గొన్నారు.

## డీసీసీ ఉపాధ్యక్షునిగా మేకల జగన్ రెడ్డి



మర్రిగూడ, ఏప్రిల్ 19, (వుదయం ప్రతినిధి): నల్గొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డిసీసీ) ఉపాధ్యక్షుడిగా మర్రిగూడ మండలం తమడపల్లి గ్రామానికి చెందిన మేకల జగన్మోహన్ రెడ్డిని నియమిస్తున్నట్లుగా జిల్లా అధ్యక్షులు శంకర్ నాయక్ ప్రకటన విడుదల చేశారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తన క్యాంప్ ఆఫీసులో నియామక పత్రాన్ని అందజేసి అభినందించారు. జగన్ రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకత్వానికి ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. రానున్న లోక్ సభ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి గెలుపుకు మరియు జిల్లాలో పార్టీ అభివృద్ధికి శక్తి మేర కృషి చేస్తానని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో పాల్వాయి అనిల్ రెడ్డి, కుంభం శ్రీనివాస్ రెడ్డి, గోపాల్ రెడ్డి, జగాల్ రెడ్డి, విడవని కృష్ణ, ఏరెడ్ల శ్రీనివాస్, రెడ్డి, జిల్లా శంకర్ మార్నేని అనిల్, ఇతర కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న మర్రిగూడ జెడ్పీటీసీ



మర్రిగూడ, ఏప్రిల్ 19, (వుదయం ప్రతినిధి): మర్రిగూడ జడ్పీటీసీ సభ్యుడు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాశం సురేందర్ రెడ్డి తన అనుచరులతో కలిసి శుక్రవారం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు.

ఆయనతో పాటు భీమనపల్లి ఎంపీటీసీ సిలివేరు విష్ణు, సీనియర్ నాయకులు గంట కృష్ణ, గండికోట హరికృష్ణ, మాదం వెంకటయ్య, యాదయ్య తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

ఈ కార్యక్రమంలో మర్రిగూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాందాస్ శ్రీనివాస్, అనిల్ రెడ్డి, ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 21 రవీంద్రభారతిలో విజయలక్ష్మి వెంకటేశ శతకం పద్య పుస్తక ఆవిష్కరణ



హైదరాబాద్ ఏప్రిల్ 19: తెలంగాణ భాష సాంస్కృతిక శాఖ సౌజన్యంతో తెలంగాణ కవుల సంఘం, కళా సూర్య కల్చరల్ ఆర్గనైజేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రముఖ కవి డాక్టర్ జనువాడ రామస్వామి రచించిన విజయలక్ష్మి వెంకటేశ శతకం పద్య పుస్తక ఆవిష్కరణ మహోత్సవం ఈనెల 21 ఆదివారం రవీంద్రభారతిలోని మొదటి అంతస్తు కాన్ఫరెన్స్ హాల్ లో నిర్వహించడం జరుగుతుందని తెలంగాణ కవుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు సుతారపు వెంకటనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ మామిడి హరికృష్ణ, విశిష్ట అతిథిగా పద్మశ్రీ కొలకలూరి ఇనాక్ విచ్చేసి పుస్తకాన్ని ఆవిష్కరిస్తారని తెలిపారు. అలాగే ఆత్మీయ అతిథిగా కవి పండితులు సుదామ, ప్రత్యేక అతిథిగా కవి విమర్శకులు విహారి, గౌరవ అతిథులుగా సహృదయ సాహిత్య,సంస్కృతి సంస్థ అధ్యక్షులు గిరిజ మనోహర్ బాబు, చిలుకూరు శివాలయం ప్రధాన పూజారి సురేష్ తదితరులు పాల్గొంటారు. సిని పాటల పోటీలతో పాటు కవి సమ్మేళనం కార్యక్రమం కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కవి సమ్మేళనం కార్యక్రమానికి అత్యదికియా సంఖ్యలో కవులు పాల్గొనాలని సుతారపు వెంకట్ నారాయణ కోరారు.

# మద్యం, డబ్బు అక్రమ రవాణా పై నిఘా ఉంచాలి.

♦ నమోదు అయిన ప్రతి కేసులో సాక్ష్యాలను సేకరించి పారదర్శకంగా విచారణ చేపట్టాలి.
♦ నిషేధిత మత్తు పదార్థాల నియంత్రణకు ప్రతిష్ట చర్యలు తీసుకోవాలి
♦ నెలవారీ నేర సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ సురేష్ కుమార్.





కాగజ్ నగర్,ఏప్రిల్19,(వుదయం ప్రతినిధి) : పార్లమెంట్ ఎన్నికల కోడ్ లో బాగంగా జిల్లాలోని సరిహద్దులో మధ్యం, నగదు అక్రమ రవాణా పై నిఘా ఉంచి పట్టుకోవాలని, ఆయా పోలీస్ స్టేషన్ లలో నమోదు అయిన ప్రతి కేసుల్లో సాక్ష్యాలను సేకరించి పకడ్బందీ గా విచారణ చేపట్టాలని జిల్లా ఎస్పీ సురేష్ కుమార్ పోలీస్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం రోజున జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలు నందు జిల్లా పోలీస్ అధికారులతో సర్కిల్ వారి గా జిల్లా ఎస్పీ నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ నేర సమీక్ష లో ఆయా పోలీస్ స్టేషన్ లలో నమోదు అయిన కేసులలో అరెస్ట్ పెండింగ్ కు గల కారణాలను తెలుసుకొని, అవసరమైన చర్యలు చేపట్టి అరెస్టు చేయవలసిందిగా అధికారులను ఆదేశించారు. నమోదు అయిన కేసులలో కొన్ని కేసులు ఇంకా యు ఐ లో ఉండటానికి గల కారణాలను పరిశీలించారు. యు ఐ కేసులకు అవసరమైన డి ఎన్ ఎ, ఎఫ్ ఎస్ ఎల్, మెడికల్ రిపోర్ట్స్ ను పెండింగ్ ఉంచకుండా వెంటనే తెప్పించుకుని కోర్టు లో చార్జ్ షీట్ వేయాలని సూచించారు. కేసులలో విచారణలో అవసరమైన క్లూస్ ను,ప్రతి సాక్ష్యాన్ని సేకరించాలని ఆదేశించారు. కేసుల విచారణకు సంబందించి ప్రతి అంశం పేపర్ లో పొందుపరచి రికార్డు చేసి ఉండాలని అన్నారు. మిస్సింగ్, ప్రాపర్టీ ,రోడ్డు ప్రమాదాల కేసుల ఫైల్స్ ను పరిశీలించి చేపట్టాల్సిన చర్యలపై పలు ఆదేశాలు జారీ చేశారు. పోలీస్ స్టేషన్ ల వారిగా ప్రతి కేసు ఫైల్ ను పరిశీలించి వాటికి అవసరమైన క్లూస్ ను సేకరించుట, రిపోర్ట్ లు పెండింగ్ లేకుండా తెచ్చుకొనుట గురించి, స్టేషన్ రికార్డ్స్ అప్డేట్ చేయుట గురించి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రాబోయే పార్లమెంటు ఎన్నికల దృష్ట్యా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ ఎన్నికల సంఘం సూచనల ప్రకారం బాధ్యతగా విధులు నిర్వర్తించాలని తెలియజేసారు. జిల్లాలో సరి హద్దులో మధ్యం, నగదు అక్రమ రవాణా జరుగకుండా పకడ్బందీ నిఘా ఉంచి పట్టుకోవాలని, చెక్ పోస్టు లలో నిరంతర తనిఖిలు చేయడం తో పాటు నది తీరా ప్రాంతాలలో బ్లూ కోల్ట్ సిబ్బంది తో నిఘా పెంచాలని ఆదేశించారు. సరైన ఆధారాలు లేకుండా ఎవరైనా పరిమితికి మించి నగదును రవాణా చేస్తూ పట్టుబడితే ఎన్నికల నియమావళి ప్రకారం కేసుల నమోదు చేసి సీజ్ చేసిన నగదును డిస్ట్రిక్ట్ రిడ్రీసల్ కమిటీకి అప్పగించాలని తెలిపారు. ప్రజలంతా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా వారిలో భరోసా కల్పించే విధంగా పనిచేయాలని తెలిపారు. గ్రామాలలో సిబ్బంది రెండు రోజులకు ఒక సారి తిరుగుతూ గ్రామ సమచారం తో పాటు అక్రమ రవాణ పై నిఘా ఉంచాలని అన్నారు. నేర నియంత్రణకు,నేర చేదనకు ఎంతగానో ఉపయోగ పడే సిసి సిమారాలను నేను సైతం,కమ్యూనిటీ పోలిసింగ్ ద్వారా వాటి ప్రాముఖ్యతను తెలియజేసి గ్రామాలలో, పట్టణ కాలనీలలో ప్రజలతో అవగాహనా కార్యక్రమాలు చేపట్టి వాటినీ ఏర్పాటు చేసుకునే విదంగా ప్రజలను ప్రోత్సహించాలని అన్నారు. అలాగే బాల్య వివాహాలు, సైబర్ నేరాలు , డ్రగ్స్ ఎలోప్మెంట్ కేసులపై కమ్యూనిటీ ప్రోగ్రామ్ లు నిర్వహి%శీ%చి ప్రజలను చైతన్యం చేయలని అన్నారు. సైబర్ నేరాలకు సంబంధించి ఫ్రిజ్ అయిన ఖాతాలలో ఉన్న నగదును పుట్ ఆన్ హోల్డ్ లో ఉంచి కోర్టు అనుమతీ ద్వారా భాదితులకు అందజేయలని సూచించారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రతి ఫిర్యాదును ఆన్లైన్ లో ఎంట్రీ చేయలని, రోజు వారిగా సిబ్బంది విధులను రికార్డ్ చేసే జనరల్ డైరీ ను అప్డేట్ చేసుకోవాలని సూచించారు. ప్రాపర్టీ కేసుల చేదనకు తొలి ప్రాధాన్యం ఇవ్వాలని ,వాటికి అవసరమైన అన్ని రకాల క్లూస్ ను సేకరించి త్వరగా ఛేదించాలని అన్నారు. నిషేధిత మత్తు పదార్థాల నియంత్రణకు ప్రతిష్ట చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. గంజాయి మొక్కలను పెంచిన,స్వీకరించిన, రవాణా చేసిన వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. మాదక ద్రవ్యాలను అరికట్టడం లో ప్రతి ఒక్కరు భాగస్వామ్యులు కావాలని, గంజాయికి బానిసలుగా మారి యువత తమ భవిష్యత్తు నాశనం చేసుకొంటుందని దాని వలన వారి జీవితాలు విచ్చిన్నం కావడంతో పాటు తల్లిదండ్రులు మానసిక క్షోభకు గురైవుతున్నారని, గంజాయి, మత్తు పదార్థాల నిర్మూలనకు ప్రజలందరు స్వచ్చందంగా ముందుకు వచ్చి గంజాయి, మత్తు పదార్థాల విక్రయాలకు పాల్పడేవారి సమాచారాన్ని ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గొప్యంగా వుంచబడుతాయని, గంజాయి రహిత జిల్లా కోసం అధికారులు, సిబ్బంది కృషి చేయాలనీ ఎస్పీ సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ప్రభాకర్ రావు,అసిఫాబాద్ డి.ఎస్పీ సదయ్య,కాగజ్నగర్ డిఎస్పి కరుణాకర్,జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ ల సీఐ లు, ఎస్సై లు, ఆర్ ఐ లు, డిసి ఆర్బి, ఐటీ, విభాగాల ఎస్సై లు ,డిపిఓ సిబ్బంది ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నామినేషన్ దాఖలు చేసిన బీఆర్ ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్

**–బీఆర్ఎస్ పాలనలో ప్రతీ గ్రామం సస్యశ్యామలం**
**–బీఆర్ ఎస్ గెలుస్తే తెలంగాణ అస్తిత్వం నిలబడుతుంది**
**–కాంగ్రెస్ పార్టీ రైతు వ్యతిరేకి పార్టీ**
**–కాంగ్రెస్ చేస్తున్న మోసాలను ప్రజలకు వివరించాలి**
**–భారీ మెజారిటీతో కొప్పుల ఈశ్వర్ ను గెలిపించండి**
**–చెన్నూరు మాజీ ఎమ్మెల్యే, మంచిర్యాల బీఆర్ఎస్ అధ్యక్షుడు బాల్కన్.సుమన్**









ధర్మపురి ఎప్రిల్19(వుదయం విలేకరి): పెద్దపల్లి పార్లమెంట్ బి.ఆర్.ఎస్. పార్టీ అభ్యర్థిగా నామినేషన్ లో భాగంగా శుక్రవారం పెద్దపల్లి పట్టణంలోని చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, కలెక్టర్ కార్యాలయం లో మాజీ ఎమ్మెల్యే లు దుర్గం చిన్నయ్య, కోరుకంటి చందర్,దాసరి మనోహర్ రెడ్డి, తో కలిసి బీఆర్ ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ రెండు సెట్ లు దాఖలు చేశారు. అనంతరం ఈ రోడ్ షో కార్యక్రమంలో ఎమ్మెల్సీ భాను ప్రసాద్, జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్, మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు, బాల్క సుమన్, దుర్గం చిన్నయ్య, దాసరి మనోహర్ రెడ్డి, కోరుకంటి చందర్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్, దాసరి ఉషా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూకోటి ఇరవై లక్షల ఎకరాలకు నీళ్ళు ఇచ్చిన ప్రభుత్వం బీఆర్ఎస్ అని,బీఆర్ఎస్ పాలనలో ప్రతి గ్రామం సస్యశ్యా మలం అయిందన్నారు.రైతులకు కాంగ్రెస్ చేసిన అన్యాయాన్ని తెలుపుతూ ప్రతి గ్రామం నుండి పోస్ట్ కార్డు ఉద్యమం చేపడతామని,కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక ప్రభుత్వం అన్నారు.

బీఆర్ఎస్ రైతు పక్షపాతి ప్రభుత్వం

తొక్కుతం, మానవ బాంబు ఐతం, పేగులు మెడల వేసుకుంటం అనే మాటలు సిఎం స్థాయి నాయకుడు అనవచ్చా,ముఖ్యమంత్రే ఇలాంటి మాటలు మాట్లాడటం దారుణం అని,ధర్మారం లో మాధవరావు అనే కార్యకర్త మీద దాడులు చేసింది కాంగ్రెస్సే కేసులు పెట్టింది కాంగ్రెస్సే..ఇలాంటి దౌర్జన్యాలు అరికట్టడానికి బీ ఆర్ ఎస్ అధికారంలోకి రావాలి.ప్రతి గ్రామంలో బీ ఆర్ ఎస్ శ్రేణులపై దాడులు చేస్తున్నారు కాంగ్రెస్ నేతలు,పెద్దపల్లి ఎంపిగా గెలిపిస్తే ఈ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేస్తా,సింగరేణి కర్మికునిగా కార్మికుల కష్టాలు నాకు తెలుసు వలస నాయకులకు కార్మికుల కష్టాలు తెలియవు,కార్మికుల హక్కుల ప్రతి ఒక్కటి నెరవేరుస్తాప్రజలకు తలవంచుతం కానీ శత్రువుకు తల వంచమన్నారు.దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కొప్పుల ఈశ్వర్ ను గెలిపించుకోవాలి, ఇది ప్రతి కార్యకర్త బాధ్యత అని,బీఆర్ఎస్ గెలిస్తే తెలంగాణ అస్తిత్వం నిలబడుతుందన్నారు.కాంగ్రెస్ చేసిన 420 వాగ్దానాలు నెరవేర్చలేదు,కాంగ్రెస్ ను ప్రశ్నించే ఒకే ఒక పార్టీ బీఆర్ఎస్ అన్నారు.రైతులను అరగోస పెడుతుంది కాంగ్రెస్ పార్టీ ,రేవంత్ రెడ్డి డిల్లీకి సంచులు మోసుకుంటుపోతుండు, తప్ప ప్రజల కష్టాలు పట్టడం లేదుకాంగ్రెస్ పార్టీ చేస్తున్న మోసాలను ప్రజలకు బీ ఆర్ ఎస్ కార్యకర్తలే వివరించాలి.కాంగ్రెస్ పార్టీ కి ఈ ఎన్నికల్లో సురుకు పెట్టాలి.గ్రామాల్లో రైతులు కాంగ్రెస్ నాయకులను నిలదీస్తున్నారుఉద్యమం లో పాల్గొన్న నాయకుడు కొప్పుల ఈశ్వర్. ఉద్యమ సమయంలో వందల కేసులు కొప్పుల ఈశ్వర్ మీద ఉన్నాయి

కాంగ్రెస్ బిజెపీ అభ్యర్థులు స్థానికులు కారు.. కొప్పుల ఈశ్వర్ ఇక్కడే పుట్టాడు ఇక్కడే కార్మిక నాయకునిగా మాజీ ఎమ్మల్యే గా మంత్రిగా పనిచేశాడు.అలాంటి కొప్పుల ఈశ్వర్ కు బిజెపి, కాంగ్రెస్ పోటీనే కాదు,వందల కేసులు ఒక దిక్కు, వందల కోట్లు మరొదిక్కు వేల కోట్లున్న వినోద్ కుమారుడు వంశి ఎస్సీ రిజర్వేషన్ లో పోటీ చేయడం ఎందుకు? జనరల్ లో పోటీ చేయచ్చు కదా.. పెద్దపల్లి కి వివేక్ కుటుంబం చేసింది ఏమీ లేదు.పూటకో పార్టీ మరేదీ వివేక్ కుటుంబం,వివేక్ కాంగ్రెస్ లోనే ఉంటారా అనేది ప్రమాణం చేయాలి.సామాన్యుడు ఈశ్వర్ వైపు వుంటారా, కోటీశ్వరు డు వంశి వైపు ఉంటారా..జూన్ 4 న పెద్దపల్లి ఎంపిగా కొప్పుల ఈశ్వర్ గెలవడం ఖాయమన్నారుకాంగ్రెస్ అభ్యర్థి వంశి కి ఇక్కడి %ణ% 83,86 కెనాల్ నీళ్ళు ఎక్కడికి వెళ్తాయో తెలుసా అని...,వంశి గెలిస్తే మరుసటి రోజు నుండే పెద్దపల్లి లో కనుమరుగు అవుతాడని అన్నారు. ఈ కార్యక్రమం లో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇదిగో రుణమాఫీ అదిగో రుణమాఫీ

- కాంగ్రెస్ వచ్చింది కరువు తెచ్చింది
- ప్రజలకు మాయమాటలు చెబుతూ రోజులు గడుపుతున్న రేవంత్ రెడ్డి



యాదాద్రి భువనగిరి / ఆత్మకూర్ ఎం, ఏప్రిల్ వుదయం ప్రతినిధి : రాష్ట్ర ప్రభుత్వం 4 నెలలు గడుస్తున్న రైతులకు రుణమాఫీ చేయని కాంగ్రెస్ ప్రభుత్వం మాయమాటలు చెప్తు ముందుకు వెళ్తుందని ఆలేరు మాజీ ఎమ్మెల్యే సునీత మహేందర్ రెడ్డి అన్నారు. ఆత్మకూర్ మండల కేంద్రంలో ఎమ్మెస్సార్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ రైతుల రుణమాఫీ చేస్తాను మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత నేటికి రుణమాఫీ చేయలేదన్నారు. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా మరల తెలంగాణ ప్రజలను మభ్యపెడుతున్న కాంగ్రెస్ పార్టీ రైతు రుణమాఫీ ఆగస్టు 15 తారీకు లోపల చేస్తానని చెప్పడం ఆశ్చర్యంగా ఉందని ఇలాంటి మాయ మాటలు చెబుతూ ఇంకా ఎన్ని రోజులు కాలం గడుపుతారని రైతులు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నమ్మవద్దని మరికొద్ది రోజుల్లో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి క్యామ మల్లేష్ అధిక మెజార్టీతో గెలిపించాలని వారు అన్నారు. బిఆర్ఎస్ పార్టీ పార్లమెంటు ఎన్నికల సందర్భంగా నేడు సాయంత్రం 4.గంటలకు ఆత్మకూరులో ర్యాలీ రోడ్ షో 21 వ రోజున ఉదయం బొమ్మలరామారం సాయంత్రం 4.గంటలకు గుండాల

**22 వ రోజున భువనగిరిలో నామినేషన్**
**27 వ రోజున ఉదయం 9 గంటలకు తుర్కపల్లి సాయంత్రం 6 గంటలకు ఆలేరు**

28వ రోజున ఉదయం 9 గంటలకు రాజాపేట్ సాయంత్రం నాలుగు గంటలకు మూటకొండూరు 29వ రోజున సాయంత్రం 6 గంటలకు యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలో ఎన్నికల ప్రచారం చేయనున్నారు. తదినంతరం వారు మాట్లాడుతూ రైతులకు 15000 రైతుబంధు వాగ్దానాలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ఈరోజు రైతులకు రైతుబంధు సమయాన్నికూలంగా వేయడం చేతగాని ప్రభుత్వం రైతుల పంట నష్టంతో అల్లాడిపోతున్న ప్రజలను పట్టించుకోని ప్రభుత్వం ఆడపిల్లల పెళ్లి చేస్తే తులం బంగారం లక్ష రూపాయలు ఇస్తానన్న ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీకి అధికారం తప్ప ప్రజలను కాపాడుకునే పార్టీ కాదని వీరు ఏ ముఖం పెట్టుకొని ప్రజల్లోకి వెళ్లి ఓట్లు అడుగుతారని కచ్చితంగా రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి ఎంపీ క్యామ మల్లేష్ గెలుపుకు ప్రతి ఒక్కరి కృషిచేసి టిఆర్ఎస్ పార్టీని గెలిపించుకొని రైతులకు న్యాయం జరిపించేలా ప్రతి ఒక్కరు ఓటు వేసి టిఆర్ఎస్ పార్టీ గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్గొండ జిల్లా టేస్కాబ్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సుధ గాని హరిశంకర్ గౌడ్ మండల పార్టీ అధ్యక్షుడు బిసు చందర్ గౌడ్ ఎంపీటీసీ యాస కవిత ఇంద్రారెడ్డి ముఖ్య మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ముచ్చటగా మూడోసారి మోడీ సర్కార్



యాదాద్రి భువనగిరి/ ఏప్రిల్19 వుదయం ప్రతినిధి:- మోత్కూర్ మండలంలోని పాలడుగు గ్రామంలో ఈరోజు కరువు పని పథకం కింద పనిచేస్తున్నటువంటి కూలీలను కలిసి(%వీ+చీ=జు+ూ%)కేంద్ర ప్రభుత్వం పనికి ఆహార పథకం కింద 300 రూపాయలు పెంచిన విషయం తెలియజేస్తూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను వివరిస్తూ.... బిజెపి పార్లమెంట్ అభ్యర్థి శ్రీ బూర నర్సయ్య గౌడ్ అధిక మెజారిటీతో గెలిపించాలని నరేంద్ర మోడీ గారికి మద్దతు పలకాలని మండల ఎస్సీ మోర్చా కొంపల్లి గణేష్ ఆధ్వర్యంలో మండల ఉపాధ్యక్షులు గూదే మధుసూదన్ యాదవ్ 24వ బూత్ అధ్యక్షులు కందికట్ల అజయ్, ముక్కామల మత్స్యగిరి, శ్యామల నరేష్, గార్లు కోరారు, ఈ కార్యక్రమంలో గ్రామ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అవకాశ వాదులను ఓడించి, ప్రజల మనిషి జాహంగీర్ ను గెలిపించండి బొల్లు యాదగిరి సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు



యాదాద్రి భువనగిరి/ ఏప్రిల్ 19వుదయం పతినిధి :-మోత్కూర్ మండలం పాటిమట్ల సిపిఎం పార్టీ గ్రామశాఖ సమావేశం రచకొండ కనకయ్య అధ్యక్షతన జరిగింది. ఆ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ, భువనగిరి పార్లమెంట్ నియోజక వర్గంలో పోటీచేస్తున్న బూర్జువపార్టీల నాయకులు, ప్రజా సమస్యలపై ఎలాంటి పోరాటాలు చేసిన వారు కాదని,, తమ స్వార్ధ ప్రయోజనాల కోసం పాకులాడుతున్నారని, ప్రజలను మభ్యపెట్టి,డబ్బులతో గెలవాలనే వారికి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని కోరారు. ప్రజా సమస్యలపై ఉద్యమాలు నిర్వహిస్తూ, పరిస్కారం కోసం ప్రజలను చేత్తన్యం చేస్తున్న, ప్రజల నాయకుడు ఎండీ జాహంగీర్ ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వనం శాంతి కూమార్, కార్యదర్శి రాచకొండ కనకయ్య, కురిమిటి యాదయ్య, బండి రవి, తదితరులు పాల్గోన్నారు.

## జాబ్ కార్డు కలిగిన ప్రతి కుటుంబం వందరోజుల పనిని పూర్తి చేసుకోవాలి

- అదనపు డిఆర్డిఓ దత్తారం



జన్నారం,ఏప్రిల్ 19(వుదయం ప్రతినిది) మండలంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను అడిషనల్ డిఆర్డిఓ దత్తారం పరిశీలించారు. జన్నారం మండలం కిష్టాపూర్ గ్రామపంచాయతీ ఫారెస్ట్ లో జరుగుతున్న సిపిట్ పనిని సందర్శించి కూలీలకు అవేరేజ్ వేజ్ రేట్ పైన తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూజాబ్ కార్డు కలిగిన ప్రతి కుటుంబం వంద రోజుల పనిని పూర్తి చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ రవీందర్,ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

# మరిపెల్లి గూడెం లోని బెల్ట్ షాపులపై పోలీసుల ఉక్కుపాదం



కమలాపూర్ ఏప్రిల్ 19 (వుదయం ప్రతినిధి): మండలంలోని మరిపల్లిగూడెం గ్రామంలోని బెల్ట్ షాపులపై కమలాపూర్ పోలీసులు ఉక్కు పాదం మోపారు గ్రామంలోని అక్రమంగా మద్యం విక్రయిస్తున్న నలుగురిని అదుపులోకి తీసుకున్న కమలాపూర్ పోలీసులు వివరాల్లోకెళితే కమలాపూర్ మండలం మరిపెల్లి గూడెం గ్రామానికి చెందిన నలుగురు యువకులు ఇండ్లల్లో యదేచ్ఛగా మద్యాన్ని అమ్ముతున్నారనే సమాచారం మేరకు కమలాపూర్ పోలీసులు ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు ఇ తనికిలో గ్రామానికి చెందిన గట్టు అనిల్ ముంజ యుగేందర్ పోరండ్ల కుమారస్వామి మరియు పోరండ్ల రఘుపతి గల వీరి ఇండ్లలో తనిఖీ చేయగా అక్రమంగా నిల్వ ఉంచిన 37,910 రూపాయల మద్యం సీసాలను పోలీసులు స్వాధీనం చేసుకొని నలుగురు యువకులను అదుపులోకి తీసుకున్నారు ఈ నలుగురు యువకులపై కేసు నమోదు చేసినట్లు సీఐ హరికృష్ణ తెలిపారు. కమలాపూర్ మండలంలోని గ్రామాలలో ఎవరైనా అక్రమ మద్యం అమ్మినట్లయితే కఠినమైన చర్యలు తీసుకుంటామని సిఐ హరికృష్ణ హెచ్చరించారు.

# కళాశాలల నుండి ఆన్లైన్లో దరఖాస్తుల ఆహ్వానం...

జగిత్యాల ఏప్రిల్ 19 (వుదయం ప్రతినిధి) 2024-25 విద్యా సంవత్సరం నాకు రెప్యూటెడ్ జూనియర్ కళాశాల స్కీం కింద ఎస్సీ ఎస్టీ బీసీ ఈబీసీ డిసబ్లడ్ అండ్ మినోరిటీ విద్యార్థిని విద్యార్థులకు ప్రైవేట్ జూనియర్ కళాశాలలో అడ్మిషన్లు కల్పించుటకు జగిత్యాల జిల్లాలోని ప్రైవేట్ జూనియర్ కళాశాల నుండి రెప్యూటెడ్ జూనియర్ కళాశాలలను నూతనంగా ఎంపిక చేయుటకు రెసిడెన్షియల్ వసతి కలిగిన విద్యా బోధనలో ఉన్న ప్రమాణాలు కలిగి కాంపిటేటివ్ పరీక్షలలో ఎక్కువ సంఖ్య ఉత్తీర్ణతా శాతం కలిగినటువంటి రెప్యూటెడ్ జూనియర్ కళాశాల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి ఆసక్తి కళాశాలలు తమ కళాశాల యొక్క ఇప్పటివరకు మూడు సంవత్సరములకు సంబంధించిన అకాడమీక్ ప్రొఫైల్ తో పాటుగా ఈ పాస్ వెబ్సైట్ ద్వారా (https:// telanganaepass.cgg.gov.in) ఆన్లైన్లో తమ కళాశాల యొక్క ఈ పాస్ యూజర్ ఐడి పాస్వర్డ్ తో లాగిన్ అయిన తమ కళాశాలలను రిజిస్ట్రేషన్ చేసుకోగలరు రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు చివరి తేదీ 27 4 2024 రిజిస్ట్రేషన్ లో ఈ క్రింద తెలిపిన వివరములను నమోదు చేసి తేదీ 28 4 2024 సాయంత్రం 5 గంటల లోగా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ జగిత్యాల కి సమర్పించగలరు కళాశాల యొక్క బిఐఈ అనుబంధ ధృవీకరణ పత్రములు కళాశాల భవనం హాస్టల్ వసతి వివరములు కళాశాల యొక్క క్లాస్ రూమ్స్ డార్మెటరీ హాస్టల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్స్ వివరములు కళాశాల అకాడమిక్ రికార్డు ఇంటర్మీడియట్ రిజల్ట్స్ కళాశాల ఉత్తీర్ణత 90 శాతం మొదటి శ్రేణిలో 50శాతం ఉత్తీర్ణత కలిగి ఉండవలెను ఐఐటి జేఈఈ ఏఈఈఈఈ ఎంసెట్ కాంపిటేటివ్ పరీక్షలో సాధించిన ఫలితాల వివరాలు ఫ్యాకల్టీ వివరాలు వారి యొక్క సీనియారిటీ వివరాలు కళాశాల యొక్క ల్యాబ్ లైబ్రరీ వివరములు ఎంపిక కాబడిన కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు ట్యూషన్ ఫీజు క్రింద ప్రతి విద్యార్థిని 35వేల రూపాయలు ప్రతి విద్యార్థికి పాకెట్ మనీ కింద 3000 రూపాయలు ప్రతి సంవత్సరం మంజూరు చేయబడును

## దొంగతనానికి పాల్పడిన రిమాండ్ కు




చెన్నరావుపేట. ఏప్రిల్. 19, (వుదయం ప్రతినిధి): 15/04/24 రోజున చెన్నరావుపేట గ్రామంలో మండల. మల్లికంబ గారి ఇంట్లో చోరీ జరగగా ఇంట్లో బీరువా లో దాచుకున్న అర్ధులం కమ్మలు, అర్ధులం పుస్తే మట్టెలు , 20 తులాల వెండి పట్టీలు, 10 తులాల కడియాలు మరియు ఇంట్లో ఉన్న 50 కేజీ ల బియ్యం (25కేజీ ల బస్తాలు 2) పోయినాయి . ఇట్టి కేసు లో దొంగ నీ ఈరోజు పట్టుకొని రిమాండ్ కి తరలించడం జరిగింది. ఇట్టి దొంగ వద్ద నుండి పోయిన వస్తువులన్నీ రికవరీ చేయడం జరిగింది. చెన్నారావుపేట నెక్కొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ చంద్రమోహన్ చెన్నారావుపేట ఎస్సై అరుణ్ కుమార్.. సిబ్బంది వీరన్న హెడ్ కానిస్టేబుల్ సురేష్ మరియు ఇతరులు పాల్గొన్నారు

# పార్టీ ఫిరాయింపులపై ఎమ్మెల్యే సంజయ్ స్పందన...

కోరుట్ల ఏప్రిల్ 19 (వుదయం ప్రతినిధి) గత కొద్ది రోజులుగా భారత రాష్ట్ర సమితి పార్టీకి చెందిన కొంతమంది నేతలు పార్టీని కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న విషయంపై కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు భారత రాష్ట్ర సమితి పార్టీ ఉద్యమ పార్టీ తెలంగాణ సాధించిన పార్టీ తెలంగాణ ప్రజల బాగోదు కోసం పని చేసే పార్టీ కొందరు అవకాశవాదులు పార్టీ మాడితే జరిగే నష్టం ఏమీ లేదని గత పది సంవత్సరాలు అధికారంలో ఉండి ఇప్పుడు కాంగ్రెస్ చేస్తున్న ప్రజా వ్యతిరేక పాలన పై ప్రజల తరఫున కొట్లాడాల్సింది పోయి అధికారం లేకుంటే బతకలేమిస్తుంది పరిస్థితుల్లో ఉండడం కేవలం అది వారి స్వప్రయోజనం తప్ప ప్రజల కోసం కాదన్నారు 70 సంవత్సరాల వయసులో కేసిఆర్ వారికి కాలు ఆపరేషన్ అయినప్పటికీ విశ్రాంతి లేకుండా రైతులు కోసం పోరాడుతున్నారన్నారు ఈ కష్టకాలంలో తెలంగాణ ప్రజల తరఫున పోరాడుతున్న కెసిఆర్ తో అందరు ఉండాల్సింది పోయి సప్రయోజనం కోసం పార్టీ మారడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు బిజెపితో పొత్తు ఒప్పందానికి వ్యతిరేకంగా ఉన్న కారణంగా కేసీఆర్ పై ఉన్న కోపంతో కవితని అరెస్టు చేసి జైల్లో వేసిన సందర్భం మనం చూస్తున్నాం ఏ తప్పు చేయని కవిత త్వరలోనే కడిగిన మతంలో బయటకు వస్తారన్నారు గత 2009 పదిలో కాంగ్రెస్ అధికారంలో ఉన్న సందర్భంలో చాలామంది టిఆర్ఎస్ నాయకులని ప్రలోభ పెట్టి కాంగ్రెస్లో చేర్చుకున్నారు ఆ సమయంలో కొద్దిమంది నాయకులతో వందలాది మంది కార్యకర్తలతో రెండు ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిచామని గుర్తు చేశారు ప్రజల మంచి కోసం పని చేయాలని తపన ఉంటే మనకు ప్రజలే అండగా ఉంటారు ఇలాంటి అవకాశవాద నాయకులకు పోతే మనకు ఏమి ఇబ్బంది లేదు ఇప్పటికి మనతో వేలాదిమంది కరుడుగట్టిన తెలంగాణ వాదులు నాయకులు కార్యకర్తలు ఉన్నారని రాబోయే ఎన్నికల్లో ఇప్పుడున్న నాయకులను సర్పంచ్ గా ఎంపిటిసి లుగా గెలిపించుకునె బాధ్యత నాదని అందరికీ భరోసాగా ఉంటానని తెలిపారు రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి పార్టీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ రెడ్డి గెలుపు కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయాలని కాంగ్రెస్ బిజెపి లేక ఉన్న ప్రజా వ్యతిరేకతతో రైతు వ్యతిరేక విధానాలతో అబద్ధపు మోసాలతో బీసీ బిడ్డలని కాండమ్ లు అమ్ముకొండని కాంగ్రెస్ కృప అహంకారం మాటలకు వ్యతిరేకంగా ప్రజలు ఉన్నారని వారికి బుద్ధి చెప్పే సమయం కాబట్టి తమందరు బాజిరెడ్డి గోవర్ధన్ రెడ్డి గెలుపు కోసం పనిచేయాలని వేడుకున్నారు భవిష్యత్తు బిఆర్ఎస్ దేనిని ప్రజలు ఇప్పటికే కాంగ్రెస్ కి ఓటు వేసి తప్పు చేశామని అనుకుంటున్నారని మనమందరం ప్రజల తరఫున పోరాడాలని కోరారు


# అసత్యపు ఆరోపణలు చేసిన ఎమ్మెల్యే పై పిర్యాదు.



కాగజ్ నగర్,ఏప్రిల్19,(వుదయం ప్రతినిధి) : కాంగ్రెస్ పార్టీ నాయకులు మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) సిర్పూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి రావి శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప పై అసత్యపు ఆరోపణలు చేసిన ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు పై కాగజ్ నగర్, ఈస్గం, సిర్పూర్, దహేగం, పెంచికల్ పెట్, బెజ్జుర్, కౌటాల, చింతలమానే పెల్లి పోలీస్ స్టేషన్ లో కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం రోజున ఆయా పోలీసు స్టేషన్ లో పిర్యాదు చేసారు.

## నేడు నియోజకవర్గ బీ ఆర్ఎస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశ విజయవంతం చేయండి

- పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్



వెల్దండ ఏప్రిల్ 19 వుద యం ప్రతినిధి) నేడు అమన్ గల్ పట్టణం లోని లక్మి గార్డెన్ లో నియోజక వర్గ బీ ఆర్ ఎస్ కార్య కర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వించనున్నట్లు ఈ సమావశాల్లో పార్లవెంట్ ఎన్నికల పై చర్చించ నున్నట్లు మాజీ %వీూూ% జైపాల్ యాదవ్ పేర్కొన్నారు శుక్ర వారం అమన్ గల్ లో ఏర్పాటు చేసిన విలే కర్ల సమావేశం లో మాట్లాడుతూ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షుడు గువ్వల బాలరాజ్, ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ రానున్నట్లు ఈ సమావేశానికి ఏడు మండలాల మరియు రెండు మున్సిపాలిటీలు నుండి మూడు వేల మంది కార్యకర్తలతో సమావేశం నిర్వహించనున్నట్లు, నియోజకవర్గంలోని ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు విద్యావంతుడు, ఈ ప్రాంతంలోని వేలాదిమంది పేద విద్యార్థులకు ఉద్యోగం సాధించేందుకు కృషిచేసిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గెలిపి ధ్యేయంగా ప్రతి కార్యకర్త సైనికుల పనిచేయాలని పిలుపునిచ్చారు ఈ సమావేశంలో నాయకులు రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి, ఎ డ్మాసత్యం రెడ్డి,, కొందూరు గోవర్ధన్,, విజయ గౌడ్, వెల్దండ ఎంపీటీసీలు గుత్తి వెంకటయ్య, రాములు, మాజీ ఉప సర్పంచ్ నిరంజన్, నిరంజన్, వెంకటయ్య గౌడ్, పార్టీ మండల యూత్ ప్రెసిడెంట్ జంగిలి యాదగిరి, భాస్కర్ రావు,, సింగిల్ విండో డైరెక్టర్ శేఖర్ ముదిరాజ్, మధుసూదన్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, తోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై పార్టీలో చేరికలు..

- ఖానాపురం నుండి కాంగ్రెస్లో చేరికలు...
- పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి....



అనంతగిరి,ఏప్రిల్ 19, (వుదయం ప్రతినిధి):కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీ నుండి నాయకులు తమ పార్టీలోకి చేరుతున్నారని పార్టీలోకి చెరిన వారికి ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా సముచితస్థానం కల్పిస్తామని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అన్నారు. గురువారం కోదాడ పట్టణంలోని పార్టీ కార్యాలయంలో సర్పంచుల ఫోరం మాజీ మండల అధ్యక్షులు జొన్నలగడ్డ శ్రీనివాసరావు, ఖానాపురం గ్రామ మాజీ సర్పంచ్ గింజుపల్లి రఘు, సీనియర్ నాయకులు కనగాల లక్ష్మయ్యను పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ... అనంతగిరి మండల వ్యాప్తంగా పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముసుకు శ్రీనివాస్ రెడ్డి, ఎంపీపీ చుండూరు వెంకటేశ్వర్లు, ఖానాపురం గ్రామ శాఖ అధ్యక్షులు కనగాల వీరయ్య, మర్రి సంతోష్, గాదె రామారావు, ఉయ్యాల వీరయ్య గౌడ్, గ్రామ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అధర్మం పై ధర్మమే గెలుస్తుంది

- చెవిరెడ్డి కి ఓటరు విలువ తెలియాల్సిన సమయమిది.
- రాజకీయ వ్యాపారులకు బుద్ధి చెబుతాం.
- టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని.





తిరుపతి జిల్లా, చంద్రగిరి, ఏప్రిల్ 19(వుదయం ప్రతినిధి): ఆలస్యం అవ్వొచ్చు కానీ, అధర్మం పై ఎప్పుడు ధర్మమే గెలుస్తుందని చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని అన్నారు. మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని' బాబు ఘూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం తిరుపతి రూరల్ మండలం, వేదాంతపురం పంచాయితీలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా టీడీపీ , జనసేన, బిజెపి నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. పులివర్తి నాని ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మినీ మేనిఫెస్టో లోని అంశాలపై అవగాహన కల్పించారు. రాష్ట్రంలో ప్రభుత్వం చేపడుతున్న అరాచక పాలన గురించి ప్రజలకు తెలియజేశారు. ప్రజాసేవ చేయటం కోసం రాజకీయాల్లోకి వచ్చానని చెప్పుకునే ఎమ్మెల్యే సంపూర్ణంగా స్వార్థం స్వలాభం కోసం ఉపయోగించుకున్నాడని ఆరోపించారు. ఆయన చేసేది రాజకీయ వ్యాపారమని తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి పరుస్తామని గత రెండు సార్లు గెలుపొందిన ఆయన ఈసారి బంగోలుకు మకాం మార్చాడని అన్నారు. దాదాపు 10 ఏళ్లలో చెప్పుకోదగిన ఒక్క అభివృద్ధి కార్యక్రమం చేపట్టలేదన్నారు. 4 పదవులు అడ్డం పెట్టుకొని 5వేల కోట్లు ప్రజాధనాన్ని, ప్రకృతి సంపదను దోచేశారని తీవ్ర స్థాయిలో విమర్శించారు. తనను నమ్ముకున్న క్యాడర్ ను కూడా పక్కన పెట్టేశాడని వెల్లడించారు. పార్టీలో సెకెండ్ లీడర్ లేకుండా అన్ని తానై ఏక చక్రాధిపత్యం సాగిస్తూ.. రాచరిక పాలనను గుర్తు చేస్తున్నాడని చెప్పారు. ఓటరు విలువ తెలియజేసే సమయం వచ్చిందని అన్నారు.చెవిరెడ్డి పాలనలో 10 ఏళ్లుగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని ఈసారి ఎన్నికల్లో ఖచ్చితంగా బుద్ధి చెబుతారని పులివర్తి నాని పేర్కొన్నారు. ఒక్క అవకాశం ఇస్తే రాష్ట్ర స్థాయిలో నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తారని చెప్పారు. ప్రతి ఒక్కరు సైకిల్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని పులివర్తి నాని కోరారు.

తెలుగుదేశం పార్టీ గెలిచిన వెంటనే వాలంటీర్లకు 10వేల రూపాయలు ఇవ్వడం జరుగుతుందని ఎవరు కూడా చెవిరెడ్డి మాటలు విని వాలంటీర్లు పదవికి రాజీనామా చేయవద్దని పులివర్తి నాని తెలిపారు.

## టీడీపీ అధికారంలోకి రావడం లాంఛనమే

- నియోజకవర్గ అభివృద్ధి "పులివర్తి నాని" భాద్యత.
- టీడీపీ,జనసేన ఉమ్మడి మేనిఫెస్టోకు అద్భుత ఆదరణ.
- టీడీపీ యువనేత "పులివర్తి వినీల్.



తిరుపతి జిల్లా, చంద్రగిరి,ఏప్రిల్ 19(వుదయం ప్రతినిధి): తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం లాంఛనమే నని చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని తనయుడు పులివర్తి వినీల్ స్పష్టం చేశారు. "మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని"" బాబూ ఘూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీ 'కార్యక్రమంలో భాగంగా శుక్రవారం శ్రీనివాసపురం పంచాయతీ, టెలిఫోన్ కాలనీలో పర్యటించారు. ఇంటింటికి తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా టీడీపీ, జనసేన , బిజెపి నాయకులు, కార్యకర్తలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే చంద్రగిరి నియోజకవర్గంలో ప్రతి పంచాయితీ, గ్రామాలలో సమస్యలు తీరుతాయని పులివర్తి వినీల్ అన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే నా తండ్రి పులివర్తి నాని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని తెలిపారు.

**నియోజకవర్గ అభివృద్ధి నా తండ్రి పులివర్తి నాని బాధ్యత.**

చంద్రగిరి లో తెలుగుదేశం పార్టీ గెలిచి దాదాపు 20ఏళ్లు అవుతుందని ఒక్క అవకాశం ఇస్తే పులివర్తి నాని అభివృద్ధికి అర్థం చెపుతానని పులివర్తి వినీల్ అన్నారు . డ్రైనేజీ, కాలువలు సమస్యలు, రోడ్లు సమస్యలు, తుఫాన్లకు కొట్టుకుపోయిన బ్రిడ్జిల నిర్మాణం, రైతాంగం సమస్యలు నియోజకవర్గన్ని పట్టి పీడిస్తున్నాయని, 10 ఏళ్లుగా పరిస్థితులు మరింత దారుణంగా తయారయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక్క అవకాశం ఇస్తే ప్రతి ఇంటి పెద్ద కొడుకులా నియోజకవర్గాన్ని అని విధాలా అభివృద్ధి పరుస్తారని వివరించారు.

**టీడీపీ,జనసేన ఉమ్మడి మేనిఫెస్టోకు అద్భుత ఆదరణ.**

టీడీపీ,జనసేన ఉమ్మడి మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాలను అద్భుతమైన ఆదరణ లభిస్తోందని పులివర్తి వినీల్ పేర్కొన్నారు. మినీ మేనిఫెస్టో ద్వారా ఒక్కో కుటుంబానికి ఏటా రూ. 1.22 లక్షలు ఆర్థికసాయం అందుతుందని ఆయన స్పష్టం చేశారు. అంతేకాదు అదనంగా 3 గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కలుగుతుందని చెప్పారు. రాష్ట్ర సంపద పెంచాలన్న, పేదలకు పంచాలన్నా తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని పులివర్తి వినీల్ స్పష్టం చేశారు. ఒక్క అవకాశం నా తండ్రి పులివర్తి నాని కి ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీటీడీ, జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎంపీ బి బి పాటిల్ ఎన్నిక చెల్లదంటూ హైకోర్టులో వేసిన పిటిషన్ డిస్మిస్



సంగారెడ్డి జిల్లా , (వుదయం ప్రతినిధి): ఏప్రిల్ 19: జహీరాబాద్ : గురువారం నిర్వహించిన విలేకరు సమావేశంలో వారు మాట్లాడుతూ 2019 లో జరిగిన ఎంపీ ఎన్నికల్లో జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్ ఎన్నిక చెల్లదంటూ, ఎంపీ బీబీ పాటిల్ ఎన్నికల కమిషన్‌కు సమర్పించిన అఫిడవిట్‌లో తనపై నమోదైన క్రిమినల్ కేసుల వివరాలను వెల్లడించలేదని, ఎన్నికల కమిషన్ నిబంధనలు పాటించనందున ఎన్నిక రద్దు చేయాలని అప్పుడు కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయిన ఎంపీ అభ్యర్థి మదన్ మోహన్‌రావు వేసిన కేసును హైకోర్టు తాజాగా కొట్టివేస్తూ ఉత్తర్వులు జరిచేసిందని బిజెపి నాయకులు మీడియాకు వెల్లడించారు. ఈ సందర్భంగా అడ్వకేట్ పాండురంగారెడ్డి మాట్లాడుతూ జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్‌పై కాంగ్రెస్ అభ్యర్థి ఆరోపించిన విధంగా ఎన్నికల కమిషన్‌కు సమర్పించిన అఫిడవిట్‌లో ఎలాంటి క్రిమినల్ కేసులు లేవని, ఫిర్యాదు దారుడైన మదన్ మోహన్ కోర్టుకు సమర్పించిన కాగితాలన్నియు అబద్ధమని కోర్టు నిర్ధారణకు వచ్చి కేసును డిస్మిస్ చేయడం జరిగిందని వెల్లడించారు. దేశాన్ని ప్రగతి పథంలో నడపడం కేవలం నరేంద్ర మోడీ నాయకత్వంలోని బీజేపీ ప్రభుత్వానికి సాధ్యమని భావించి బి బి పాటిల్ బిజెపి లో చేరడం జరిగిందని వారు తెలిపారు.

కాబట్టి వికసిత భారత్ ఆకాంక్షను సాకారం చేయడానికి, ప్రజా సంక్షేమం సాధ్యం చేసేందుకు బిజెపి అభ్యర్థిగా జహీరాబాద్ నుండి ఎంపీ గా పోటీ చేస్తున్న బి బి పాటిల్ కు మేమంతా అండగా ఉంటూ వారి విజయానికి కృషి చేస్తామనివారు ప్రకటించారు. మంచి ఎప్పటికైనా విజయం సాధిస్తుందని వారు పేర్కొన్నారు. ఈ ఈ సమావేశంలో బిజెపి నాయకులు పాండురంగ రెడ్డి, ఉమాకాంత్ పాటిల్, బసవరాజ్ పాటిల్, ఎస్ అరుణ్ కుమార్, విజయ్ మోహన్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, సుభాష్ రెడ్డి, శివాజీ పాటిల్, ఏక్ నాథ్ పాటిల్, సంతోష్ పాటిల్, మల్లప్ప, విజేందర్ రెడ్డి, రాజు స్వామి, దినేష్, తదితరులు పాల్గొన్నారు

## లొంగిపోయిన మావోయిస్టులకు నగదు రివార్డ్ అందించిన జిల్లా ఎస్ పి డా. శబరిష్ ఐ పి ఎస్






ములుగు, ఏప్రిల్ 19, వుదయం ప్రతినిధి: జనజీవన స్రవంతిలో కలవండి మీ ఉపాధి- సంరక్షణ- సంక్షేమం ప్రభుత్వ బాధ్యత కాలం చెల్లిన సిద్ధాంతాల కోసం అడవులలో పోరాడకండి – మీ అమూల్యమైన జీవితాన్ని మీ కుటుంబంతో కలిసి జీవించండి జిల్లా ఎస్ పి డా శబరిష్. పి ఐ పి ఎస్ మావోయిస్టు భావజాలానికి ఆకర్షితులై తొందరపాటుతనంతో మావోయిస్టు పార్టీలో చేరి కొద్దికాలంలోనే మావోయిస్ట్ భావజాలం సరికాదని ప్రభుత్వం ద్వారా మాత్రమే మంచి చేకూరుతుందని గ్రహించి మావోయిస్టు పార్టీ సిద్ధాంతాలు కాలం చెల్లిన సిద్ధాంతాలని ప్రస్తుత పరిస్థితులలో మావోయిస్టు పార్టీ ద్వారా ప్రజలకు మంచి చేకూరదని రాజ్యాంగం కల్పించిన హక్కులను వినియోగించుకుంటూ ప్రభుత్వం ద్వారా సంక్షేమ పథకాలు పొందుకొని తమ కుటుంబంతో కలిసి హాయిగా జీవించడానికి జిల్లా ఎస్పీ ముందు లొంగిపోయినట్లు తెలియచేసారు. జిల్లా ఎస్పీ గారు ప్రభుత్వ యంత్రాంగం కల్పించిన భరోసా తో లొంగిపోతున్నట్లు తెలియచేస్తూ క్రింది వాంగులాన్ని ఇవ్వడం జరిగినది ఈ విధంగా కాలం చెల్లిన సిద్ధాంతాలకు ఎవరు కూడా ఆకర్షితులు కావద్దని మావోయిస్టు పార్టీలో చాలా అవకతవకలు ఉన్నాయని ఎవరు వాళ్ళ సిద్ధాంతాలను విశ్వసించరాదని తెలియచేసారు". పుల్లూరు నాగరాజు ఏ జగత్ రాములు . వయసు : 25 % ప్రగాళ్లపల్లి వాజీడు ములుగు జిల్లా. నుప భీమా ఏసంజు మంగయ్య , వయసు 25 బూర్గుపాడు చర్ల భద్రాద్రి కొత్తగూడెం జిల్లా . నక్షన్ కమాండర్ 2 (మావోయిస్టు ) పార్టీ ముచకి దుల్లో ఏ సోనీ నుపా భీమా ఏ సంజు సిపిఐ (మావోయిస్ట్) జిల్లా ఎస్పీ మాట్లాడుతూ లొంగిపోయిన సిపిఐ (మావోయిస్ట్) పార్టీ వారి పునరావాసం మరియు సంక్షేమం కోసం ప్రభుత్వం ద్వారా అందించబడిన రివార్డ్ మొత్తాన్ని డీడీ ల రూపంలో మంజూరు చేయడం జరిగిందని కాలం చెల్లిన సిద్ధాంతాలతో అడవులలో పోరాడడం నిరుపయోగమని ప్రజల మధ్య ప్రజా వేదికల మధ్య ప్రజల కోసం పాటుపడాలని ఇకనైనా ప్రజలను అభివృద్ధి వైపు నడిపించడంలో ప్రభుత్వానికి తోడుగా నడవాలని ధైర్యంగా పోలీస్ ముందు లొంగిపోయి నాగరిక సమాజంలోకి ప్రభుత్వం ద్వారా లభించు రివార్డును అందుకొని తమ కుటుంబంతో హాయిగా జీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజేష్ తివారి కమాండంట్ 39 బెట్టాలియన్, ములుగు డి ఎస్ పి రవీందర్ పాల్గొన్నారు.

## స్ఫూర్తి డిగ్రీ కళాశాలలో ఘనంగా వీడ్కోల సమావేశం



నారాయణపేట జిల్లా ఏప్రిల్ 19( వుదయం ప్రతినిధి): స్ఫూర్తి డిగ్రీ కళాశాలలో తృతీయ సంవత్సరం చదువుచున్న విద్యార్థులకు శుక్రవారం ఘనంగా వీడ్కోల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ పద్మ మాట్లాడుతూ భవిష్యత్తులో ఉన్నత శికరాలకు చేరుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ సమావేశం కు మానేజ్మెంట్ మెంబెర్స్, కళాశాల అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## బండి సంజయ్ తరపున నామినేషన్ దాఖలు




కరీంనగర్, ఏప్రిల్19(వుదయం ప్రతినిధి): కరీంనగర్ పార్లమెంటు బిజెపి అభ్యర్థి బండి సంజయ్ తరపున బిజెపి నాయకుడు బండ రమణారెడ్డి శుక్రవారం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతికి ఒక సెట్ నామినేషన్ పత్రాలను అందజేశారు. కలెక్టర్ ఛాంబర్ లోని ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఆయన అందించారు. రమణారెడ్డి వెంట మాజీ ఎమ్మెల్యే బోడిగే శోభ, బిజెపి నాయకులు గంగాడి కృష్ణారెడ్డి, ప్రతాప రామకృష్ణ, డి శంకర్ పాల్గొన్నారు. పోలీస్ అధికారులు మూడంచెల భద్రత వ్యవస్థను కట్టుదిట్టంగా ఏర్పాటు చేశారు. టౌన్ ఏసిపి నరేందర్ నేతృత్వంలో బందోబస్తు నిర్వహిస్తున్నారు. జిల్లా కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మి కిరణ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, కరీంనగర్, హుజురాబాద్ ఆర్డీవోలు కే మహేశ్వర్, రమేష్ బాబు పలువురు అధికారులు పాల్గొన్నారు.

## నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి..

- కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసిన అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జువ్వాడి నర్సింగరావు



కోరుట్ల ఏప్రిల్ 19 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ జువ్వాడి భవన్ లో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం శుకరవారం నిర్వహించారు ఈసమావేశానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్ ధర్మపురి నియోజకవర్గ శాసనసభ్యులు జగిత్యాల జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ విచ్చేసి మాట్లాడుతూ ఈనెల 22న కాంగ్రెస్ పార్టీ నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థిగా తాటిపర్తి జీవన్ రెడ్డి నామినేషన్ సందర్భంగా కోరుట్ల నియోజకవర్గ నుండి భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు గత పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ ప్రజలకు ఏం చేసిందని ప్రజల వద్దకు ఓట్లు అడగడానికి వస్తుందో గ్రామాల్లో నాయకులు కార్యకర్తలు నిలదీయాలని కోరారు గత రెండు రోజుల క్రితం కోరుట్ల నియోజకవర్గానికి చెందిన భారతీయ జనతా పార్టీ భారత రాష్ట్ర సమితి పార్టీకి చెందిన పలువురు ముఖ్య నేతలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా వారి చేరికను చూసిన మాజీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా నాయకులతో మాట్లాడడం ఎందుకు వస్తున్నారు గత పది సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు ఏ ఒక్క నాయకుని కూడా పట్టించుకోని కేసీఆర్ రేవంత్ రెడ్డికి ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి నాయకులను కార్యకర్తలను కలుస్తూ మాట్లాడుతున్నారన్నారు భారతీయ జనతా పార్టీ అభ్యర్థి ధర్మపురి అరవింద్ గత పది సంవత్సరాలు కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ కోరుట్ల నియోజకవర్గానికి జగిత్యాల జిల్లాకు ఎన్ని నిధులు తీసుకువచ్చారో చెప్పాలని కోరారు ప్రజల యోగక్షేమాలు పట్టించుకోని నాయకులు ఇప్పుడు ఓట్లు అడగడానికి వస్తున్నారని వారిని ప్రశ్నించాలని కోరారు అనంతరం జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ ఈనెల 22న జరగబోయే జీవన్ రెడ్డి నామినేషన్ కు కోరుట్ల నియోజకవర్గం నుండి అధిక సంఖ్యలో విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు నిజామాబాద్ పార్లమెంట్ సెగ్మెంట్లో కోరుట్ల నియోజకవర్గంలో అత్యధిక మెజార్టీ తీసుకువచ్చే విధంగా కార్యకర్తలు నాయకులు కృషి చేయాలని కోరారు ఈకార్యక్రమంలో ప్రభుత్వం ధర్మపురి ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్ తోపాటు కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు కొమిరెడ్డి కరంచంద్ కాటిపల్లి శ్రీనివాస్ రెడ్డి కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మచ్చ కవిత పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు నయీం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ అల్లూరి మహేందర్ రెడ్డి యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు ఎలేటి మహిపాల్ రెడ్డి కౌన్సిలర్లు ఏంబేరి నాగభూషణం అన్వర్ నాయకులు పుప్పాల ప్రభాకర్ ఎలిశెట్టి భూమారెడ్డి ఏంబేరి సత్యనారాయణ పట్టణ కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు రిజ్వాన్ పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షురాలు సోగ్రాభి హమీద్ చిట్యాల లక్ష్మీనారాయణ నజ్జు దివాకర్ మ్యాకల నర్సయ్య రజి కటుకం చంద్రశేఖర్ తునికి సాయి వీరబత్తిని దశరథం ఆఇండ్ల గణేష్ కర్ణకర్ సందీప్ రియాజ్ కాంగ్రెస్ పార్టీ వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఉద్యోగ సమయంలో చేసిన సేవలే గుర్తింపు తెస్తాయి



కుకునూర్ పల్లి/కొండపాక 19ఏప్రిల్ (వుదయం ప్రతినిధి): ఉద్యమ సమయంలో అంకితభావంతో చేసిన సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కూర రఘోత్తం రెడ్డి అన్నారు. కొండపాక మండలం తిమ్మారెడ్డిపల్లి ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఆఫీసు సబార్డినేట్ బాలపోచయ్య ఉద్యోగ విరమణ అభినందన కార్యక్రమం శుక్రవారం పాఠశాలలో నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్సీ మాట్లాడుతూ ఉద్యోగ విరమణ అనేది సహజమని ఉద్యోగికి విరమణ తప్పదని కానీ ఉద్యోగంలో ఉన్న సమయంలో చేసిన పనులు సేవలు ఎప్పటికీ గుర్తింపు తెస్తాయన్నారు. బాల పోచయ్య దంపతులను ఎమ్మెల్సీ సత్కరించారు. కార్యక్రమంలో ఎంఈఓ శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఇంద్రసేనారెడ్డి, రామస్వామి, శ్రీనివాస్ రెడ్డి, రఘు రాములు, ఆయ పాఠశాలల ఉపాధ్యాయులు, పదవి విరమణ పొందిన బాల పోచయ్య బంధువులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ బిజెపి పార్టీలకు గుణపాఠం తప్పదు

కుకునూర్ పల్లి/కొండపాక ఏప్రిల్ 19(వుదయం ప్రతినిధి): పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ బిజెపి పార్టీలకు గుణపాఠం తప్పదని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతుల నరేందర్ కాంగ్రెస్ పార్టీ కొండపాక మండల అధ్యక్షుడు వాసరి లింగారావు అన్నారు. శుక్రవారం కొండపాక మండలం వెలికట్ట క్రాస్ రోడ్ వద్ద విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ఆరు గ్యారంటీ పథకాలు పేద బడుగు బలహీన వర్గాల వారికి అండగా నిలుస్తున్నాయన్నారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో విసుగు చెందిన తెలంగాణ ప్రజలు తగిన గుణపాఠం చెప్పారన్నారు. కేంద్రంలో బిజెపి పాలనలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని నిరుద్యోగ సమస్య తీర్చ లేదన్నారు. ఈ రెండు పార్టీలకు పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న పథకాలకు ప్రజలు ఆకర్షితులై ఉన్నారన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో సైతం కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీ సాధించి తీరుతుందన్నారు. మెదక్ నియోజకవర్గ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు నామినేషన్ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి పాల్గొనే కార్యక్రమానికి భారీ ఎత్తున తరలిరావాలని కార్యకర్తలను కోరారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు ఏర్పుల మల్లేశం,మల్లికార్జున్, వెంకటరమణ, శ్రీకాంత్ గౌడ్, వెంకటేశం, వెంకట్ గౌడ్, అఖిల్ తదితరులున్నారు.

## జన జాతర బహిరంగ సభకు భారీగా తరలిన కాంగ్రెస్ శ్రేణులు





ఖానాపురం ఏప్రిల్ 19 వుదయం ప్రతినిధి: మహబూబాబాద్ పార్లమెంటరీ అభ్యర్థి పోరిక బలరాంనాయక్ నామినేషన్ అనంతరం కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసిన జనజాతర బహిరంగ సభకు మండలంలోని 20 గ్రామ పంచాయతీల పరిధి నుండి భారీగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తరలి వెళ్ళినట్లు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు శాఖమూరి హరిబాబు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల జగన్మోహన్ రెడ్డి తెలిపారు. బుధరావుపేట గ్రామంలోని గ్రామ మహిళ అధ్యక్షురాలు పోలకం ప్రమీల, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు చెడిపాక ఉపేందర్ ఆధ్వర్యంలో భారీగా మహిళలు జన జాతర బహిరంగ సభకు తరలి వెళ్లారు. జన జాతర బహిరంగ సభకు మండలంలో 20 గ్రామ పంచాయతీల పరిధిలోని సుమారుగా 4వేలకు పైచిలుకు మంది జన జాతర బహిరంగ సభకు వివిధ వాహనాల ద్వారా సభకు తరలి వెళ్లినట్లు మండల పార్టీ అధ్యక్షుడు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తెలిపారు.

# బాజిరెడ్డి గోవర్ధన్ రెడ్డి నామినేషన్ లో పాల్గొన్న ఎమ్మెల్యే సంజయ్



జగిత్యాల ఏప్రిల్ 19 (వుదయం ప్రతినిధి) నిజామాబాద్ భారత రాష్ట్ర సమితి పార్టీ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ రెడ్డి శుక్రవారం నామినేషన్ దాఖలు చేయగా నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ నిజామాబాద్ భారత రాష్ట్ర సమితి పార్టీ జిల్లా అధ్యక్షులు జీవన్ రెడ్డి బోధన్ మాజీ ఎమ్మెల్యే షకిల్ ఆమెర్ సతీమణి అమేశా సుల్తానా పాల్గొన్నారు

# పీఎంఆర్ గ్రాండ్ హెూటల్ కిచెన్ సీజ్

**- పిఎంఆర్ గ్రాండ్ హెూటల్ లో ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ తనిఖీలు**

జగిత్యాల ఏప్రిల్ 19 (వుదయం ప్రతినిధి) నాణ్యమైన ఆహారాన్ని అందించే హెూటల్ గా యాజమాన్యం ప్రచారం నిర్వహించుకుంటున్న పిఎంఆర్ గ్రాండ్ హెూటల్ లో శుక్రవారం ఫుడ్ ఇన్స్పెక్టర్ ఆకస్మిక తనిఖీలు చర్చనీయాంశంగా మారాయి జగిత్యాల పట్టణంలోని రాజీవ్ గాంధీ బై పాస్ రోడ్డు లో గల పిఎంఆర్ గ్రాండ్ హెూటల్ లో ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ అనూష ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు ఈ తనిఖీల్లో స్టోర్ రూం లో పురుగుల బియ్యం నువ్వులు పప్పులు సామాగ్రి వాడుతున్నట్లు గుర్తించారు కాల పరిమితి మిగిసిన ఆహర పదార్థాలు వాడుతున్నట్లు కూడా తనిఖీల్లో బయట పడ్డాయి తనిఖీ చేసి స్టోర్ రూమ్ కిచెన్ ను జగిత్యాల ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ అనూష సీజ్ చేశారు అయితే దైవదర్శనంకు వచ్చే భక్తులకు దూర ప్రాంత పర్యాటకులకు ఈ విడిది హెూటల్ సౌకర్యంగా ఉంది అయితే అతి పెద్ద విడిది హెూటల్ కిచెన్ లో




కాల పరిమితి ముగిసిన ఆహార పదార్థాలు లభ్యం కావడం స్థానికులను విస్మయపరుస్తుంది

# ఓటు మీ హక్కు - మేమున్నాం - ధైర్యంగా ఓటెయ్యండి - జిల్లా ఎస్ పి డా శబరిష్ ఐ పి ఎస్

**- ప్రజల్లో ఎన్నికల పట్ల విశ్వాసం కలిగేలా జిల్లా పోలీస్ సి ఆర్ పి ఎఫ్, బాలగాలచే ఫ్లాగ్ మార్చ్ నిర్వహణ.**






ములుగు, ఏప్రిల్ 19 వుదయం ప్రతినిధి: మావోయిస్టు ప్రభావిత ప్రాంతమైన - ములుగు జిల్లాలో ప్రజలను ఓటు వేయమని ప్రోత్సహించేందుకు వారిలో నమ్మకం కలిగేలా ములుగు జిల్లా పోలీస్,సి ఆర్ పి ఎఫ్ భద్రతా బలగాలు సంయుక్తంగా జిల్లా ఎస్పీ, డి ఎస్ పి ఆధ్వర్యంలో ఫ్లాగ్‌మార్చ్‌ను నిర్వహించారు.

జిల్లా ఎస్ పి మాట్లాడుతూ రానున్న పార్లిమెంట్ ఎన్నికల సందర్భంగా ప్రజల్లో చైతన్యం నింపేందుకు, ఓటు వేయడానికి వారిని ప్రోత్సహించేందుకు జిల్లా పోలీసులు, సి ఆర్ పి ఎఫ్. బలగాలచే ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించామని మావోయిస్టులు లేదా ఇతర అసాంఘిక శక్తులు ప్రజలను పోలింగ్ ప్రక్రియలో పాల్గొనకుండా పౌరులను నిరుత్సాహపరచే అవకాశం ఉన్నందున ఎన్నికల సమయంలో తిరుగుబాటు కార్యకలాపాలు పెరుగకుండా ఫ్లాగ్ మార్చ్ ను నిర్వహించామని,అయితే, ప్రజల్లో విశ్వాసం నింపేందుకు సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ ( సి ఆర్ పి ఎఫ్ ) మరియు జిల్లా పోలీసులు ఈ ప్రాంతం అంతటా ఫ్లాగ్ మార్చ్ నిర్వహించినట్టు “జిల్లా పోలీస్, సిఆర్పిఎఫ్ బలగాలు మరియు పౌరులు ఒకరినొకరు చూస్తారని ఇది ఎన్నిక ప్రక్రియ పట్ల విశ్వాసం నైతికతను పెంచుతుందిని అందుకే ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్నట్టు తెలియచేసారు.

# “ బలరాం నాయక్ గెలుపును కోరుతూ కొత్తగూడ మండల’లోని గుంజేడు ముసలమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు



ములుగు, ఏప్రిల్ 19, వుదయం ప్రతినిధి: నిర్వహించి మానుకోట జన జాతరకు బయలుదేరిన కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా నాయకులు బాదం ప్రవీణ్ ఈ సందర్భంగా బాదం ప్రవీణ్ మాట్లాడుతూ తెలంగాణలో 17 పార్లమెంటు స్థానాలకు 17 పార్లమెంటు సీట్లు కాంగ్రెస్ పార్టీ గెలువ పోతుందని కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలతో ప్రజలలో చైతన్యం వచ్చిందని తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ రుణం తీర్చుకోవాలంటే బలరాం నాయక్ ని అత్యధిక మెజార్టీతో ఎంపీగా గెలిపించి రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయటంలో కాంగ్రెస్ కార్యకర్తలు కంకణ బద్ధులై పనిచేయాలని ఈ సందర్భంగా ప్రవీణ్ కోరారు ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ ములుగు మండల అధ్యక్షులు కుక్కల నాగరాజు యూత్ కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ అధ్యక్షులు బండి మధు కాంగ్రెస్ పార్టీ ములుగు పట్టణ ప్రధాన కార్యదర్శి కొగిల రాంబాబు పొట్లాపూర్ యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు రాకేష్ రెడ్డి యూత్ కాంగ్రెస్ జాయింట్ సెక్రెటరీ ఉల్లేరావు తదితరులు పాల్గొన్నారు.

# భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలి

కాగజ్ నగర్,ఏప్రిల్19,(వుదయం ప్రతినిధి): ఈ నెల 23 మంగళవారం రోజున కాగజ్ నగర్ పట్టణంలో భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న హనుమాన్ జయంతి,ర్యాలీ సందర్భంగా విచ్చేస్తున్నా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలని కాగజ్ నగర్ మున్సిపల్ చైర్పర్సన్ షాహిన్ సుల్తానా మున్సిపల్ అధికారులు కు శుక్రవారం రోజున ఆదేశాలు జారీచేశారు. శానీటేషన్,తాగునీటి సౌకర్యం,వీది దీపాలు ఎర్పాటు చెయ్యాలని సూచించారు. హనుమాన్ జయంతి కి కాగజ్ నగర్ పురపాలక కౌన్సిల్ సభ్యులు భజరంగ్ దళ్ సభ్యులకు అందుబాటులో ఉంటారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ దస్తగిరి, వైస్ చైర్మన్ రాజేందర్, కౌన్సిల్ సభ్యులు బంక శివ,జై చందర్ ,వనమాల రాము, వసీం , భజరంగ్ దళ్ సభ్యులు శివ గౌడ్, లెక్కల మురళి తదితరులు పాల్గొన్నారు.

# గంగమాత పూజలో జువ్వాడి కృష్ణారావు



కోరుట్ల ఏప్రిల్ 19 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మండలం యూసుఫ్ నగర్ గ్రామంలో శుక్రవారం నిర్వహించిన గంగమాత పూజలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు పాల్గొని అమ్మవారికి పూజలు నిర్వహించారు గ్రామంలోని గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో కృష్ణారావు తో పాటు కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం ఎంపీటీసీ సభ్యులు గుగ్గిళ్ళ ప్రియాంక సురేష్ గౌడ్ మాజీ సర్పంచులు పల్లి తుక్కయ్య గుగ్గిళ్ళ తుకారం గౌడ్ లింబాద్రి గంగపుత్ర సంఘం సభ్యులు భక్తులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# అన్నదాన కార్యక్రమం మరియు పార్టీకి పిలుపు



కుకునూర్ పల్లి 19ఏప్రిల్ (వుదయం ప్రతినిధి): ఈ రోజు కుకునూరు పల్లి మండలంలోని మెదినీపూర్ గ్రామంలో పెద్దమ్మ తల్లీ బోనాల కార్యక్రమం లోమీ మండల పార్టీ అధ్యక్షుడు విరుపాక శ్రీనివాస్ రెడ్డి అన్నదాన కార్యక్రమం జరిపి అనంతరం రేపు ఉదయం 10 గంటలకు మెదక్ లో మన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మదన్న గారు నామినేషన్ వేస్తున్నాడు దీనికి ముఖ్యఅతిథిగా మన ప్రియతమ నాయకుడు తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారు వస్తున్నారు కాబట్టి కార్యకర్తలు అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుచున్నాము రేపు ఉదయం 8 గంటలకి అందరూ మన ప్రియతమ నాయకుడు నర్సారెడ్డి ఆధ్వర్యంలో బయలుదేరాలి అని పిలుపునిచ్చాడు

# భువనగిరి లోక్సభ స్వతంత్ర అభ్యర్థిగా మెగావత్ చందు నామినేషన్



మర్రిగూడ, ఏప్రిల్ 19, (వుదయం ప్రతినిధి): భువనగిరి లోక్సభ స్వతంత్ర అభ్యర్థిగా మర్రిగూడ మండలం అజిలాపురం గ్రామానికి చెందిన మెగావత్ చందు నాయక్ శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ హనుమాన్ జిండగేకు నామినేషన్ పత్రాలను అందజేసిన ఆయన, తనను పార్లమెంటుకు పంపిస్తే ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.

# రాయపట్నం చెక్ పోస్ట్ వద్ద వాహనాలను తనిఖీ

**- 2లక్షల రూ నగదు సీజ్ చేసిన డీఎస్పీ రాఘుచందర్**



ధర్మపురి ఏప్రిల్ 19(వుదయం విలేకరి): మండలంలోని రాయపట్నం వద్ద గల అంతర్ జిల్లా చెక్ పోస్ట్ వద్ద డీఎస్పీ రఘుచందర్ ఆధ్వర్యంలో సిఐ రాం నరసింహా రెడ్డి,ఎస్సై ఉదయ్ కుమార్, పోలీస్ సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీ చేస్తుండగా ఎలాంటి సరైన ధ్రువపత్రాలు లేకుండా ఒక వ్యక్తి తీసుకెళ్తున్న 2లక్షల రూ నగదును సీజ్ చేసి సంబంధిత అధికారులకు అప్పగించడం జరిగినట్లు డీఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ రానున్న ఎన్నికల దృష్ట్యా వాహనాల్లో ఎవరైనా డబ్బు, బంగారు ఆభరణాలతో వచ్చినా వాటికి సంబంధించిన ధృవ పత్రాలను దగ్గర ఉంచుకో వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ సన్నాహాక సమావేశాన్ని విజయవంతం చేయాలి

**- బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకటనరసయ్య.**



ఖానాపురం ఏప్రిల్ 19 వుదయం ప్రతినిధి: మండల కేంద్రంలోని రెడ్డి పెద్ద రంగారెడ్డి గార్డెన్ లోని నేడు శనివారం ఉదయం బిఆర్ఎస్ పార్టీ ఏర్పాటు చేసిన సన్నాహాక సమావేశాన్ని విజయవంతం చేయాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకటనరసయ్య ప్రజా ప్రతినిధులకు మండల గ్రామ నాయకులకు పార్టీ శ్రేణులకు అభిమానులకు కార్యకర్తలకు అనుబంధ సంఘాలకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు శనివారం ఉదయం 9 గంటలకు మండల కేంద్రంలోని రెడ్డి పెద్ద రంగారెడ్డి గార్డెన్స్ లో మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి ఎన్నికల ప్రచారంలో భాగంగా పార్లమెంట్ అభ్యర్థి మాలోత్ కవిత గెలుపే లక్ష్యంగా నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో నిర్వహించే బిఆర్ఎస్ పార్టీ సన్నాహాక సమావేశానికి పార్టీ శ్రేణులందరూ సకాలంలో హాజరుకావాలని ఆయన తెలిపారు.

# పాత్రికేయుడిపై అసభ్య పదజాలం ఉపయోగించిన వ్యక్తి పై కేసు నమోదు

**- అధికార పార్టీ కౌన్సిలర్ భర్త,**

**- సోషల్ మీడియా గ్రూప్ అడ్మిన్ ఎర్రబెల్లి రాజేష్ పై కేసు నమోదు చేసిన పోలీసులు**




రామకృష్ణాపూర్, ఏప్రిల్ 19, (వుదయం ప్రతినిధి): రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం రోజు రామకృష్ణాపూర్ యువత జనం కోసం సోషల్ మీడియా గ్రూప్ లో అడ్మిన్, అధికార పార్టీ 22వ వార్డు కౌన్సిలర్ భర్త ఎర్రబెల్లి రాజేష్ అనే వ్యక్తి అసభ్యకరమైన పోస్టులు పెట్టి పాత్రికేయులను ఇబ్బందికి గురి చేసినటువంటి రాజేష్ పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు. చట్టం దినపత్రిక విలేఖరి దండు సదానందం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.రానున్న లోకసభ ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీల వారు పోలీస్ వారికి సహకరించాలని,ఎన్నికల సంఘం యొక్క నియమ నిబంధనలు పాటించి శాంతి పూర్వక వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చూడాలని,అనవసరంగా సోషల్ మీడియాలో అభ్యంతరకర పోస్టులు పెట్టి , వ్యక్తుల మధ్యల,రాజకీయ పార్టీల మధ్య గొడవలు పెట్టే వారి పైన కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# కరీంనగర్ వ్యాప్తంగా వేరు వేరు ఘటనల్లో సరైన ఆధారాలు లేని నగదు పట్టివేత



కరీంనగర్, ఏప్రిల్19(వుదయం ప్రతినిధి): పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా, ఎన్నికల కోడ్ వెలువడినందున అక్రమ డబ్బు, మద్యం సరఫరా అరికట్టేందుకు కరీంనగర్ లోని పలుచోట్ల నిర్వహించిన వాహన తనిఖీల్లో సరైన ఆధారాలులేని 15,81,900 రూపాయలను పట్టుకుని స్వాధీన పరుచుకున్నామని కరీంనగర్ పోలీసు కమిషనరేట్ అధికారులు తెలిపారు. కరీంనగర్ వన్ టౌన్ పరిధిలోని రాజీవ్ చౌక్ వద్ద కరీంనగర్ దుర్గమ్మగడ్డకు చెందిన జనగం సుమన్ కళ్యాణ్, తండ్రి లింగయ్య నుండి 7,00, 000 రూపాయలు, కరీంనగర్ టూ టౌన్ పరిధిలోని గీతాభవన్ చౌరస్తా వద్ద మానకొండూర్ కి చెందిన నెల్లి భాస్కర్ నుండి 1,11,900 రూపాయలు, ఐబీ చౌరస్తా వద్ద, కరీంనగర్ కోతిరాంపూర్ కు చెందిన కొల ప్రదీప్ కుమార్, తండ్రి: సత్యనారాయణ వద్ద నుండి 6,81,900. రూపాయలు, కరీంనగర్ త్రీ టౌన్ పరిధిలోని నిర్వహించిన తనిఖీల్లో కట్టారాంపూర్ కి చెందిన గాండ్ల సురేష్ తండ్రి అంత స్వామి నుండి 2,00,000 రూపాయలను స్వాధీన పరుచుకుని తదుపరి ప్రక్రియకు సంబంధిత అధికారుల వద్దకు పంపించామని సంబంధిత పోలీస్ స్టేషన్ల ఇన్స్పెక్టర్లు జె సరిలాల్, విజయ్ కుమార్, జాన్ రెడ్డి లు తెలిపారు.

# వుదయం వార్తతో కదిలిన యంత్రాంగం

- రోడ్ల ఆక్రమిస్తే ఊరుకునేది లేదు
- కమిషనర్ నరేష్ రెడ్డి



మహబూబాబాద్ జిల్లా డోర్నకల్, (వుదయం ప్రతినిధి): డోర్నకల్ మున్సిపాలిటీ రోడ్లు ఆక్రమించి తోపుదు బండ్లు చిరు వ్యాపారులు పాదాచారులకు, వాహన చోదకులకు ఇబ్బందులు కలిగిస్తున్నారని గురువారం వుదయం దినపత్రికలో ఇలా ఐతే వెళ్లేదెలా..! ప్రత్యేక శీర్షికకు ప్రచురితమైన విషయం పాఠకులకు విధితమే. దీంతో శుక్రవారం మున్సిపల్ అధికారులు చర్యలకు ఉపక్రమిస్తున్నట్లు తెలిపారు. క్షేత్రస్థాయిలో సిబ్బంది పరిశీలించి తోపుడు పండ్లు,కూరగాయ వ్యాపారాలకు రోడ్లను క్లియర్ చేయాలని సూచించారు. లేనియెడల తామే తొలగిస్తామని హెచ్చరించారు. ఇదిలా ఉంటే అధికారుల హెచ్చరికలు నామ మాత్రమేనా? లేక నిజంగానే తొలగిస్తారా..! అని ప్రజలు చర్చించుకోవడం జరిగింది

# తల్లిదండ్రుల జ్ఞాపకార్థంగా చలివేంద్రం ఏర్పాటు

**- రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన కుమారుడు రాజు**



మహబూబాబాద్ జిల్లా / వుదయం ప్రతినిధి:డోర్నకల్ మండలం చిలుకోడు గ్రామంలో రామనబోయినా రాజు చలివేంద్ర ఏర్పాటు చేశారు.. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ, మా అమ్మ నాన్న, దివంగత వెంకన్న ప్రమీల, గుర్తుగా గ్రామంలో అనేక సహాయాలు చేశానని, మండుతున్న ఎండలకు గ్రామంలో దాహం తీర్చడం కోసం మూడు ప్రధాన రహదారి నడిబొడ్డున చలివేంద్రం ఏర్పాటు చేశానని 24 గంటలు మంచి నీళ్లు అందుబాటులో ఉంటాయని తెలిపారు చలివేంద్రం ప్రారంభానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి పేరు పేరు ధన్యవాదాలు తెలిపారు, ఈ కార్యక్రమంలో, కళ్లెపు సతీష్ కుమార్ గౌడ్,బాధరబోయిన నాగన్న, దేశని ఉపేందర్, సమ్మెట వెంకన్న,మంద వెంకన్న, పంగ నాగేష్,అప్పాల పుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు..

# సినిమా



## శర్వానంద్, కృతీ శెట్టి కొత్త సినిమా టీజర్ విడుదల


శర్వానంద్, కృతీ శెట్టి జంటగా శ్రీరామ్ ఆదిత్య దర్శకత్వంలో టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్న చిత్రానికి 'మనమే'. శర్వానంద్ 35వ సినిమాగా విడుదలకు సిద్ధంగా ఉంది. లండన్ నేపథ్యంలో, కొత్తతరం ప్రేమకథతో ఈ చిత్రం తెరకెక్కుతుంది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై వస్తున్న ఈ చిత్రంలో బాలనటుడు విక్రమ్ ఆదిత్య కీలక పాత్ర పోషిస్తున్నాడు. తాజాగా విడుదలైన టీజర్ ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. శర్వానంద్, కృతీ శెట్టి ఈ చత్రంలో భార్యాభర్తలుగా నటించినట్లు తెలుస్తోంది. వారిద్దరి కుమారుడిగా విక్రమ్ ఆదిత్య ఉన్నాడు. టీజీర్‌లో చాలా ముద్దుగా కనిపిస్తున్న ఆ బాబుకు ఎవరైనా ఫిదా కావాల్సిందే. శమంతకమణి, దేవదాస్,భలే మంచి రోజు వంటి చిత్రాలను డైరెక్ట్ చేసిన శ్రీరామ్ ఆదిత్య 'మనమే' చిత్రంతో ఈ సమ్మర్‌లో ప్రేక్షకుల ముందుకు రానున్నాడు. మనమే చిత్రం తర్వాత శర్వానంద్ మరో రెండు చిత్రాలను లైన్‌లో పెట్టారు. అభిలాష్ కంకర దర్శకత్వంలో మాళవికా నాయర్ హీరోయిన్‌గా తన 36వ సినిమాగా రానుంది. రామ్ అబ్బరాజు దర్శకత్వంలో ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్, అడ్వెంచర్స్ ఇంటర్నేషనల్ పతాకాలపై అనిల్ సుంకర, రామబ్రహ్మం సుంకర నుంచి 37వ సినిమాను తెరకెక్కిస్తున్నారు. ఇలా వరుస సినిమాలతో శర్వా బిజీగా ఉన్నారు.



## కృష్ణ ఫ్రమ్ బృందావనంతో ఆది సాయికుమార్

ఆది సాయి కుమార్ హీరోగా వీరభద్రమ్ చౌదరి దర్శకత్వంలో 'కృష్ణ ఫ్రమ్ బృందావనం' టైటిల్‌తో ఓ సినిమా తెరకెక్కుతోంది. లక్ష్మీ ప్రసన్న ప్రొడక్షన్స్ బ్యానర్‌పై తూము నరసింహా, జామి శ్రీనివాసరావు సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. గురువారం ఈ చిత్ర ప్రారంభకార్యక్రమాన్ని నిర్వహించారు. దిల్ రాజు, అనిల్ రావిపూడి, సాయి కుమార్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముహూర్తపు షాట్‌కు దిల్ రాజు క్లాప్ కొట్టగా.. ఫస్ట్ షాట్‌కు అనిల్ రావిపూడి గౌరవ దర్శకత్వం వహించారు. స్క్రిప్ట్ అందజేస్తూ సాయి కుమార్ కెమెరా స్విచ్ ఆన్ చేశారు. 'ఇన్ని రోజులకు మంచి కథ, స్క్రిప్ట్ దొరికింది. కుటుంబమంతా కలిసి చూసి నవ్వుకునే మంచి ఎంటర్‌టైన్‌మెంట్ చిత్రమిది. జూన్ నుంచి షూటింగ్ స్టార్ట్ చేయబోతున్నాం. త్వరలోనే ఈ సినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలను వెల్లడిస్తామ'ని ఆది సాయికుమార్ తెలిపారు.





## దేవరను బీట్ చేసిన గేమ్ ఛేంజర్


ఆర్ఆర్ఆర్ సినిమాతో గ్లోబల్ బాక్సాఫీస్‌ను షేక్ చేశారు టాలీవుడ్ స్టార్ హీరోలు రాంచరణ్, జూనియర్ ఎన్టీఆర్. ఈ ఇద్దరూ ప్రస్తుతం పాన్ ఇండియా ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారని తెలిసిందే. రాంచరణ్ నటిస్తున్న చిత్రం గేమ్ ఛేంజర్. మరోవైపు ఎన్టీఆర్ నటిస్తోన్న ప్రాజెక్ట్ దేవర. ఈ సినిమాల థియాట్రికల్ రైట్స్‌కు సంబంధించిన వార్త ఒకటి ఇప్పుడు ఫిలింనగర్ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. అల్లు అర్జున్ పుష్ప 2 నార్తిండియన్ థియాట్రికల్ రైట్స్ విషయంలో ఆల్‌టైమ్ రికార్డును నమోదు చేసిందని తెలిసిందే. ఇక ప్రభాస్ నటిస్తోన్న కల్కి 2898 ఏడీ హిందీ హక్కులు కూడా భారీ మొత్తంలో రూ.100 కోట్లకు అమ్ముడుపోయాయి. ఇక ఇప్పుడు రాంచరణ్ టైటిల్ రోల్ పోషిస్తోన్న గేమ్ ఛేంజర్ వార్తల్లో నిలిచింది. హిందీ థియాట్రికల్ రైట్స్ లో జూనియర్ ఎన్టీఆర్ దేవరను బీట్ చేసిందన్న వార్త బీటౌన్‌లో హల్ చల్ చేస్తోంది. తాజా టాక్ ప్రకారం గేమ్‌ఛేంజర్ హిందీ థియాట్రికల్ రైట్స్ ద్వారా రూ.75 కోట్లు రాబట్టడంతో.. ఈ ఫిగర్ దేవర రైట్స్‌ను (రూ.50 కోట్లు) ను దాటిపోయింది. కాగా %===% ద్వారా నార్త్ ఇండియన్ ప్రేక్షకులలో సూపర్ క్రేజ్ సంపాదించిన రామ్ చరణ్, ఎన్టీఆర్.. మరి హిందీ బెల్ట్‌లో గేమ్ ఛేంజర్, దేవర సినిమాల విషయంలో ఎలాంటి పోటీ చూపిస్తారో చూడాలంటున్నారు సినీ జనాలు. పై నాలుగు సినిమాల హక్కులను పాపులర్ డిస్ట్రిబ్యూటర్, నిర్మాత అనిల్ తడని సొంతం చేసుకోవడం విశేషం. శంకర్ దర్శకత్వంలో పొలిటికల్ థ్రిల్లర్ జోనర్‌లో తెరకెక్కుతున్న గేమ్ ఛేంజర్ మూవీలో బాలీవుడ్ బ్యూటీ కియారా అద్వానీ ఫీమేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. కొరటాల శివ దర్శకత్వం వహిస్తున్న దేవరలో బాలీవుడ్ భామ జాన్వీకపూర్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. జాన్వీకపూర్‌కు ఇది టాలీవుడ్ డెబ్యూ ప్రాజెక్ట్ కావడం విశేషం.

## కార్తికేయ 'భజే వాయు వేగం' టీజర్ టైం ఫిక్స్



ఆర్ ఎక్స్ 100 ఫేమ్ కార్తికేయ నటిస్తున్న తాజా చిత్రం 'భజే వాయు వేగం' యూవీ క్రియేషన్స్‌లో వస్తున్న ఈ సినిమాకు ప్రశాంత్ రెడ్డి దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే ఈ సినిమా నుంచి మేకర్స్ మోషన్ పోస్టర్ వీడియో విడుదల చేసిన విషయం తెలిసిందే. స్పీడుగా దూసుకుపోయే కారు, డిక్కీలో డబ్బుల మూటలతో ఫుల్ యాక్షన్ ప్యాక్డ్‌గా సాగింది ఈ వీడియో. ఇప్పుడు తాజాగా మూవీ నుంచి టీజర్ అప్‌డేట్ ఇచ్చారు మేకర్స్. ఈ సినిమా టీజర్‌ను రేపు మధ్యాహ్నం 2.25 గంటలకు విడుదల చేయనున్నట్లు చిత్రయూనిట్ ప్రకటించింది. ఇక ఈ సినిమాలో కార్తికేయ సరసన ఐశ్వర్య మీనన్ కథానాయికగా నటిస్తోంది. రాహుల్ టైసన్, తనికెళ్ల భరణి, రవిశంకర్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి రథన్ సంగీతాన్ని అందిస్తున్నారు. షూటింగ్ కూడా పూర్తయ్యింది. త్వరలోనే విడుదల తేదీని అనౌన్స్ చేయనున్నారు మేకర్స్.

## ప్రతీకారం తీర్చుకోడానికి వస్తున్న సత్యదేవ్




హీరో సత్యదేవ్ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం 'కృష్ణమ్మ' ఈ సినిమాకు వి.వి.గోపాల కృష్ణ దర్శకత్వం వహిస్తున్నాడు. అరుణాచల క్రియేషన్స్ బ్యానర్‌లో వస్తున్న ఈ సినిమాను కృష్ణ కొమ్మలపాటి నిర్మిస్తుండగా.. టాలీవుడ్ స్టార్ దర్శకుడు కొరటాల శివ సమర్పిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి టీజర్‌తో పాటు ఫస్ట్ సింగిల్ విడుదల చేయగా.. ప్రేక్షకుల నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమా నుంచి మేకర్స్ సెకండ్ సింగిల్ విడుదల చేశారు. థీమ్ ఆఫ్ వెంజెన్స్ అనే పేరుతో సాంగ్ విడుదల చేసింది చిత్రయూనిట్. చూపుల్లో శూన్యం సుడిలో హృదయం పైపైనే మౌనం ఎదలో మథనం అంటూ సాగిన ఈ పాట చూస్తే ప్రతీకారం తీర్చుకోడానికి పగతో ఎదురుచూస్తున్నట్లుగా ఉంది.

# బాబుకు ఓటేస్తే అంతా దోపిడీలే

-మొదటి పేజి తరువాయి

నియోజకవర్గాలు కూడా నాలుగయ్యాయి. పెళ్లికి పిఠాపురం వెళుతూ వెనుకటికి ఒకడు పిల్లిని చంకలో పెట్టుకుని వెళ్లాడన్నది సామెత.

ఆ పిల్లిని చంకలో పెట్టుకున్నది చంద్రబాబు అని, ఆ పిల్లిని పిఠాపురంలో వదిలాడని ఇప్పుడర్థమైంది. ఇదీ గాజు గ్లాసు పార్టీ పరిస్థితి. ఈ గ్లాసుతో గటగటా తాగేది బాబు... దాన్ని తోమి, తుడిచి బాబుకు అందించేది మాత్రం ఈ ప్యాకేజి స్టార్. ఇక ఈ కూటమిలో వదినమ్మ గురించి మాట్లాడదామా? బాబు చేరమంటే ఈ వదినమ్మ కాంగ్రెస్ లో చేరింది. ఇదే బాబు బీజేపీకి ట్రాన్స్ ఫర్ ఆర్డర్ ఇచ్చిన వెంటనే బీజేపీలో చేరింది. బాబు పొడవమంటే సొంత తండ్రినే వెన్నుపోటు పొడిచేసింది. 30 ఏళ్లుగా ఏ పార్టీలో ఉన్నా బాబు కోవర్టుగా ఇదే పనిలో ఉంది. బీజేపీలో ఉన్నా బాబు ఎవరికి సీటు ఇవ్వమంటే వారికి ఇస్తుంది" అంటూ విమర్శనాస్త్రాలు సంధించారు. ఇక, పిఠాపురంలో ఈసారి మన గీతమ్మను నిలబెడుతున్నామని, గీతమ్మ (వంగా గీత) తనకు అమ్మ వంటిదని సీఎం జగన్ పేర్కొన్నారు. గీతమ్మ లోకల్ హీరో అని కొనియాడారు. మీకు లోకల్ హీరో కావాలా... జ్వరం వస్తే హైదరాబాద్ వెళ్లిపోయే సినిమా హీరో కావాలా? అని ప్రజలను ప్రశ్నించారు.

'మేమంతా సిద్ధం' బస్సు యాత్ర 18వ రోజు తూర్పు గోదావరి జిల్లాలో కొనసాగుతోంది. ఈ సందర్భంగా కాకినాడ అచ్చంపేట జంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో సీఎం జగన్ ప్రసంగించారు. కాకినాడలో ఉప్పొంగి ప్రవహిస్తున్న నిండు గోదావరి కనిపిస్తోందన్నారు. ఎన్నికలకు కేవలం 25 రోజులే ఉన్నాయని.. జైత్రయాత్రకు సిద్ధమని ప్రజలంతా సింహగర్జన చేస్తున్నారని తెలిపారు. మంచి చేసిన మీ బిడ్డకు తోడుగా ఉండేందుకు మీరంతా సిద్ధమా? అని ప్రశ్నించారు. వచ్చే ఎన్నికల్లో పేదల వ్యతిరేక వర్గాన్ని చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు.

పెత్తందారుల అనుకూల వర్గానికి, పేదల అనుకూల వర్గానికి క్లాస్ వార్ జరుగుతోందన్నారు సీఎం జగన్. మీరేసే ఓటు.. రాబోయే ఐదేళ్ల భవిష్యత్తని అన్నారు. జగన్‌కు ఓటేస్తే పథకాలన్నీ కొనసాగుతాయని తెలిపారు. ఇప్పటి వరకు రూ. 2 లక్షల 70 వేల కోట్లు పేదల ఖాతాల్లో వేశామని పేర్కొన్నారు. దోచుకోవడం, దాచుకోవడం బాబు మార్క్ పాలన అని మండిపడ్డారు. రెండు ఓట్లు ఫ్యాన్ మీద వేస్తే



జగన్ మార్క్ పాలన కొనసాగుతోందన్నారు.

సీఎం జగన్ పూర్తి ప్రసంగం

జగన్ ద్వారా అందుతున్న పథకాలు ఇక ముందుకూడా అందాలా.. లేదా?

వైఎస్సార్‌సీపీకి ఓటేస్తే జగన్ మార్క్ సచివాలయాలు కొనసాగుతాయి

లేకుంటే చంద్రబాబు మార్క్ జన్మభూమి కమిటీలు మళ్లీ వస్తాయి

బాబుకు ఓటేస్తే జన్మభూమి కమిటీలతో దోచుకుంటారు.

ఓటేయడంలో పొరపాటు చేస్తే చంద్రముఖి నిద్ర లేచి మీ పిల్లల భవిష్యత్తు నాశనం చేస్తుంది.

**మంచి చేసిన మీ బిడ్డ పాలనా కావాలా?**

ఫ్యాన్‌కు ఓటేస్తేనే రైతు భరోసా, ఉచిత పంటల భీమా

ఫ్యాన్‌కు ఓటేస్తేనే.. పగటిపూట 9 గంటల ఉచిత విద్యుత్

వైఎస్సార్‌సీపీకి ఓటేస్తేనే.. సకాలంలో ఇన్‌పుట్ సబ్సిడీ

ఫ్యాన్‌కు ఓటేస్తేనే..పిల్లల చదువులకు ఇబ్బంది లేకుండా అమ్మొడి, విద్యాదీవెన, వసతిదీవెన ఫ్యాన్‌కు ఓటేస్తేనే..కాపు నేస్తం కొనసాగింపు ఫ్యాన్‌కు ఓటేస్తేనే..నామినేటెడ్ పదవుల్లో మహిళలకు ప్రాధాన్యం మంచి చేసిన మీ బిడ్డ పాలనా కావాలా? పెత్తందారులతో కలిసి దోచుకునే కూటమి పాలన కావాలా?

14 ఏళ్లలో బాబు చేసిన మంచి పని కూడా లేదు. చంద్రబాబు పేరు చెప్తే ఒక్క పథకమైనా గుర్తుకొస్తుందా? దత్తపుత్రుడు టికెట్లు ఇస్తే ఏర్పడిన కూటమి కాదు బాబు ప్రయోజనం కోసం ఎక్కడ కావాలంటే అక్కడ నిలబడుతున్నాడు. దత్తపుత్రుడికి ఎక్కడ టికెట్ ఇవ్వాలో కూడా బాబే నిర్ణయిస్తాడు. జ్వరం వస్తే పిఠాపురం వదిలి హైదరాబాద్ పారిపోయాడు బాబు సిట్ అంటే పవన్ సిట్.. స్టాండ్ అంటే పవన్ స్టాండ్ ప్యాకేజీ స్టార్‌కు పెళ్లిళ్లే కాదు.. నియయోజకవర్గాలు కూడా నాలుగు అయ్యాయి. చంద్రబాబు తన సంకలోని పిల్లిని పిఠాపురంలో వదిలాడు జ్వరం వస్తే ప్యాకేజీ స్టార్ పిఠాపురం వదిలేసి హైదరాబాద్ పారిపోయే రకం బీఫామ్ బీజేపీ, కాంగ్రెస్, గాజుగ్లాస్‌దే అయినా.. యూనిఫామ్ మాత్రం చంద్రబాబుదే రాష్ట్రాన్ని హోల్‌సేల్‌గా దోచుకునేందుకు చంద్రబాబు రాజకీయాలు చేస్తున్నారు. బాబు పొడవమంటే పురందేశ్వరి తన తండ్రినే వెన్నుపోటు పొడిచింది. బాబు ఎవరికి సీటు ఇమ్మంటే పురందేశ్వరి వారికే ఇస్తుంది.

**నక్కలు, తోడేళ్లు కూటమిగా వస్తున్నాయి.**

ఎవరు ఉంటే మీ ఇంటికి మంచి జరుగుతుందో ఆలోచించి ఓటేయండి ఫ్యాన్‌కు ఓటేస్తే పథకాలు అన్నీ కొనసాగుతాయి. కూటమికి ఓటేస్తే పథకాలన్నీ ముగిసిపోతాయి చంద్రబాబు సాధ్యం కాని హామీ ఇస్తున్నారు. మంచి చేసిన మీ బిడ్డ పాలన కావాలా? పెత్తందారులతో కలిసి దోచుకునే కూటమి కావాలా గత ఎన్నికల్లో మాకు ఓటు వేయని వారికి కూడా మంచి చేశాం

**మీరే నాస్టార్ క్యాంపెయినర్లు**

నా మీద వేయడానికి చంద్రబాబుకు గులకరాళ్లే మిగిలాయి

మీరే నాస్టార్ క్యాంపెయినర్లు రైతు రుణమాఫీ చేస్తానన్నాడు.. చేశాడా? పొదుపు సంఘాల రుణాలు మాఫీ చేస్తా అన్నాడు.. చేశాడా? ఆడబిడ్డ పుడితే రూ. 25 వేలు డిపాజిట్ చేస్తానన్నాడు.. చేశాడా?

**ఇదే కూటమి మళ్లీ మోసం చేసేందుకు వస్తోంది. నమ్మొద్దు**

10 వేల కోట్లతో బీసీ సబ్‌ప్లాన్ అన్నాడు.. చేశాడా? సింగపూర్‌ను మించి అభివృద్ధి చేస్తానన్నాడు.. చేశాడా? ప్రతి నగరంలో హైటెక్ సిటీ నిర్మిస్తానన్నాడు.. నిర్మించాడా? అర్హులకు మూడు సెంట్ల స్థలం ఇస్తానన్నాడు.. ఇచ్చాడా? ఇదే కూటమి మళ్లీ మోసం చేసేందుకు వస్తోంది. నమ్మొద్దు సూపర్ సిక్స్, సెవెన్ అంటున్నాడు. ఆ మోసగాళ్ల నుంచి రాష్ట్రాన్ని కాపాడేందుకు మీరంతా సిద్ధమా?

# ఎంపీటీసీని ఎంపీగా గెలిపించబోతున్నాం

-మొదటి పేజి తరువాయి

కర్నూలు జిల్లా ఆలూరు బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. కేంద్రంలో మరోసారి ఎన్డీయే ప్రభుత్వమే వస్తుందని, ఏపీలో అభివృద్ధి జరగాలంటే కేంద్రం సహకారం తప్పనిసరి అని అభిప్రాయపడ్డారు. బీజేపీతో తాము జట్టు కట్టడానికి కారణం అదేనని వివరించారు. జగన్ ఐదేళ్ల పాలలో రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయిందని, కనీసం ఉద్యోగులకు జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితిలో ప్రభుత్వం ఉందని చంద్రబాబు విమర్శించారు.

అధికారం ఇస్తే అన్ని రంగాలను నిర్వీర్యం చేశారని, వ్యవస్థలను భ్రష్టుపట్టించారని మండిపడ్డారు. ప్రజల ఆదాయం పెరగలేదు కానీ, జగన్ మాత్రం సంపన్నుడు అయ్యారని అన్నారు.

ఆంధ్రప్రదేశ్ చరిత్ర మార్చే కీలక తరుణమిది. ఏపీ ప్రజల భవిష్యత్‌ను మార్చే ఎన్నికలు ఇవి. ఆలూరు అదరగొట్టింది.. కర్నూలు సై అంటూ కాలు దువ్వింది. వైసీపీని చిత్తుగా ఓడించడం కూటమికే సాధ్యం. కేంద్రంలో మళ్లీ వచ్చేది ఎన్డీఏ ప్రభుత్వమే. కేంద్ర సహకారం కూడా ఏపీకి అవసరం. సాధారణ కార్యకర్తకు ఎమ్మెల్యే సీటు ఇచ్చిన ఘనత టీడీపీదే. ఎంపీటీసీని ఎంపీగా నిలబెట్టి గెలిపించబోతున్నాం. టీడీపీ అభ్యర్థులను బ్రహ్మాండమైన మెజార్టీతో గెలిపించాలి" అని చంద్రబాబు అన్నారు.

**జగన్ పేరు మార్చిన చంద్రబాబు**

జగన్ పేరు మార్చి.. జే..గన్ రెడ్డిగా నామకరణం చేస్తున్నాను" అని చంద్రబాబు అన్నారు. అధికారం ఇస్తే అన్ని రంగాలను, వ్యవస్థలను ధ్వంసం చేశారని ధ్వజమెత్తారు. అధికారం ఇస్తే బాధ్యతగా ఉండాలని, జగన్‌రెడ్డి మాత్రం అహంకారంతో విర్రవీగుతున్నారని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ పాలనలో ఏపీ అప్పులకుప్పగా మారిందని, రాష్ట్రంలో ఉద్యోగులకు వేతనాలు ఇవ్వలేని దుస్థితి నెలకొందని మండిపడ్డారు. రాయలసీమకు ఒక్క ప్రాజెక్టు కూడా నిర్మించలేదని విమర్శలు గుప్పించారు.

**ఇక్కడ పులి అంటాడు... ఢిల్లీలో పిల్లిలా ఉంటాడు: చంద్రబాబు**



ఏపీ చరిత్రను, ప్రజల భవిష్యత్తును మార్చే ఎన్నికలివి అని టీడీపీ అధినేత చంద్రబాబు పేర్కొన్నారు. ఇవాళ ఆయన కర్నూలు జిల్లా ఆలూరులో ప్రజాగళం సభకు హాజరయ్యారు. నా ప్రాణ సమానమైన కార్యకర్తలు కసిగా పనిచేయాలి... దుర్మార్గుడి పాలన నుంచి రాష్ట్రాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది అని పిలుపునిచ్చారు. సైకో రెడ్డి రాష్ట్రం నుంచి మీ ఓటుతో తరిమికొట్టండి... తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే బలం... సాధారణ కార్యకర్త వీరభద్ర గౌడ్ కు ఎమ్మెల్యే సీటు ఇచ్చిన చరిత్ర తెలుగుదేశం పార్టీది అని వివరించారు.

"ఒక ఎంపీటీసీని... ఎంపీ అభ్యర్థిగా నిలబెట్టాం. కురబ కులస్తుడు ఎంపీగా గెలిచి ఢిల్లీకి వెళతాడని మీరు ఊహించారా? వీరిద్దరినీ గెలిపించడం అనేది ప్రజాస్వామ్యానికి మీరిచ్చే గౌరవం అవుతుంది. వీరిద్దరినీ బ్రహ్మాండమైన మెజారిటీతో గెలిపించాలి. ఆలూరు ప్రజలు అదరగొడుతున్నారు. ఎన్నికలకు సై అంటూ కర్నూలు జిల్లా కదం తొక్కుతోంది. ముస్లింలకు న్యాయం చేసేది టీడీపీనే" అని స్పష్టం చేశారు.

**జనసేన, బీజేపీ కార్యకర్తలు సైతం ముందుకు రావాలి**

రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలని, యువతకు అండగా నిలబడాలని, వైసీపీని చిత్తుచిత్తుగా ఓడించాలనే ఉద్దేశంతో పొత్తుకు ముందుకొచ్చాం. మేము సైతం పనిచేస్తామని జన సైనికులు, బీజేపీ కార్యకర్తలు ముందుకు రావాలి. కేంద్రంలో రాబోయేది ఎన్డీఏనే. మన రాష్ట్రాభివృద్ధికి ఎన్డీఏ సహకారం ఎంతో అవసరం. అందుకే జట్టు కట్టాం. మైనారిటీ సోదరులందరూ ముందుకొచ్చి కూటమి గెలుపుకు కృషిచేయాలి. ముస్లింలకు న్యాయం చేసిన పార్టీ తెలుగుదేశం. అధికారంలోకి వచ్చాక ముస్లింలకు అండగా నిలబడతాం. ఆర్థికంగా ఆదుకుంటాం.

**గెలిపిస్తే ఏం చేశాడు?... రాష్ట్రాన్ని గాలికొదిలేశాడు**

ముఖ్యమంత్రిగా గెలిపిస్తే జగన్ రెడ్డి ఏం చేశాడు? ఢిల్లీ వెళ్లి పైరవీలు చేసుకున్నాడు. ఇక్కడ పులి అంటాడు...ఢిల్లీలో పిల్లిలా ఉంటాడు. రాష్ట్రాన్ని గాలికొదిలేశాడు. 13 లక్షల కోట్ల అప్పుతో రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించాడు. ఉద్యోగులకు జీతాలు కూడా ఇవ్వలేని దుస్థితి. కేంద్రం సహకారంతో భవిష్యత్ లో అందరి జీవితాల్లో వెలుగులు తెస్తాం. వెనుకబడిన కర్నూలు జిల్లాను అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తా. అధికార మదంతో విర్రవీగుతున్న జగన్ రెడ్డికి ప్రజలు బుద్ధి చెప్పాలి. జగన్ రెడ్డికి జే గన్ రెడ్డిగా నామకరణం చేస్తున్నాను. రాష్ట్రాన్ని దోపిడీ చేసిన వ్యక్తిని ఇలా కాక మరేలా పిలుస్తాం. నిన్నటి వరకూ పరదాలు కట్టుకుని తిరిగాడు. నేడు నెత్తిన చేయిపెడుతున్నాడు.

**సీమలో ఒక్క ప్రాజెక్టునైనా పూర్తి చేశావా జగన్**

నేను సాగునీటి ప్రాజెక్టులకు రూ. 12 వేల కోట్లు ఖర్చు చేశా. ఈ ఐదేళ్లలో రాయలసీమకు ఒక్క సాగునీటి ప్రాజెక్టు ఇచ్చాడా. సాగు, తాగునీరు ఇచ్చాడా అని అడుగున్నా. దమ్ముంటే నా ప్రశ్నకు సమాధానం చెప్పాలి. సీమకు ఒక్క పరిశ్రమ తెచ్చాడా. ఉద్యోగం ఇచ్చాడా, డీఎస్సీ తెచ్చాడా? వాలంటీర్ ఉద్యోగం ఇస్తే ఉపాధి కల్పించినట్టేనా? జగన్ రెడ్డి మాత్రమే పెత్తనం చేస్తుంటాడు... మనమంతా బానిసలుగా ఉండాలి. మీ జీవితాలు బాగుపడ్డాయా, మీ ఆదాయాలు పెరిగాయా, మీ కష్టాలు తీరాయా? వరి టమాటా, మిరప, పత్తి, రైతులు బాగున్నారా? రైతు భరోసా కేంద్రాలు కాదు... రైతు దగా కేంద్రాలు అవి. నీరిస్తే పొలాలు బంగారం పండుతాయి. కానీ దుర్మార్గుడు నీరివ్వకుండా ప్రగల్భాలు పలుకుతున్నాడు. స్కూలుకు రంగులు కొడితే నాణ్యత పెరుగుతుందని ఆలోచించే దుర్మార్గుడు జగన్ రెడ్డి.

# ఏపీలో ట్రిబుల్ ఇంజన్ పాలన అవసరం

**రాజమండ్రి:** ఏపీలో ట్రిబుల్ ఇంజన్ పాలన అవసరమని ఏపీ బీజేపీ అధ్యక్షురాలు, రాజమండ్రి బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. శుక్రవారం నాడు తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రాజమండ్రి బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి దగ్గుబాటి పురందేశ్వరి నామినేషన్ దాఖలు చేశారు. పురంధేశ్వరి నివాసం నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. కేంద్ర మంత్రులు వీకే సింగ్, బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు సోము వీర్రాజు, ఎన్డీయే కూటమి అభ్యర్థులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, ఆదిరెడ్డి వాసు, మద్దిపాటి వెంకటరాజు, బత్తుల బలరామకృష్ణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాశీ విశ్వనాథరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పురంధేశ్వరి మాట్లాడుతూ... మూడు పార్టీలకు చెందిన కార్యకర్తలు తన నామినేషన్ ర్యాలీలో పాల్గొని సంఘీభావం తెలిపారని చెప్పారు. సమన్వయ కమీటీలు ఏర్పాటు చేసుకుని మూడు పార్టీల క్యాడర్‌ను ఎన్నికల్లో సమన్వయం చేసుకుంటున్నామని వివరించారు. ఏపీలో ఐదేళ్ల వైసీపీ పాలనలో విధ్వంసం సృష్టించారని మండిపడ్డారు. ఏపీలో కొత్త పరిశ్రమలు రావటం లేదని చెప్పారు. మహిళలపై దాడులు పెరిగిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. బీసీలకు, ఎస్సీలకు సీఎం జగన్ రెడ్డి అన్యాయం చేశారని విరుచుకుపడ్డారు.

దళిత డ్రైవర్ హత్య కేసులో ప్రధాన నిందితుడైన వైసీపీ ఎమ్మెల్సీ అనంత బాబును జగన్ పక్కన కూర్చోబెట్టుకుంటున్నారని మండిపడ్డారు. గోదావరి ప్రక్షాళన కోసం కేంద్రం రూ.57 కోట్లు మంజూరు చేసినా వైసీపీ ప్రభుత్వం ఎందుకు పనులు చేపట్టలేదని ప్రశ్నించారు. పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకాన్ని నిరుపయోగంగా మా ర్చారని దగ్గుబాటి పురందేశ్వరి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.



## గుంటూరు వెస్ట్‌లో టీడీపీకి భారీ షాక్.. వైఎస్ఆర్‌సీపీలోకి కీలక నేతలు



**కాకినాడ** : ఎన్నికల వేళ గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో టీడీపీకి గట్టి షాక్ గిలింది. టీడీపీకి చెందిన పలువురు కీలక నేతలు శుక్రవారం రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి విడదల రజిని ఆధ్వర్యంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమక్షంలో వైఎస్‌ఆర్‌సీపీలో చేరారు. సీఎం వైఎస్జగన్ మోహన్‌రెడ్డి వారందరినీ ఆప్యాయంగా పలుకరించి, కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కాకినాడ జిల్లా రాజానగరం నియోజకవర్గం ఎస్.టి.రాజపురం మేమంతా సిద్ధం బస్సు యాత్ర నైట్ స్టే పాయింట్ వద్ద చేరికల కార్యక్రమం జరిగింది. టీడీపీ నుంచి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి చేరిన వారిలో మాజీ కార్పొరేటర్ ఎస్.కెసైదా, మొండి బండ సంఘం జిల్లా అధ్యక్షుడు పి.కృష్ణ, టీడీపీ గుంటూరు జిల్లా ఉపాధ్యక్షుడు మేకల మాధవయాదవ్ తదితరులున్నారు

## జోగి రమేశ్‌కు షాకిచ్చిన సొంత బామ్మర్దులు, బంధువులు

**జోగి రమేశ్ ఇంటి ముందు వేదిక ఏర్పాటు చేసి టీడీపీలో చేరిక**

**ముగ్గురు బామ్మర్దులు, 40 మంది బంధువులు చేరిక**

**వసంత కృష్ణప్రసాద్ సమక్షంలో టీడీపీలో చేరికలు**



ఏపీలో అన్ని పార్టీల అభ్యర్థులు ఎన్నికల ప్రచారంలో తలమునకలై ఉన్నారు. నిన్నటి నుంచి నామినేషన్ల ప్రక్రియ కూడా ప్రారంభమయింది. ఎన్నికలకు సమయం ముంచుకొస్తున్న తరుణంలో పార్టీలు మారుతున్న వారి సంఖ్య కూడా ఎక్కువగానే ఉంటోంది. తాజాగా మంత్రి జోగి రమేశ్ కు కూడా ఇలాంటి చేదు అనుభవమే ఎదురయింది. సాక్షాత్తు సొంత బామ్మర్దులు, బంధువులు వైసీపీకి గుడ్ బై చెప్పి టీడీపీలో చేరారు. ఈ ఉదయం జోగి రమేశ్ బామ్మర్దులు పామర్తి దుర్గాప్రసాద్, పామర్తి దుర్గారావు, పామర్తి వెంకటేశ్వరరావు టీడీపీలో చేరారు. మైలవరం టీడీపీ అభ్యర్థి వసంత కృష్ణప్రసాద్ సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. వీరితో పాటు జోగి రమేశ్ కు చెందిన 40 మంది బంధువర్గం టీడీపీలో చేరింది. ఇబ్రహీంపట్నంలో జోగి రమేశ్ ఇంటి ముందు సభా వేదికను ఏర్పాటు చేసి మరీ వీళ్లంతా టీడీపీలో చేరారు. ఈ చేరికలపై జోగి రమేశ్ ఇంకా స్పందించాల్సి ఉంది.

## వైసీపీ అక్రమాలకు పాల్పడుతోంది

-మొదటి పేజి తరువాయి

సీఎం జగనరెడ్డిపై జనసేన నేతలు ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు శుక్రవారం నాడు ఏపీ ఎన్నికల అధికారి ముకేష్ కుమార్ మీనాను కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా శివశంకర్ రావు మాట్లాడుతూ.. సీఎం జగన్ భీమవరంలో జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్‌పై అసభ్యకరంగా కామెంట్స్ చేశారని ఫిర్యాదు చేశారు. సీఈఓని జనసేన తరపున కలిసి వినతిపత్రం అందజేశామన్నారు. జగన్ ఈనెల 16వ తేదీ భీమవరంలో పవన్ కల్యాణ్‌పై మాట్లాడిన మాటలు అభ్యంతరకరంగా ఉన్నాయని మండిపడ్డారు. మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్‌కు విరుద్ధంగా పవన్ కళ్యాణ్ వ్యక్తిగత జీవితం గురించి జగన్ మాట్లాడారని చెప్పారు.

తద్వారా రాష్ట్రంలో మహిళలను తప్పుదోవ పట్టించే విధంగా సీఎం జగన్ వ్యాఖ్యలు చేశారని విరుచుకుపడ్డారు. ఇలాంటి మాటలతో ఎన్నికల వాతావరణం కలుషితం అవుతుందని చెప్పారు. సానుభూతితో మళ్లీ గెలవాలని జగన్ చూస్తున్నారని ధ్వజమెత్తారు. పవన్ కళ్యాణ్‌పై జగన్ చేసిన వ్యాఖ్యల విషయంలో సీఈఓ మీనా చర్యలు తీసుకుంటారనే నమ్మకం తమకు ఉందని శివశంకర్ రావు అన్నారు.

**విశాఖ స్టీల్‌ను ప్రైవేట్ పరం కానివ్వబోం: కొణతాల రామకృష్ణ**

అనకాపల్లి జిల్లా: రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి అధికారంలోకి వస్తే విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేట్ పరం కాకుండా కాపాడుకుంటామని జనసేన నేత, మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ అన్నారు. తెలుగుదేశం- జనసేన - బీజేపీ కూటమి అధికారంలోకి వస్తే ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టును పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. తుమ్మపాల షుగర్ ఫ్యాక్టరీ వద్ద ఇథనాయిల్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేస్తామని కొణతాల రామకృష్ణ మాటిచ్చారు.

## ప్రత్యేక హెూదా అనేది రాష్ట్రానికి సంజీవని

-మొదటి పేజి తరువాయి

ప్రత్తి పంట ఎక్కువ. వైఎస్ఆర్ హయాంలో పత్తి క్వింటా రూ. 12 వేలు పలికేది. ఇప్పుడు రూ.6 వేలు కూడా రావడం లేదు. స్పిన్నింగ్ మిల్స్ మూత పడితే తెరిచే పరిస్థితి లేదు. టెక్స్ టైల్స్ పెడతాం.. పరిశ్రమలు పెడతాం, ఉద్యోగాలు ఇస్తాం అన్నారు. ఒక్క హామీ నిలబెట్టుకున్నారా ? బీజేపీ మతాల మధ్య చిచ్చు పెడుతుంది. మంట పెట్టి చాలి కాచుకుంటుంది అని' షర్మిల విరుచుకుపడ్డారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తమ పార్టీ అధికారంలోకి వస్తే హెూదా తీసుకొస్తుందని షర్మిల వివరించారు. ఆదోనిలో టమాట ప్రాసెసింట్ యూనిట్ నెలకొల్పుతామని స్పష్టం చేశారు. లేదంటే తమ పార్టీ అభ్యర్థి రాం పుల్లయ్య యాదవ్ సొంత ఖర్చులతో పెడతానని మాట ఇస్తున్నాడని వివరించారు.

**ఇక్కడ ఫెయిల్ అయిన వ్యక్తి ఇంకో దగ్గర ఎలా పనికొస్తాడు?**

ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి ఎన్నికల ప్రచారంలో దూసుకెళ్తున్నారు. శుక్రవారం ఆలూరులో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న షర్మిల.. ఆలూరు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఎమ్మెల్యేలకు అభివృద్ధి మీద చిత్తశుద్ధి లేదని విమర్శించారు. "ఇదే ఆలూరు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం.. ఇక్కడ చెత్త తీసి వేరే చోటకి పంపాడట. ఈ నియోజకవర్గానికి పనికి రాడని వేరే నియోజక వర్గం ఇచ్చాడట. ఇక్కడ ఫెయిల్ అయిన వ్యక్తి ఇంకో దగ్గర ఎలా పనికి వస్తాడు? కార్మిక శాఖ మంత్రిగా ఒక్క ఉద్యోగం ఇచ్చారా? నియోజక వర్గానికి పనికి వచ్చారా ? నియోజక వర్గంలో మొత్తం దోపిడీ అంట కదా" అంటూ వ్యాఖ్యలు చేశారు. వేదవతి ప్రాజెక్ట్ పూర్తి చేస్తా అని జగన్ హామీ ఇచ్చారని.. 5 ఏళ్లలో ప్రాజెక్ట్ నిర్మాణానికి ఒక్క అడుగు పడలేదన్నారు. 2008 లో వైఎస్ఆర్ శిలాఫలకం వేశారని.. అదే ప్రాజెక్ట్‌కు జగన్ మోహన్ రెడ్డి మరో శిలాఫలకం వేశారన్నారు. జగన్ ప్రభుత్వం శిలాఫలకం ప్రభుత్వం అంటూ ఎద్దేవా చేశారు. ప్రాజెక్ట్ కట్టి ఉంటే 80 వేల ఎకరాలకు సాగునీరు వచ్చి ఉండేదన్నారు. నియోజకవర్గంలో టమాటా ఎక్కువ పండుతుందని తెలిపారు. రైతుల కోసం ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ అన్నారని.. ఇప్పటికీ కట్టలేదన్నారు. రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. ధర స్థిరీకరణ నిధి అని చెప్పి మోసం చేశారని మండిపడ్డారు. రైతును వైఎస్సార్ రాజును చేశాడని.. ఇప్పుడు రైతు అప్పుల పాలు అయ్యారన్నారు. మూరు?లకు, అహంకారులకు ఓటు వెయొద్దని కోరారు. "మీ ఓటు వృధా కానివ్వొద్దు. వైసీపీకి ఓటు వేస్తే డ్రైనేజీలో వేసినట్లే. ఈసారి ఆలోచన చేసి ఓటు వేయండి" అని వినతి చేశారు. కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యమన్నారు. హెూదా ఇచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని స్పష్టం చేశారు.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at Sai Sree Offset Printers, # 7-17-166, 3rd line, Srinagar, Guntur - 522002 and Published from : H. No. 25-17-343/18, 60 Feet Road, Srinivasa Thota, Guntur - 522004, Andhra Pradesh. Editor : **SIRIKONDA MARIA, RNI No. APTEL/2014/57702.** E-mail : voodayam2007@gmail.com Cell : 9247698676.